జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 15, ఆగస్టు 2024

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరడం మనకు గర్వకారణం..

**- సీఎం నారా చంద్రబాబు నాయుడు**

మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రత కాపాడడం మనందరి కర్తవ్యం. అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాం. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయం. మరీ ముఖ్యంగా మన తెలుగు వాడైన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేకం, గర్వకారణం. ప్రతి ఇంటిపై, ప్రతి కార్యాలయంపై మన త్రివర్ణ పతాకాన్ని రెపరెప లాడించండి. అలాగే జాతీయ జెండాను మీ సోషల్ మీడియా పేజీలలో ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకోండి. ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయి. స్ఫూర్తిని నింపుతాయి.

**అందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**





హర్ ఘర్ తిరంగాలో భాగంగా

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

- స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులకు నివాళులర్పించాలి
- జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య తెలుగువారు కావడం గర్వకారణం
- ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని రేపు 100 అన్న క్యాంటీన్లు ప్రారంభం
- గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:**

హర్ ఘర్ తిరంగాలో భాగంగా ఇంటింటా జాతీయ జెండా ఎగరాలి. రేపు 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం. 2047 నాటికి వందేళ్ల ఉత్సవాలను జరుపుకుంటాం. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్, విజన్–2047 లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళ్తున్నాయి. రేపు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరేసి యువత, ప్రజల్లో దేశభక్తిని పెంపొందించాలి. సమరయోధులకు నివాళులర్పించాలి. దేశాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలి. అన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు సమానమన్న అభిప్రాయాన్ని తీసుకురావాలి.

జాతీయ జెండాను రూపకర్త మన తెలుగువారైన పింగళి వెంకయ్య. ఇది తెలుగుజాతికి గర్వకారణం. దేశానికి స్వాతంత్ర్యం అనంతరం అంచలంచలుగా దేశాన్ని నాయకులు అభివృద్ధి చేసుకుంటూ వచ్చారు...దాన్ని కొనసాగించడంతోపాటు మరింత ముందుకు తీసుకెళ్లాలి. జాతీయ స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఇనుమడించాలి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రేపే అన్నక్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు ముందడుగు వేశాం.

దేశంలోనే మొదటి సారిగా నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. ప్రజలకు ఉచిత ఇసుకను కూడా అందిస్తున్నాం. గత ప్రభుత్వ ఇసుక, మద్యంలో దోచేసింది. ఇసుక పాలసీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఉచితంగానే ఇసుకను అందిస్తున్నా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. నది నుండి ఇసుక తీయడానికి, సీనరేజ్, రవాణాకు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాలి...ఇసుకకు రూపాయి కూడా చెల్లించాల్సిన పనిలేదు. అన్ని సచివాలయాల్లో ఇసుక బుక్ చేసుకునే సదుపాయం త్వరలో కల్పిస్తాం. ఆన్ లైన్ ద్వారా ఇసుక బుక్ చేసుకునే సదుపాయం కల్పిస్తాం. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతాం.

ఇప్పటికి 60 రోజుల పాలన పూర్తయ్యింది. రాష్ట్రం అన్ని రకాల సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. వాటి పరిష్కారంపై ఎక్కువ దృష్టి పెట్టాం. ప్రతి శనివారం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు, ప్రజల నుండి వినతలు స్వీకరిస్తున్నా. పార్టీ కోసం త్యాగాలు చేసినవారందరినీ ఆదుకునేందుకు నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తాం. మెరిట్ ప్రకారం నామినేటెడ్ పోస్టులు కూడా త్వరలో ఇస్తాం...ఇప్పటికే దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది.

జనసేన, బీజేపీలతో కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కూడా సహకరిస్తోంది. మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయి. 2019 ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన వాళ్లు 11 సీట్లకు పరిమితం అయ్యారంటే ఏ విధంగా పరిపాలించారో అర్థం చేసుకోవచ్చు. అందుకే మనం 1995 మోడల్ పరిపాలనను గుర్తు చేసుకోవాలి. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నాయకులు, కార్యకర్తలు ఆర్థికంగా బాగా నష్టపోయారు. గత ఐదేళ్లు నేను కూడా ఇబ్బందులు పడ్డాను.

పార్టీ కోసం కార్యకర్తలు, నేతలు ఎన్నో త్యాగాలు చేశారు. మీ అందరికీ అందుబాటులో ఉంటాను. మనం మళ్లీ గెలవాలంటే నిత్యం ప్రజల్లో ఉండాలి. తిరిగి కోలుకోలేని పరిస్థితిలోకి వైసీపీ వెళ్లింది. ప్రతి పక్షంలో ఉన్నా అధికార పార్టీని సమర్థవంతంగా ఎదుర్కొని అధికారం లోకి వచ్చాం. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్రాభివృద్ధికి కోసం వినియోగిద్దాం. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పరిపాలన సాగుతోంది. గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్లీ బాగు చేయాలనే బలమైన సంకల్పంతో ఉన్నాం.

అధికారంలో ఉన్నాం కదా అని తప్పులు చేయకూడదు. పొలిటికల్ గవర్నెన్స్‌ను దుర్వినియోగం చేస్తే ప్రజలు ఇష్టపడరు... మనం ప్రజల కోసం పనిచేయాలి. మనం చేసిన మంచి పనులే మనతో ఉంటాయి. కంటిన్యూగా అధికారంలో ఉండి అభివృద్ధి చేసుకుని రాష్ట్రాన్ని దేశం లోనే అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టుకోవచ్చు. సుపరిపాలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 15, ఆగస్టు 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




## ఢిల్లీకి వెళ్లేదెవరు?

- ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి పదవిపై పోటీ
- రేసులో గల్లా జయదేవ్, రఘురామకృష్ణంరాజు, సుజనాచౌదరి, కనకమేడల రవీందర్
- రఘురామరాజు-సుజనాకే ఢిల్లీ పరిచయాలెక్కువ
- ఎమ్మెల్యేలుగా ఉన్న రఘురామ, సుజనా
- ఇద్దరికీ దక్కని మంత్రి పదవులు
- జాతీయ స్థాయి ఇమేజీతో ఇద్దరికీ ఇబ్బందులు
- దానితో ఎమ్మెల్యేలుగా సర్దుకుపోలేకపోతున్న వైనం
- గత ఐదేళ్లలో ఢిల్లీలో పార్టీ కోసం పనిచేసిన కనకమేడల
- కొత్తగా తెరపైకి గల్లా జయదేవ్, సుజనా పేరు
- మరి ఢిల్లీకి వెళ్లేదెవరో?

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్నా రాష్ట్రమంత్రి, కేంద్రమంత్రి, స్పీకర్ తర్వాత కీలకమైన ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి పదవి. నిజానికి ఆ పదవికి పెద్ద ప్రాధాన్యమేమీ ఉండదు. సీఎంలు ఢిల్లీకి వచ్చినప్పుడల్లా ఆయనను వెన్నంటి ఉండవచ్చు. కేంద్రమంత్రులతో అపాయింట్ మెంట్ల వ్యవహారం చూడవచ్చు. అదే విపక్షంలో ఉంటే ప్రాంతీయ పార్టీ అధినేతలతో లైజనింగ్ చేయవచ్చు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు, కేంద్రంలో ఉన్న పార్టీ పెద్దలతో లైజనింగ్ వల్ల ఆ ప్రతినిధికి ప్రాధాన్యం ఉంటుందంతే. అయితే తెలివైన వాళ్లయితే.. ఈ హోదాను బాగా వినియోగించుకోవచ్చు. అంటే.. వాడుకున్నంత వాళ్లకు వాడుకున్నంత మాట!

ఇప్పుడు ఆ పదవి కోసం టీడీపీలో పోటీ పెరిగింది. పాత- కొత్త నేతలు ఆ పదవిని ఆశిస్తున్నారు. ఆ ప్రకారంగా కేంద్రమాజీ మంత్రి–తాజా విజయవాడ బీజేపీ ఎమ్మెల్యే సుజనాచౌదరి, మాజీ ఎంపీ–తాజా ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, గుంటూరు మాజీ ఎంపి గల్లా జయదేవ్, టీడీపీ మాజీ ఎంపి కనకమేడల రవీందర్ పేర్లు ఆ పదవికి ప్రచారంలో ఉన్నాయి. వీరిలో సుజనా చౌదరి తప్ప, మిగిలిన ముగ్గురూ టీడీపీకి చెందిన వారే.

వీరిలో కేంద్రమంత్రిగా పనిచేసిన సుజనాచౌదరి, ఎంపీగా పనిచేసిన రఘురామకృష్ణంరాజుకు ఎన్డీయే పెద్దలతో సత్సం బంధాలున్నాయి. ఎన్డీయే సర్కారులో మంత్రిగా పనిచేసిన సుజనాకు వివాదరహితుడు, హుందాగా ఉంటారన్న పేరుంది. ప్రధాని మోదీ సహా అమిత్‌షా, నడ్డా వంటి అగ్రనేతలతో సత్సంబంధాలున్నాయి. పైగా ఆయన బీజేపీలో ఉండటం కలసివచ్చే అంశం. ఆ మేరకు రాష్ట్రానికి కావలసిన వ్యవహారాలు చక్కబెట్టేందుకు అవకాశం ఉంటుంది. అయితే బీజేపీ నేతకు ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి పదవి ఇస్తారా అన్నదే సందేహం.

ఇక ఐదేళ్లు ఎంపీగా పనిచేసిన రఘురామకృష్ణంరాజు.. ఎంపీ కాకముందే పారిశ్రామికవేత్తగా ఢిల్లీలో వ్యక్తిగతంగా విస్తృత సంబంధాలున్నాయి. జాతీయ–ప్రాంతీయ పార్టీ నేతతో ఆయనకు సంబంధాలున్న విషయం బహిరంగమే. ఉత్తరాది–ఈశాన్య రాష్ట్రాల ఎంపీలు, ఆయా పార్టీల అధినేతలతో రాజు వ్యక్తిగత సత్సంబంధాలు నిర్వహిస్తుంటారు. వైసీపీ తిరుగుబాటు ఎంపీగా

మిగతా.. 2లో

# ఇదో రకం.. 'ఐపిఎస్ ఇంటర్నల్ కండిషన్ బెయిల్'!

- ఆ 16 మంది ఐపీఎస్‌లకు డీజీపీ ద్వారకా మెమో
- వెయిటింగ్‌లో ఉన్న ఐపిఎస్‌లు ఆఫీసుకు రావలసిందే
- ఉదయం వచ్చి సాయంత్రం వెళ్లాల్సిందే
- డీజీపీ ద్వారకా తిరుమలరావు అసాధారణ ఆదేశం
- వాళ్లది 'కండిషన్ బెయిల్' అంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి సెటైర్లు
- చర్యలు తీసుకోకుండా నాన్చివేత ఎందుకంటున్న ఐపిఎస్‌లు
- సస్పెండ్ లేదా పోస్టింగ్ ఇవ్వవచ్చు కదా అన్న వ్యాఖ్యలు
- జగన్ జమానాలో ఏబీపై చర్యలను గుర్తుచేస్తున్న పోలీసు వర్గాలు
- ఇప్పుడు ఆ పని ఎందుకు చేయరన్న ప్రశ్నల వర్షం



(అన్వేష్)

వివిధ కేసుల సందర్భంలో న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇస్తుంటుంది. అంటే సదరు పిటిషనర్ రోజూ పోలీసుస్టేషన్‌ను వెళ్లి సంతకాలు చేయాలన్నమాట. అది కోర్టు ఇచ్చే కండిషన్ బెయిల్. కానీ అసాధారణ రీతిలో డీజీపీ కూడా ఐపిఎస్‌లకు దాదాపు అలాంటి 'ఇంటర్నల్ కండిషన్ బెయిల్' ఇవ్వడం ఎప్పుడైనా.. ఎక్కడైనా చూశారా? విన్నారా?..లేదుకదా? ఇప్పుడు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు సరిగ్గా అదే పనిచేసి, సంచలనం సృష్టించారు.

అసలుఐపిఎస్‌లకు ఏమిటి? డీజీపీ కండిషన్ బెయిల్ ఇవ్వడమేమిటని ఆశ్చర్యపోతున్నారు కదా? అవును. తాడిపత్రి టీడీపీ సీనియర్ నేత జెసి ప్రభాకర్‌రెడ్డి అయితే.. డీజీపీ తీసుకున్న అసాధారణ చర్యకు సరికొత్త భాష్యం చెప్పారు. 'మాకు కోర్టు కండిషన్ బెయిలిస్తుంది. అంటే మేం పోలీసుస్టేషన్‌కు వెళ్లి సంతకం పెట్టి ఇళ్లకు వెళతాం. కానీ మీకు డీజీపీ కండిషన్ బెయిల్ ఇచ్చి, ఉదయం–సాయంత్రం సంతకం పెట్టమనడం వెరీ బ్యాడ్. ఐపిఎస్–ఐఏఎస్‌లకు పట్టిన దుస్థితికి జాలిపడుతున్నా. ఇలాంటి పరిస్థితి ఏ అధికారులకూ రాకూడదు. వారికి పట్టిన గతికి నాకేమీ సంతోషంగా లేదు. చేసిన పాపాలు ఊరకనే పోవు. అనుభవించండి అని నేను అనను. కానీ ఇప్పుడైనా మారండి సార్. మీ పరువు నిలబెట్టుకోండి సార్' అంటూ.. బాధాతప్త హృదయంతో విడుదల చేసిన వీడియో, సోషల్‌మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆరకంగా డీజీపీ ఇచ్చిన మెమోను, జెసి ప్రభాకర్‌రెడ్డి 'కండిషన్ బెయిల్'గా అభివర్ణించారన్నమాట.

ఐదేళ్ల జగన్ జమానాలో ఒక వెలుగువెలిగి.. జగన్ కళ్లలో మెరుపుల కోసం విపక్షాలను వేధించి, కాయకష్టం చేసిన 16 మంది ఐపిఎస్ అధికారులను, కూటమి సర్కారు శంకరగిరి మాన్యాలు పట్టించింది. అంటే వారికి ఎలాంటి పోస్టింగ్ లేకుండా, సస్పెండ్ చేయకుండా పక్కనపెట్టింది. ఆరకంగా ఇప్పుడు వారంతా వెయిటింగ్‌లో ఉన్నారన్నమాట.

సరే.. సహజంగా వెయిటింగ్‌లో ఉన్న అధికారులు స్వేచ్ఛగా తిరుగుతుంటారు. వారిని హెడ్‌క్వార్టర్‌లోని చీఫ్‌కు రిపోర్టు చేసి, అందుబాటులో ఉండమని ఉత్తర్వులిస్తారు. అయితే హెడ్‌క్వార్టర్ విడిచివెళ్లవద్దని ప్రత్యేకించి ఎక్కడా ఆదేశించరు. దానితో హెడ్‌క్వార్టర్‌లో రిపోర్టు చేసిన అధికారులు, మళ్లీ పోస్టింగు వచ్చేంతవరకూ స్వేచ్ఛగా బయట తిరుగుతుంటారు.

మిగతా.. 2లో



- ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్‌లో అగ్రగామిగా నిలపాలి
- ఐటి కంపెనీలను రాష్ట్రంలోకి ఆహ్వానించాలి
- ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ శాఖను ఏర్పాటు చేయాలి
- డ్రోన్ టెక్నాలజీ పార్కు ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించండి
- యాప్ ఆధారిత సేవలను ఔత్సాహికులకు అందుబాటులోకి తేవాలి
- ఐటీ, ఎలక్ట్రానిక్-కమ్యూనికేషన్స్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## స్టార్టప్ హబ్‌గా ఏపీ

అమరావతి, మహానాడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్‌గా తీర్చిదిద్దాల్సి ఉందని, ఆ దిశగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేడు వివిధ ఐటి కంపెనీలు ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేందుకు ఆసక్తి కనపరుస్తున్న నేపథ్యంలో ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేయాలన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్–కమ్యునికేషన్స్, ఆర్టీజీఎస్ విభాగాలపై బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటీ, ఇతర ఎడ్యుకేషన్ సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా ఉత్తమ విధానాలను అనుసరిస్తున్న స్టార్టప్ లను గుర్తించి వాటిని రాష్ట్రానికి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీ, టెస్టింగ్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలని ఆదేశించారు.

మిగతా.. 2లో



### మా పోటీ ఏపీ, కర్ణాటకతో కాదు..

## ప్రపంచంతో!

- 10 ఏళ్లలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనేది మా సంకల్పం
- ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం
- రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థ కాగ్నిజెంట్
- ఫ్యూచర్ స్టేట్ తెలంగాణ
- కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,

అమెరికా, దక్షిణ కొరియా పది రోజుల పర్యటన తర్వాత ఈరోజే తిరిగి వచ్చాము. అమెరికా, కొరియాలో మేం కలిసిన ప్రతి ఒక్క వ్యాపారవేత్త, కార్పోరేట్ లీడర్స్ తెలంగాణ, హైదరాబాద్‌లో

మిగతా.. 2లో




04 అన్నగారి కల నిజం చేసిన అల్లుడుగారు



07 ఏపిలో నేటి నుంచి ఆస్పత్రులలో ఆరోగ్య శ్రీ బంద్



07 హత్యలతో అల్లకల్లోలం సృష్టించేందుకు జగన్ కుట్ర!



09 "పొలకులపై మంచి పెర్సెప్షన్"కే ఓట్లు! ప్రచారాలకు కాదు!!



11 ప్రజాదర్బార్‌లో విన్నపం... సీఎం చేతులమీదుగా ప్రోత్సాహకం


### ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా

## రెపరెపలాడాలి



- వాడవాడలా హర్ ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహించాలి
- స్వాతంత్ర్య దిన వేడుకల్లో సమరయోధులను సత్కరించండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

అమరావతి, మహానాడు:

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ పతాకను ఎగురవేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమంపై బుధవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం

మిగతా.. 10లో

### రాజ్యసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా

## అభిషేక్ మను సింఘ్వీ



హైదరాబాద్,

తెలంగాణ నుంచి రాజ్యసభ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ పేరును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఈ ఉప ఎన్నికలో అభిషేక్ మను సింఘ్వీని బరిలో నిలపాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయించారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఎక్స్ వేదికగా కేసీ వేణుగోపాల్ ఈ విషయాన్ని తెలిపారు.



## తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

వివరాలు 09లో..

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 15, ఆగస్టు 2024



## స్టార్టప్ హబ్‌గా ఏపీ

(మొదటిపేజీ తరువాయి..)

పౌరులకు అవసరమైన వివిధ రకాల సేవలను అందించేందుకు యాప్ అందుబాటులోకి తెచ్చేలా రూపకల్పన చేయాలన్నారు. ఇప్పటికే టాటా సంస్థ ఈ విషయంలో ప్రత్యేక యాప్ రూపొందించి కొంత వరకూ మెరుగైన సేవలను అందిస్తోందని చెప్పారు. పౌరులకు సంబంధించి పలు రకాల సేవలందించడంలో లాజికల్ కన్ఫ్యూజన్‌కు రావాలన్నదే తన ఆలోచన అని, ఆ దిశగా వెంటనే కసరత్తు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఎస్ఆర్ఎం ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు, రిలయెన్సు సంస్థ ఆర్టిఫీషియల్-డేటా సెంటర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీకి సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని సీసీ కెమెరాలను పూర్తి స్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ, ఏ ఘటన జరిగినా గుర్తించి సకాలంలో చర్యలు తీసుకునేలా పూర్తిగా అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

రాష్ట్ర మానవ వనరులు, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ అండ్ ఆర్టీజిఎస్ శాఖ మాత్యులు నారా లోకేశ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అన్ని విధాలా ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ విధానంలో ప్రజల సమస్యలను స్ట్రీమ్ లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఐటి-ఎలక్ట్రానిక్స్ రంగంలో మెరుగైన అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీ ఫైబర్ నెట్ ఎండి దినేశ్ కుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇదో రకం.. 'ఐపిఎస్ ఇంటర్నల్ కండిషన్ బెయిల్'!

(మొదటిపేజీ తరువాయి..)

కూటమి సర్కారు అధికారంలోకి వ చ్చిన ఆ 16 మందిని ప్రతిరోజూ మంగళగిరిలోని చీఫ్ ఆఫీస్ కార్యాలయానికి ఉదయం వచ్చి, సాయంత్రం వెళ్లాలని.. ఆ మేరకు ఆఫీసులో సంతగించాలంటూ డీజీపీ ద్వారకా తిరుమలరావు తాజాగా ఇచ్చిన అసాధారణ మెమో, పోలీసు శాఖలో సంచలనం సృష్టిస్తోంది. సాధారణంగా నాన్ క్యాడర్ ఐపిఎస్‌లు, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీల విషయంలోనే ఇలా జరుగుతుంది. వారికి ఎలాంటి పనులు అప్పగించరు. వీఐపీల బందోబస్తులకు వాడుతుం టారు. ఉదయం చేతిలో డైరీ పట్టుకుని, మళ్లీ సాయంత్రానికి వెళ్లడమే తప్ప.. ఐపిఎస్‌లకు ఇలాంటి శిక్షలు విధించిన దాఖలాలు లేవని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

కాగా వెయిటింగ్‌లో ఉన్న పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్, కొల్లి రఘురామిరెడ్డి, సంజయ్, కాంతి రాణా టాటా, పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణకాంత్ పటేల్, పాల రాజు, విశాల్ గున్ని, విజయరావు, రిషాంత్ రెడ్డి, రఘు వీరా రెడ్డి, అన్బురాజన్, వై రవిశంకర్ రెడ్డి, అమ్మిరెడ్డి .. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ హెడ్‌క్వార్టర్‌లోనే ఉండాలని డీజీపీ ద్వారకా తిరుమలరావు మెమో జారీ చేశారు.

అయితే ఈ నిర్ణయంపై పోలీసుశాఖలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డీజీపీ తీసుకున్న నిర్ణయం మంచిదేనని, నిబంధనల విషయంలో ఐపిఎస్‌లు మినహాయింపుకాదన్న సంకేతం ఇవ్వడం మంచిదేనంటున్నారు. ఇది అడ్డదారులు తొక్కే మిగిలిన ఐపిఎస్‌లకు, ఒక హెచ్చరిక సంకేతంగా మారుతుందని విశ్లేషిస్తున్నారు.

కానీ సీనియర్ ఐపిఎస్‌లు మాత్రం, ఇలాంటి చర్యల వల్ల ప్రయోజనం ఉండదంటున్నారు. 'వాళ్లను రోజూ ఆఫీసుకు పిలిపించడ ం ఎందుకు? వాళ్లు గత ప్రభుత్వంలో అడ్డగోలుగా వ్యవహరించారనుకుంటే.. సస్పెండ్ చేసి, విచారణ జరిపించాలి. ఎలాగూ వారి ఓవరాక్షన్ తెలుసుకాబట్టి నేరుగా సస్పెండ్ చేస్తే సరిపోతుంది. లేకపోతే ఏదో ఒక చోట



పోస్టింగులివ్వాలి. అలాకాకుండా వాళ్లను ఓ రెండేళ్లు ఖాళీగా ఉంచడం, మళ్లీ ఎవరి సిఫార్సుతోనో పోస్టింగు ఇవ్వడం ఎందుకు? అప్పుడు ఎలాగూ వారికి ఒకేసారి జీతాలు చెల్లించాలి కదా? అంటే వారిని ఖాళీగా కూర్చోబెట్టి జీతమివ్వడమే కదా? అంతోటిదానికి ఈ ప్రహసనం ఎందుకు' అని వ్యాఖ్యానిస్తున్నారు.

జగన్ జమానాలో నాటి డీజీపీ స్థాయి అధికారి ఏబీ వెంకటేశ్వరరావును రెండుసార్లు సస్పెండ్ చేసి, విచారణ నిర్వహించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా ఆ 16మంది విషయంలో అలాంటి పద్ధతి పాటించకుండా, వెయిటింగ్‌లో ఉంచి కాలయాపన చేయడం ఎందుకన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వీరిలో తనను కస్టోడియల్ టార్చర్ చేశారంటూ రఘురామకృష్ణంరాజు ఇచ్చిన ఫిర్యాదుపై.. ఇప్పటికే కేసు నమోదైన వారిని సస్పెండ్ చేయకపోవడం, విచారణ అధికారిని కూడా నియమించకపోవడం ఏమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. డీజీపీ ముందు ఆ కేసుపై దృష్టి సారిస్తే మంచిదని సూచిస్తున్నారు.

రఘురామరాజు ఫిర్యాదు మేరకు ఎలాగూ కేసు నమోదయింది కాబట్టి చట్టప్రకారం వెళ్లకుండా, ఇంకా మీనమేషాలు వేయడంపై పోలీసు వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. 'అధికార పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే తన కేసు ఏమైందని, వారిని అరెస్టు చేయాలని మీడియాకెక్కడమంటే పోలీసుల విశ్వసనీయతను అనుమానించడమే అవుతుంది. అలాంటి సంకేతాలు పౌరసమాజంలోకి వెళ్లటం పోలీసు వ్యవస్థకు మంచిది కాద'ని ఓ సీనియర్ ఐపిఎస్ వ్యాఖ్యానించారు.

## అన్న క్యాంటీన్‌ల కోసం పేదలంతా నిరీక్షణ

- సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- ప్రజల్లోనే ఉండాలనేది మా సీఎం అభిమతం
- గుంటూరులో అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ

గుంటూరు, మహానాడు:

అన్న క్యాంటీన్లు కోసం పేదలంతా ఎదురుచూస్తున్నారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. మరికొద్ది గంటల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభానికి సిద్ధమవుతుందటంతో బుధవారం గుంటూరులో అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు మంత్రి. చుట్టుగుంటలో ప్రారంభానికి సిద్ధంగా అన్న క్యాంటీన్ ను స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసరావు తో కలిసి మంత్రి పరిశీలించారు. క్యాంటీన్




భవనం నిర్మాణం, వడ్డించే ప్రాంతం, చేతులు కడుగుకునే ప్రాంతం, అక్కడ చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లు పరిశీలన తర్వాత మంత్రి నారాయణ మీడియా తో మాట్లాడారు.

గత టీడీపీ ప్రభుత్వంలో 183 అన్న క్యాంటీన్లు ప్రారంభించి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లు రద్దు చేసి ఆ భవనాలను ఇతర అవసరాలకు వినియోగించింది. అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు... ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు.. రేపు సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్‌లు ప్రారంభించనున్నారు.. గతంలో మాదిరిగానే చక్కటి వాతావరణంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. మొదటి విడతలో 100 క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. రేపు సీఎం ప్రారంభించిన తర్వాత ఎల్లుండి మిగిలిన మరో 99 క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం.

గుంటూరులో మొత్తం ఎనిమిది క్యాంటీన్లు ఉండగా వాటిలో ఏడు క్యాంటీన్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. అన్న క్యాంటీన్లు ఏర్పాటుపై ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు... ఒక రోజుకు ఒక వ్యక్తికి ఆహారం అందించడానికి 90 రూపాయలు ఖర్చవుతుందని....15 రూపాయలు వినియోగదారుడు చెల్లిస్తే మిగిలిన 75 రూపాయలు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. అన్న క్యాంటీన్లకు విరాళం ఇచ్చేందుకు దాతలు ముందుకొస్తున్నారు. నిన్న ఒక దాత శ్రీనివాసరాజు కోటి రూపాయలు విరాళంగా ఇవ్వగా.. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి గారు కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ నిధిని కార్పస్ ఫండ్ గా ఏర్పాటు చేసి దానిపై వచ్చే వడ్డీని క్యాంటీన్ అవసరాలకు వినియోగిస్తాం. కోటి రూపాయలు విరాళం ఇచ్చిన దాతల పేరుతో ఒకరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ లకు ఆహారం సరఫరా చేస్తామన్నారు..విరాళం ఇవ్వాలనుకునే దాతలు పురపాలక శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపించాలని సూచించారు.

### సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనినీ తప్పు పట్టడమే వైసీపీ పనిగా పెట్టుకుందని మంత్రి నారాయణ విమర్శించారు. అన్న క్యాంటీన్లు లో ఎక్కడా అవినీతి జరగలేదు. వైసీపీ వాళ్ళు రివర్స్ టెండరింగ్ పేరుతో అన్నీ నాశనం చేశారు. సూపర్ సిక్స్ పథకాలను, ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెంచిన పెన్షన్ల ను పంపిణీ చేస్తున్నది. పెన్షన్లు కోసం ఏడాదికి 33 వేల కోట్లు ఖర్చవుతుంది.

త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. ఒకవైపు హామీలు అమలు చేస్తూ...మరోవైపు అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టాం... గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి లేకపోవడం తో ఎవరికీ ఉద్యోగాలు రాలేదు. వైసీపీ తీరుతో ఆ పార్టీ నాయకులే విసిగిపోయి మా పార్టీ వైపు వస్తున్నారు. దాంట్లో భాగంగానే పలు మున్సిపల్ కార్పొరేషన్ల ను కూటమి కైవసం చేసుకుంటుంది. గత సీఎం ఎప్పుడూ ప్రజల్లోకి రాలేదు. ఇంట్లోనే ఉండి పాలన సాగించారు. కానీ ప్రజల్లోనే ఉండాలనేది మా సీఎం విధానం.. అందుకే ఉండవల్లిలో తన నివాసం ఎదురుగానే అన్న క్యాంటీన్ ఉన్నప్పటికీ అక్కడ కాకుండా గుడివాడలో ప్రజల మధ్యలో అన్న క్యాంటీన్ ప్రారంభించాలని సీఎం నిర్ణయించారని మంత్రి నారాయణ అన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈ దిగువ మంత్రులు అందుబాటులో ఉంటారు

మంగళగిరి, మహానాడు:



తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలనుసారం పార్టీ కేంద్ర కార్యాయలంలో ప్రజల నుంచి ప్రతీరోజు రాష్ట్ర మంత్రులు, జాతీయ నాయకులు అర్జీలు స్వీకరిస్తారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు నాయకులు అందుబాటులో ఉంటారు.

**ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎన్టీఆర్ భవన్ పర్యటన వివరాలు :**

- **16.08.2024:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్
- **17.08.2024:** కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొల్లు రవింద్ర, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య
- **19.08.2024:** రాష్ట్ర మంత్రికింజరాపు అచ్చెన్నా యుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్ రావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేద వ్యాస్.
- **20.08.2024:** రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కొట్ల సూర్య ప్రకాష్ రెడ్డి.
- **21.08.2024:** రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహార్.
- **22.08.2024:** రాష్ట్ర మంత్రి ఎస్. సవిత, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోటా సీతారామలక్ష్మి.
- **23.08.2024:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్.
- **24.08.2024:** టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్.
- **26.08.2024:** రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కావలి ప్రతిభ భారతి.
- **27.08.2024:** రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్.కిషోర్ కుమార్ రెడ్డి.
- **28.08.2024:** రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూఖ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర.
- **29.08.2024:** రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని రామారావు.
- **30.08.2024:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్.
- **31.08.2024:** టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్.

## ఢిల్లీకి వెళ్లేదెవరు?

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్న సమయంలో.. పార్టీ అధినేత జగన్ అనుమతితో సంబంధం లేకుండానే, స్టాండింగ్ కమిటీ చైర్మన్ పదవి సాధించారంటే, ఆయనకున్న పలుకుబడి- పరిచయాల స్థాయిని ఊహించుకోవచ్చు. పారిశ్రామికవేత్త కావడం ఆయనకు అదనపు బలంగా కనిపిస్తోంది. ఆయన పేరు కూడా ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి పదవికి ప్రధానంగా వినిపిస్తోంది. పైగా ఏడుగురు క్షత్రియ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, ఆ సామాజికవర్గానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కూడా రఘురామరాజుకు కలిసివచ్చే అంశంగా కనిపిస్తోంది.

ఇక మాజీ ఎంపి కనకమేడల రవీందర్ పేరు కూడా ఆ పదవికి వినిపిస్తోంది. గత ఐదేళ్ల కాలంలో ఢిల్లీలో పార్టీ కోసం పనిచేసిన అనుభవం ఉన్న కనకమేడలకు, జాతీయ-ప్రాంతీయ పార్టీ నేతలతో సత్సంబంధాలున్నాయి. ఇటీవలి ఎన్నికల సమయంలో ఆయన ఎన్నికల కమిషన్-పార్టీకి అనుసంధానకర్తగా వ్యవహరించారు. పార్టీ అధినేత చంద్రబాబుకు ఆయన విశ్వసనీయుడన్న పేరుంది.

ఈ పదవిని గతంలో నిర్వహించిన మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు పేరు కూడా వినిపిస్తోంది. ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా పనిచేసిన కాలంలో.. ప్రధాని మోదీ సహా, ఎన్డీఏ పార్టీలతో సత్సంబంధాలు నెరిపారు. అప్పట్లో కంభంపాటి ఢిల్లీలో జాతీయ-ప్రాంతీయ పార్టీ నేతలకు తలలో నాలుకలా ఉండేవారు. ఈనాడు అధినేత రామోజీరావు, కోడెల వంటి పెద్దల ఆశీస్సులు కూడా అప్పట్లో ఆయనకు ఉండటం లాభించింది.

అయితే కంభంపాటి ఇప్పటివరకూ తెలంగాణ పార్టీకి సంబంధించిన వ్యవహారాలకే పరిమితమయ్యారని, ఏపీ రాజకీయాలు - పార్టీలో ఆయన పాత్ర నామమాత్రమేనన్న భావన పార్టీ వర్గాల్లో లేకపోలేదు. పైగా గతంలో ఆయన నిర్వహించిన పాత్రను, ఢిల్లీలో కనకమేడల రవీందర్ గత ఐదేళ్లలో పోషించారని పార్టీ వర్గాలు గుర్తు చేస్తున్నారు.

ఇప్పటికీ కంభంపాటి తెలంగాణ టీడీపీ ఇన్చార్జిగానే పనిచేస్తున్న విషయాన్ని పార్టీ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. కంభంపాటి స్వతహాగా కృష్ణాజిల్లాకు చెందిన నేత అయినప్పటికీ, ఆయన రాజకీయ కార్యకలాపాలన్నీ తెలంగాణకే పరిమతమయినందున, ఆయనకు అవకాశం రావడం అనుమానమేనంటున్నారు. దానివల్ల వేరే సంకేతాలు వెళతాయంటున్నారు. ఇప్పటికే ఏపీ కేంద్రంగా పనిచేస్తున్న వారి మధ్యనే పోటీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో.. ఏపీ ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని కంభంపాటికి, ఆ పదవి ఇవ్వకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఇక కొత్తగా గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ పేరు కూడా తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండి, కొద్దికాలం ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించిన జయదేవ్ పేరు, హటాత్తుగా తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. ఎంపీగా ఉన్న సమయంలో గల్లా మంచి ప్రతిభ కనబరిచినప్పటికీ, రాజకీయంగా ఆయనకు ఢిల్లీ స్థాయిలో ఇతర పార్టీలతో సత్సంబంధాలు తక్కువేనంటున్నారు.

ఇప్పటివరకూ రేసులో ఉన్న ప్రముఖులలో జాతీయ స్థాయిలో సత్సంబంధాలున్న వారిలో రఘురామకృష్ణంరాజు, సుజనాచౌదరి మాత్రమే కనిపిస్తున్నారు. పైగా ఈ పదవికి వినిపిస్తున్న వారంతా కమ్మ సామాజికవర్గానికి చెందిన వారే. రఘురామకృష్ణంరాజు ఒక్కరే క్షత్రియ వర్గానికి చెందిన నేత. పైగా రఘురామకృష్ణంరాజు-సుజనాచౌదరి ఇద్దరూ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నవారే. ఇద్దరికీ మంత్రి పదవులు రాలేదన్న నిరాశ లేకపోలేదు. అందులో సుజనాచౌదరి బీజేపీకి చెందిన ఎమ్మెల్యే కావడంతో, ఢిల్లీలో కీలకమైన పదవి బీజేపీకి ఇస్తారా అన్నది మరో సందేహం.

నిజానికి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, బీజేపీ ఎమ్మెల్యే సుజనాచౌదరి ఇద్దరూ ఎమ్మెల్యేలుగా అసంతృప్తితోనే ఉన్నట్లు కనిపిస్తోంది. ఢిల్లీ స్థాయిలో పనిచేసిన తాము అనివార్య పరిస్థితిలో నియోజకవర్గానికి పరిమితమవాల్సి వచ్చిందన్న అసంతృప్తి వారిలో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్డీఏ హయాంలో ప్రధాని మోదీతో పనిచేసిన అనుభవం సుజనా చౌదరిదయితే.. ఎంపీగా మోదీ-అమిత్‌షా -నడ్డా వంటి ప్రముఖులతో ఎప్పుడంటే అప్పుడు కలిసే స్వేచ్ఛ రఘురామరాజుకు ఉండేది. జగన్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసి, నేరుగా పోరాడిన ఇమేజ్‌తో రఘురామరాజు.. అంతర్జాతీయ స్థాయిలో తెలుగువారికి దగ్గంయ్యారు. ఇద్దరూ గత ఎన్నికల్లో ఎంపీకి అవకాశం లేక, ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. ఇప్పుడు ఇద్దరి పేర్లూ ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధికి వినిపిస్తున్నాయి. ఎవరికి అవకాశం దక్కుతుందో చూడాలి!

## మా పోటీ ఏపీ, కర్ణాటకతో కాదు.. ప్రపంచంతో!

(మొదటిపేజీ తరువాయి..)

పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలంగా ఉన్నారని చెప్పడానికి సంతోషిస్తున్నా.

ఈ పర్యటన ద్వారా రూ.31,500 కోట్ల పెట్టుబడులు, 30,750కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయన్న సంగతి ఇప్పటికే మీకు తెలుసు. త్వరలోనే మరిన్ని ఒప్పందాలు కుదుర్చుకోనున్నాం. పెట్టుబడులకు సంబంధించి సమావేశాల నిర్వహణ కోసం ఇన్వెస్టర్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాం.

ఫ్యూచర్ స్టేట్ తెలంగాణ. రాష్ట్రానికి మూడు రింగ్స్ ఉన్నాయి. మొదటిది కోర్ అర్బన్ ఏరియా హైదరాబాద్. రెండోది సెమీ-అర్బన్ ఏరియా. ఇక్కడ మేము తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. మూడవది రీజనల్ రింగ్ రోడ్ బయట ఉన్న రూరల్ తెలంగాణ.

అన్ని రకాల ఆధునిక సౌకర్యాలతో ఆసియాలోనే అత్యుత్తమ గ్రామాలను ఇక్కడ అభివృద్ధి చేస్తాం. వచ్చే 10 ఏళ్లలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనేది మా సంకల్పం. కాగ్నిజెంట్ విస్తరణకు పూర్తి మద్దతు ఉంటుందని నేను హామీ ఇచ్చాను. హైదరాబాద్‌లో కాగ్నిజెంట్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంది. హైదరాబాద్ నగరానికి నాలుగు వందల ఏళ్లకు పైగా చరిత్ర ఉంది.

రాజీవ్‌గాంధీ కృషితో హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి పునాది పడింది. ఆ తరువాత చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఐటీ అభివృద్ధిని కొనసాగించారు. సైబరాబాద్ సిటీని అభివృద్ధి చేశారు. హైదరాబాద్ లాగే కాగ్నిజెంట్ కూడా అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థగా కాగ్నిజెంట్ గుర్తింపు పొందింది.

రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉన్నా.. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో ఎలాంటి భేషజాలు లేవు. హైదరాబాద్,





సికింద్రాబాద్, సైబరాబాద్ లాగే ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. మా చిత్తశుద్ధి ఏమిటో ఫ్యూచర్ సిటీ అభివృద్ధే నిరూపిస్తుంది.

మా పోటీ ఏపీ, కర్ణాటకతో కాదు. మా పోటీ ప్రపంచంతో. పక్క రాష్ట్రాలలో ఎక్కడా హైదరాబాద్ లాంటి నగరం లేదు. పక్క రాష్ట్రాలతో మాకు పోటీ లేదు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతం.

పారిశ్రామిక వేత్తలకు ఈ వేదికగా పిలుపు నిస్తున్నా. రండి పెట్టుబడులు పెట్టండి. మీకు కావలసిన సౌకర్యా లను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 15, ఆగస్టు 2024

## బీఆర్ఎస్- కాంగ్రెస్ విద్యా వ్యవస్థను
# అధ:పాతాళానికి తీసుకెళ్లాయి



- అగ్రికల్చర్ విభాగంలో 37వ స్థానంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్సిటీ
- 100 లోపు ర్యాంకింగ్స్ జాబితాలో తెలంగాణ నుంచి ఒక్క కాలేజీ లేకపోవడం బాధాకరం
- 14028 స్కూళ్లలో విద్యార్థినులకు టాయిలెట్స్ కూడా లేవు
- బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్,మహానాడు:**
గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యంతో విద్యా వ్యవస్థను అధ:పాతాళానికి తీసుకెళ్లాయి. తెలంగాణ ఉద్యమానికి కేంద్రమైన యూనివర్శిటీలు నేడు అట్టడుగు స్థాయికి దిగజారాయి. నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్స్ ఫ్రేమ్ వర్క్ లో తెలంగాణ విశ్వవిద్యాలయాలు అట్టడుగున నిలిచాయి.

దేశంలో ఉస్మానియా యూనివర్శిటీ 2022లో 46వ ర్యాంకు, 2023లో 64 ర్యాంకు, 2024లో 70 వ ర్యాంకుకు పడిపోయిన పరిస్థితి. అగ్రికల్చర్ విభాగంలో 37వ స్థానంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నిలిచింది. 100 లోపు ర్యాంకింగ్స్ జాబితాలో తెలంగాణ నుంచి ఒక్క కాలేజీ లేకపోవడం బాధాకరం.

విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు దారుణంగా తయారైంది. యూనివర్సిటీల్లో విద్య మెరుగు పడాలంటే ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలి, రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఫండ్ ఇవ్వాలి. కానీ, వర్సిటీల్లో 2400 ఖాళీ పోస్టులు ఉన్నాయి. ఓయూలో మొత్తం పోస్టులు 1268, అందులో ఖాళీ పోస్టులు 848 పోస్టులు.. కేయూలో మొత్తం 403 పోస్టులు, ఖాళీ పోస్టులు 295.

తెలంగాణ 150 పోస్టులకు 75 ఖాళీలు, మహాత్మాగాంధీ 150 పోస్టులకు 115 ఖాళీపోస్టులు, శాతవాహనలో 120 పోస్టులకుగాను 100 ఖాళీలు, పాలమూరులో 150 పోస్టులకు 130 ఖాళీలు, బీఆర్ అంబేద్కర్ వర్సిటీలో 84 పోస్టులకుగాను 58 ఖాళీ ఉద్యోగాలు, పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో 115 పోస్టులకు 97 ఖాళీలు పేరుకుపోయాయి.

యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీకి ఉమ్మడి రాష్ట్రంలో 2005లో ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని ఖాళీలను రెండు దఫాలుగా భర్తీ చేయాలని ప్రభుత్వానికి నివేదికిచ్చింది. అప్పటి నుంచి 2013వరకు కొన్ని నియామకాలను పూర్తి చేశారు. ఈ నియామకాలన్నీ 2005లో గుర్తించిన ఖాళీ పోస్టులు మాత్రమే.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2016లో మరో హైపవర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సూచనలో భాగంగా 2017లో 1,061 పోస్టుల భర్తీకి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం నియామకాలు ఇప్పటికీ పూర్తి కాలేదు.

గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వర్సిటీల్లో ఒకసారి మాత్రమే నామమాత్రంగా నియమకాలు జరిపింది. మే నెల తర్వాత అన్ని వర్సిటీల్లో వీసీల నియామకం పూర్తి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటివరకు ఒక్క సెర్చ్ కమిటీ కూడా వేయకపోవడం బాధాకరం. ఇంచార్జ వీసీలతో కాలం వెల్లదీస్తున్నారు.

రూ. 7510 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు పేరుకుపోయాయి. కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పైసా విదిల్చలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా తయారయ్యాయి. విద్యా సమాచార వ్యవస్థ సర్వే నివేదిక ప్రకారం.. 30014 పాఠశాలలకు గాను 25217 పాఠశాలల్లో మాత్రమే తాగునీటి సదుపాయం ఉంది.

రాష్ట్రంలో 14028 స్కూళ్లలో విద్యార్థినులకు టాయిలెట్స్ కూడా లేవు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల టీచర్ పోస్టులను భర్తీచేస్తామని హామీ ఇచ్చి మరిచిపోయింది. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే 2021 ప్రకారం ప్రభుత్వ పాఠశాలల రాష్ట్ర సగటు ప్రదర్శనలో 36.7 మాత్రమే ఉంది.రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 29 లక్షల మంది విద్యార్థులుంటే.. 10 వేల ప్రైవేటు స్కూళ్లలో 30 లక్షల మంది విద్యార్థులు ఉన్నరు.

రాష్ట్ర ప్రభుత్వం వైఖరి చూస్తుంటే స్కూల్ ఎడ్యుకేషన్ ను పూర్తిగా ప్రైవేటుపరం చేయాలనే ఆలోచన కలుగుతోంది. ఎన్నికల మేనిఫెస్టోలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అమలులో వైఫల్యం చెందింది.

ఉద్యమ కాలంలో జై తెలంగాణ అంటూ ఉరిమిన యూనివర్సిటీలను నేడు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి.

ఏళ్ల తరబడి ఖాళీలను భర్తీ చేయకపోవడం, తగిన నిధులను ఇవ్వకపోవడంవంటి కారణాలతో యూని వర్సిటీల్లో నాణ్యత తగ్గిపోతోంది.

రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీల పట్ల నిర్లక్ష్యం వీడి రీసెర్చ్ కోసం నిధులు కేటాయించాలి, వీసీల నియామకం పూర్తి చేయడంతో పాటు స్కూళ్లలో టీచర్ల నియామకం చేపట్టి, కనీస సౌకర్యాలను మెరుగుపర్చాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొనపోతే తగిన బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.

## కనకపు సింహాసనం మీద కూర్చున్న శునకాలు
# ప్రతిపక్షాలను కరుస్తున్నాయి

- హరీష్‌రావు మాట్లాడిందాంట్లో అన్ పార్లమెంటరీ ఏముంది ?
- రోజూ మీరు పళ్ళు తోముకోక పోతే భాద్యత కేసీఆర్‌దా?
- కాలువలు తవ్వక ముందే మొబిలైజేషన్ అడ్వాన్సులు చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలది
- కాంగ్రెస్ నేతలు ఇంకా చంద్రబాబు వైఎస్సార్ భజన చేస్తున్నారు.
- వాళ్లిద్దరూ తెలంగాణలో ఒక్క ఎక్కరానికైనా నీళ్లు ఇచ్చారా ?
- పైసల బలుపుతో మరికొందరు ఒళ్ళు బలిసి మాపై మాట్లాడుతున్నారు
- మాజీ మంత్రి జి.జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ నేతలు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, తుంగ బాలు

**హైదరాబాద్,మహానాడు:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచిత్ర మైన పరిస్థితులు నెలకొన్నాయి. కిరణ్ కుమార్ రెడ్డిదే బలహీనమైన ప్రభుత్వం అనుకుంటే, అంతకన్నా భాద్యతారాహిత్యమైన ప్రభుత్వం రేవంత్ రెడ్డిది. వీధుల్లో కుక్కలు ప్రజలను కరుస్తుంటే కనకపు సింహాసనం మీద కూర్చున్న శునకాలు ప్రతిపక్షాలను కరుస్తున్నాయి.

సీతారామ ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్ ఉన్న మాట అంటే కాంగ్రెస్ మంత్రులకు ఉలుకెందుకు? ఓ మంత్రి కంట తడి పెట్టారు. ఎందుకో ఆశ్చర్యం కలిగింది. హరీష్ రావు మాట్లాడిందాంట్లో అన్ పార్లమెంటరీ ఏముంది? కేసీఆర్ హయాంలో సీతారామ ప్రాజెక్టు పనులు దాదాపుగా పూర్తయ్యాయి. కనీసం బటన్ నొక్కేప్పుడైనా కేసీఆర్ కష్టం గురించి చెప్పండని మంత్రులను కోరుతున్నా.

రైతు రుణమాఫీకి 12 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి చేతులు దులుపుకున్నారు. గురుకులాల్లో పరిస్థితులకు కూడా కేసీఆర్ కారణమని భట్టి అంటున్నారు ..ఇంత కన్నా దారుణం ఉంటుందా ? రోజూ మీరు పళ్ళు తోముకోక పోతే భాద్యత కేసీఆర్‌దా? ఉత్తమ్ భాద్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. కనీసం అధికారులతో ఆయన మాట్లాడుతున్నారా?

సీతారామ ప్రాజెక్టుపై కేసీఆర్ ప్రభుత్వం 2018 నుంచి 2022 దాకా వరసగా కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపితే ఈ అనుమతులు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీతారామ ప్రాజెక్టు పై కనీసం ఒక ఉత్తరమైనా రాశారా? కృష్ణా రివర్ బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత తప్పటడుగు వేసి బీఆర్ఎస్ ఒత్తిడితో వెనక్కి తగ్గారు. కాంగ్రెస్ హయంలోలాగా కేసీఆర్ ప్రభుత్వంలో ఏ ప్రాజెక్టు అంచనాలు పది, పదిహేను రెట్లు పెంచలేదు.

కమీషన్లు ఇవ్వడం తీసుకోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటు. కాలువలు తవ్వక ముందే మొబిలైజేషన్ అడ్వాన్సులు చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలది. కాంగ్రెస్ హాయంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కు పదహారు చోట్ల కొబ్బరి కాయలు కొట్టినా పనులు జరిగాయా ? కేసీఆర్ పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాయి. కాంగ్రెస్ నేతలు ఇంకా చంద్రబాబు వై ఎస్సార్ భజన చేస్తున్నారు.



వాళ్లిద్దరూ తెలంగాణ లో ఒక్క ఎక్కరానికైనా నీళ్లు ఇచ్చారా ? వై ఎస్సార్ హాయంలో ఆంధ్రా రాయల సీమ ప్రాజెక్టులు పూర్తయి తెలంగాణ ప్రాజెక్టులు పెండింగ్ లో పడ్డాయి.

వై ఎస్సార్ రాయల సీమ కు 350 టీ ఏం సీ ల సామర్థ్యమున్న ప్రాజెక్టులు పూర్తి చేశారు. తెలంగాణ కు ఏం చేశారు ? వై ఎస్- చంద్రబాబు హాయం లో తెలంగాణలో మూడున్నర క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న చెరువునైనా కట్టారా ? ఎవరి హయంలో తెలంగాణ ప్రాజెక్టులు పూరయ్యాయో చర్చకు వస్తారా ఉత్తమ్ గానీ భట్టి గానీ. నేను చర్చకు ఎక్కడైనా రావడానికి రెడీ.

నీళ్లిస్తే వడ్లు పండుతాయని, వడ్లు పండితే ఎక్కడ బోనస్ ఇవ్వాల్సి వస్తుందోనని కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం ఉన్నా సాగునీరు ఇవ్వడం లేదు. కాళేశ్వరం నుంచి అవకాశం ఉన్నా నీళ్లు తోడటం లేదు. తెలంగాణ పాలిట ద్రోహులు ఎవరో దొంగలు ఎవరో తేలాల్సిందే. srbc, slbc ఒకేసారి మొదలయ్యాయి. srbc పూర్తయ్యింది .. slbc ఇంకా పూర్తి కాలేదు. slbcపై కాంగ్రెస్ మంత్రులు హంతకులే సంతాప సభ పెట్టినట్టు వ్యవహరిస్తున్నారు.

సీతారామ ప్రాజెక్టుపై మంత్రులు మాట్లాడిన ప్రతీ వాక్యం అబద్ధమే. మంత్రులు మాట్లాడిన దానిపై ఎక్కడైనా చర్చకు సిద్దమే. కాంగ్రెస్ కు ముందుంది మొసళ్ల పండగ. కొందరు పైసల బలుపుతో మరికొందరు ఒళ్ళు బలిసి మాపై మాట్లాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ సోయి లేదు. తెలంగాణ లోనే తెలంగాణ బిడ్డలను స్థానికేతరులను చేసే విధంగా జీవో 33 తెచ్చారు. ఇంత కన్నా తెలంగాణ కు ద్రోహం ఏముంటుంది? రేవంత్ తన ఆంధ్రా మిత్రులనో చంద్రబాబు నో సంతృప్తి పరచడానికే జీవో 33 తెచ్చారా? ఇప్పటికైనా జీవో 33పై ప్రభుత్వం సోయి తెచ్చుకుని వ్యవహరించాలి. కేసీఆర్ ఎంతో కష్టపడి రాష్ట్రపతి ఉత్తర్వులను సవరింపజేసి స్థానికులకు 95 శాతం రిజర్వేషన్లు కల్పించారు. జీవో 33ను వెంటనే రద్దు చేయాలి.

# నేను సీఎంను అయి ఉంటే జిల్లాలను కలిపేసేవాడ్ని...

- మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**అన్నమయ్య జిల్లా, మహానాడు:**
నేను సీఎంను అయి ఉంటే జిల్లాలను కలిపేసి ఉండేవాడినని మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం జిల్లాలను విభజించి తప్పు చేసిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి, బీజేపీ నేత నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. తాను కనుక సీఎంగా ఉండి ఉంటే విడగొట్టిన జిల్లాలను మళ్లీ కలిపేసి ఉండేవాడినని చెప్పారు. సమర్థుడైన చంద్రబాబునాయుడు ఏపీకి మళ్లీ సీఎం కావడంపై సంతోషం వ్యక్తం చేసిన ఆయన.. చంద్రబాబు ముందు చాలా సవాళ్లు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో వాటిని పరిష్కరించాలని సూచించారు.

రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లూ రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా క్షీణించాయని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న కొన్ని ఘటనలు వాటి పర్యవసానమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్‌ను



తప్పిస్తేనే తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల సమస్య పరిష్కారం అవుతుందని కిరణ్‌కుమార్ చెప్పారు. ఈ ట్రైబ్యునల్‌పై తీర్పుపై తాను స్టే తీసుకొచ్చి 11 ఏళ్లు అవుతోందని గుర్తు చేశారు. నదీ జలాల విషయంలో అప్రమత్తం కాకుంటే రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతుందని కిరణ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు.

# అన్నక్యాంటీన్లకు నారా భువనేశ్వరి రూ.1 కోటి విరాళం

**అమరావతి, మహానాడు:**
రాష్ట్రంలో నేటి నుండి ప్రారంభంకానున్న అన్నక్యాంటీన్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి విరాళం అందించారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రూ.1 కోటి విరాళాన్ని ప్రభుత్వానికి అందించారు. ఈ మేరకు చెక్కున ఉండవల్లి నివాసంలో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు అందించారు. పేదల కడుపునింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్నక్యాంటీన్లు ఎంతో గొప్ప కార్యక్రమం అని ఈ సందర్భంగా భువనేశ్వరి పేర్కొన్నారు.

పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది దివంగత ఎన్టీఆర్ నినాదమని ఆమె గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల ఆకలి తీర్చడానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి తన వంతు మద్దతుగా ఉండాలనే ఉద్దేశ్యంతో విరాళం అందించినట్టు పేర్కొన్నారు. రూ.5 లకే కడుపు నింపడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమం అని, పేదలకు, రోజు కూలీలకు, కార్మికులకు ఈ అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడతాయని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు.

పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా సంక్షేమ పథకాలు



అన్న క్యాంటీన్‌లకు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున కోటి రూపాయల విరాళం ఇచ్చిన నారా భువనేశ్వరి

అందిస్తున్న ప్రభుత్వానికి భువనేశ్వరి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఎన్ని సంక్షేమ పథకాలున్నా పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి కార్యక్రమం మహోన్నతమైనది అన్నారు. పేదల సేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని భువనేశ్వరి ఆకాంక్షించారు.

# ఏపీలో కంపెనీల ఏర్పాటుకు సహకారం అందించండి

- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్
- మంత్రి టి.జి భరత్‌ను కలిసిన ఆస్ట్రేలియన్ గవర్నమెంట్ కాన్సులేట్ జనరల్ సైలాయ్ జాకీ

**అమరావతి,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీలు ఏర్పాటుచేసేందుకు సహకరించాలని ఆస్ట్రేలియన్ గవర్నమెంట్ కాన్సులేట్ జనరల్ సైలాయ్ జాకీను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. మంగళగిరిలో ఏపీఐఐసీ భవనంలో మంత్రి టి.జి భరత్ ను ఆస్ట్రేలియన్ గవర్నమెంట్ కాన్సులేట్ జనరల్ సైలాయ్ జాకీ తో పాటు వారి బృందం కలిసి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టే వారికి అన్ని



విధాలుగా సహకరిస్తామని వివరించారు. ఆస్ట్రేలియాలో తెలుగు వాళ్లు ఎంతో మంది ఉద్యోగాలు చేస్తున్నారని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఏపీలో కంపెనీలు విస్తరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ విషయంపై ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి తెలిపారు.

# రైతు లేకుంటే ఈ సమాజం లేదు.. మనం లేం

- అత్యాధునిక పరికరాల కొనుగోలుకు కూడా రుణం ఇచ్చే అవకాశం
- కో ఆపరేటివ్ బ్యాంకుల్లో కూడా ముద్ర లోన్ అంటే ఏమిటో తెలియదు
- ఆర్.యస్.యస్‌లో ఒక కొమ్మ సహకార భారతి
- విజయవాడ బీజేపీ ఎమ్మెల్యే, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి



**విజయవాడ,మహానాడు:**
పారిశ్రామికవేత్త ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే ఎన్నో లెక్కలు ఉంటాయని, రైతులు మాత్రమే ఎటువంటి లెక్కలు వేసుకోకుండా పని చేస్తారని విజయవాడ బీజేపీ ఎమ్మెల్యే, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి అన్నారు.

ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని సహకార భారతి ఆధ్వర్యంలో, రాష్ట్ర అభివృద్ధిలో సహకార సొసైటీల భాగస్వామ్యంపై విజయవాడలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ... లాభ నష్టాలతో సంబంధం లేకుండా వ్యవసాయం చేస్తారన్నారు. రైతు వారీ పంటలు అమ్ముకునేందుకు నేడు అనేక అవకాశాలు వచ్చాయని తెలిపారు. రుణాలు కూడా అనేక రకాలుగా నేడు బ్యాంకులు ఇస్తున్నాయన్నారు.

రైతుమాత్రం భూమిని తనఖా పెట్టి నేటికీ రుణాలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి వంద మంది కో ఆపరేటీవ్‌గా ఏర్పడి విదేశాల్లో మార్కెటింగ్ చేస్తున్నారని, కో ఆపరేటివ్ బ్యాంకుల్లో కూడా ముద్ర లోన్ అంటే ఏమిటో తెలియదన్నారు. వాటిపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి లోన్‌లు ఇచ్చేలా చూడాలని సూచించారు.

వ్యాపారాన్ని బట్టి పది లక్షల నుంచి కోటి రూపాయల వరకు రుణం ఇస్తున్నారన్నారు. రైతులను కూడా ఒక బృందంగా ఏర్పాటు చేసి రుణ సౌకర్యం కల్పించాలన్నారు.

ఆర్.యస్.యస్‌లో ఒక కొమ్మ సహకారభారతి అని అన్నారు. దేశంలో సహకార భారతి గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. ఉమ్మడి కుటుంబాలు గతంలో సహకార సొసైటీగా పని చేసేవని, వారి స్ఫూర్తితోనే సహకార సొసైటీలు వృద్ధి చెందాయన్నారు. పురుగు మందుల వాడకంలో చాలా మార్పు వచ్చిందన్నారు. అనేక అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని.. వాటి కొనుగోలుకు కూడా రుణం ఇచ్చే అవకాశం ఉందన్నారు.

గత ఐదేళ్లలో అరాచక పాలన వల్ల అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయని తెలిపారు. అసలు ఎటువంటి అవకాశాలు ఉన్నాయో కూడా తెలియకుండా చేశారన్నారు.

“రైతు లేకుంటే ఈ సమాజం లేదు. మనం లేం” అని అన్నారు. అన్నదాత ఆనందం కోసం సహకార సొసైటీలు చేయూతను ఇవ్వాలని కోరారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు చాలా ఉన్నాయన్నారు. రైతు కూడా కొంతమందికి ఉపాధి కల్పిస్తారన్నారు. అందరూ రైతుల ఎదుగుదలకు సహకారం అందించాలన్నారు.

కో ఆపరేటివ్ సొసైటీల ముసుగులో మోసం చేస్తే శిక్షలు కూడా కఠినంగా ఉండాలన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా కో ఆపరేషన్ వ్యవస్థలోకి రావాలని సుజనాచౌదరి అన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
4
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 15, ఆగస్టు 2024




# అన్నగారి కల నిజం చేసిన అల్లుడుగారు

## పేదవాడి అన్నం గిన్నె... 'అన్న' క్యాంటీన్!



**ప్రజలే దేవుళ్లు- సమాజమే దేవాలయం. పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే తెలుగుదేశం పార్టీ విధానం. ఈ ప్రసంగాలే.. నాడు తెలుగుదేశం పార్టీని పేదవాడు తన గుండెల్లో పెట్టుకునేందుకు కారణమయింది. ఈ ప్రసంగాలే దశాబ్దాల కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో కూల్చివేసింది. కిలో రెండురూపాయల బియ్యంతో పేదవాడి ఆకలితీర్చిన విప్లవవాది నందమూరి తారకరామారావు. దేశంలో అప్పుడు అదే తొలి సంక్షేమ విప్లవం. ఇప్పుడు ఆయన బాటలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు నడుస్తున్నట్లు.. మళ్లీ ప్రాణం పోసుకోనున్న అన్న క్యాంటీనే నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది.**

పేదవారికి కడుపునిండా భోజనం పెట్టేందుకు చంద్రబాబు గతంలో పెట్టిన అన్నక్యాంటీన్లను కూల్చివేసిన జగన్ సర్కారుపై, పేదవాడు కన్నెర్ర చేసి ఫలితంగా ఆయన గద్దె కూలింది. ఇప్పుడు మళ్లీ అదే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గెలిచి, పేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లకు ఊపిరిపోయనున్నారు. ఇది అన్నగారి స్ఫూర్తితో చంద్రబాబునాయుడు.. స్వాతంత్ర్య దినోత్సవ వేళ పేదవాడికి ఇస్తున్న మానవీయకానుక.

పేదలకు పట్టెడన్నం పెట్టడమే తన రాజకీయ విధానమని చాటిచెప్పిన అఖిల భారత అన్నగారి కలను.. ఆయన అల్లుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిజం చేయనున్న సమయం మరికొద్ది గంటల్లో సాక్షాత్కరించనుంది.

'దేశంలో అత్యధిక శాతం ప్రజలు ప్రతిరోజూ ఆకలితోనో, అర్ధాకలితోనో ముణగదీసుకొని పడుకోవడం కంటే మించిన విషాదం, అనాగరికత మరొకటి లేదు. ప్రజల క్షుద్బాధను తీర్చడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం కావాలి'...

### పేదవాడి అన్నం గిన్నె... 'అన్న' క్యాంటీన్!

'దేశంలో అత్యధిక శాతం ప్రజలు ప్రతిరోజూ ఆకలితోనో, అర్ధాకలితోనో ముణగదీసుకొని పడుకోవడం కంటే మించిన విషాదం, అనాగరికత మరొకటి లేదు. ప్రజల క్షుద్బాధను తీర్చడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం కావాలి' అన్నారు




మహాత్మాగాంధీ దేశానికి స్వాతంత్ర్యం లభించిన సందర్భంలో. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందిన 1947 ఆగస్టు 15 నాటికి దేశంలో పేదరికం 80 శాతంగా ఉంది. అప్పటికి 4 ఏళ్ల ముందు.. బెంగాల్‌లో తీవ్ర క్షామం ఏర్పడి 40 లక్షల మంది ఆకలితో చనిపోవడం భారతదేశం ఎదుర్కొన్న పెనువిషాద సంఘటనల్లో ఒకటి.

1956లో ప్లానింగ్ కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ మిన్హాస్ ఆనాటికి దేశంలో పేదరికం స్థాయి 65 శాతంగా ఉన్నట్లు అంచనా వేశారు. ప్రతిరోజూ 2,200 కేలరీల శక్తి అందించే ఆహారం తీసుకోలేని ప్రతి ఒక్కరూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టుగా ప్లానింగ్ కమిషన్ లెక్కగట్టింది. ఆ తర్వాత పేదరికం స్థాయి కొలవడానికి ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకోవడం మొదలుపెట్టారు.

స్వాతంత్ర్యానంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పేదరిక నిర్మూలన అతిపెద్ద సవాలుగా మారింది. అయితే అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు విడివిడిగా, ఉమ్మడిగా పలు రకాల పేదరిక నిర్మూలనా పథకాలు అమలు చేయడం మొదలు




పెట్టాయి. అయినప్పటికీ, దేశంలో ఆకలితో అలమటించేవారి సంఖ్య పెరుగుతూ పోయింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నందమూరి తారకరామారావు 1983లో కిలో బియ్యం రూ.2ల చొప్పున 25 కిలోల బియ్యం ప్రతి పేద కుటుంబానికి అందించే పథకం ప్రవేశపెట్టి సంక్షేమ రంగంలో ఓ కొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఈ పథకం పేదల క్షుద్బాధను తీర్చడమేకాక వారికి ఆహారభద్రత సమకూర్చింది. దీనివల్ల రాష్ట్రంలో పేదరికం గణనీయంగా తగ్గినట్లు గణాంకాలు వెల్లడించాయి.

తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొలిరోజుల్లోనే ఎన్‌టిఆర్ "పేద ప్రజలే నాకు దేవుళ్లు. వారికి ఇంత నైవేద్యం పెట్టడమే నా విధివిధానం" అని తన ఉద్దేశాన్ని చాలా స్పష్టంగా తెలియజెప్పారు. ఆయన అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 43 శాతం మంది పేదలు ఉన్నారు. అందులో గ్రామీణ ప్రాంత పేదరికం దాదాపు 50 శాతం దాటి ఉన్నట్లు అధికారిక లెక్కలు తెలిపాయి. ఆ నేపథ్యంలోనే తొలి అసెంబ్లీ సమావేశాల్లో ప్రతి పేద కుటుంబానికి నెలకు 25 కిలోల బియ్యాన్ని కిలో రూ.2 లకు అందించే పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు ఎన్‌టిఆర్ ప్రకటించారు.

ఈ పథకం అమలునకు విధివిధానాలు రూపొందిస్తున్న క్రమంలో ఓ ఉన్నతాధికారి ఆయనతో "సార్.. మరోసారి ఆలోచించండి. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు మోయలేని భారం పడుతుంది" అని చెప్పబోతుంటే "పేదవాడికి పట్టెడన్నం పెట్టలేనప్పుడు ప్రభుత్వం దేనికండి? రాజకీయాలు దేనికి? ఎంత భారమైనా ఫరవాలేదు నేను చూసుకొంటాను" అని ఎన్‌టిఆర్ తీవ్ర స్వరంతో బదులిచ్చారు.

విశేషం ఏమంటే పేదవాడి ఆకలి తీర్చడానికి అందించే బియ్యం పథకంలో ఎన్‌టిఆర్ అంకెలగారడీ చేయలేదు. చిత్తశుద్ధితో ప్రతి పేదవాడి ఆకలి తీర్చాలనుకొన్నారు. అందులో భాగంగా ఆనాడు తెల్లరేషన్ కార్డు పొందడానికి ఉన్న వార్షిక ఆదాయ పరిమితిని రూ.3,600 నుంచి రూ.6,000లకు పెంచారు. దాంతో 1 కోటి 43 లక్షల కుటుంబాలకు కిలో రెండు రూపాయల బియ్యం పథకం అందింది. అంతేకాకుండా వారసత్వంగా సంక్రమించిన బలహీన ప్రజాపంపిణీ వ్యవస్థ (డిడిఎఫ్)ను పటిష్టం చేయడానికి సమర్థుడు, నిజాయితీపరుడైన ఐఏఎస్ అధికారి కె.ఆర్.వేణుగోపాల్‌ను సివిల్ సప్లయిస్ కమిషన్‌గా నియమించారు.



అంతకుముందు, కాంగ్రెస్ పాలనలో పీడీఎస్ వ్యవస్థ బలహీనంగా, అవినీతిమయమై ఉండేది. చౌకధరల డిపోల ద్వారా కిరోసిన్, పంచదార, అప్పుడప్పుడు అరకొరగా బియ్యం ఇచ్చేవారు. తూనికల్లో అక్రమాలు జరుగుతున్నా పట్టించుకొన్నవారే కరువయ్యారు. అయితే, కె.ఆర్.వేణుగోపాల్, ఆ తర్వాత ఆయన స్థానంలో వచ్చిన సి.డి.అర్హల సారథ్యంలో ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం అయింది.

ఢిల్లీ వెళ్లి నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని ఒప్పించి కేంద్రం ద్వారా లభించే బియ్యం కోటాను పెంచడంలో కూడా ఎన్‌టిఆర్ విజయం సాధించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతం అనే తేడా లేకుండా ప్రతి పేదవాడి ఇంట్లో నెలలో మొదటివారంలో 25 కిలోల బియ్యం మూట.




అది కూడా 100 గ్రాముల తరుగులేకుండా ఉండాలని ఎన్టీఆర్ ఇచ్చిన ఆదేశం తు.చ. తప్పకుండా అమల్కెంది. ఈ పథకం ద్వారా దాదాపు 20 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం పంపిణీ అయ్యేవి. పేదలు ఏ రోజు బియ్యం ఆ రోజు తెచ్చుకొనే దుస్థితి నుంచి, నెలకు సరిపడా బియ్యాన్ని ఒకేసారి తెచ్చుకొని ఆహారభద్రతతో స్థిమితంగా, సుఖంగా నిద్రపోయిన మెరుగైన స్థితికి రాష్ట్రం చేరుకుంది.

ఇక, హైదరాబాద్ - సికింద్రాబాద్ జంటనగరాలతో పాటు రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలలో ఎన్టీఆర్ పాలనలో అన్నపూర్ణ క్యాంటీన్ల ఏర్పాటునకు కూడా ఘనమైన నేపథ్యం ఉంది. 80వ దశకంలో ఇప్పటి మాదిరిగా నగరాలలో, పట్టణాలలో రోడ్‌సైడ్ టిఫిన్ సెంటర్లు, ఇడ్లీ బండ్లు లేని సమయంలో కార్మికులు, రోజువారీ కూలీలు, నిరుద్యోగులు.. ఇలా అన్ని వర్గాల ప్రజల రోజువారీ ఆకలి అవసరాలు తీర్చడానికి హొటళ్లు మాత్రమే ఉండేవి.

అయితే, అందులో తినుబండారాల ధరలు పేదలకు అందుబాటులో లేవని గుర్తించిన ఎన్‌టిఆర్ 1984 ఫిబ్రవరిలో హొటళ్లను వాటి వ్యాపార పరిణామాన్ని బట్టి వర్గీకరణ చేసి.. ఆయా హొటళ్లల్లో తినుబండారాల ధరలను ఫిక్స్ చేస్తూ ఓ ఆర్డినెన్స్ తెచ్చారు. అయితే, ఆ ధరలు తమకు సమ్మతం కావంటూ హొటళ్ల యజమానుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చింది.

ఆ సందర్భంగా ఫిబ్రవరి 21, 1984న ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు అసెంబ్లీలో నిబంధన 329 కింద జరిగిన చర్చలో మాట్లాడుతూ హొటళ్ల యజమానులకు ఓ అప్పీల్ చేశారు. "ధరలు తగ్గించమని నేను పై అంతస్తులో ఉన్నవారి కోసం అభ్యర్ధించడం లేదు. పేదవారి కోసం అడుగుతున్నాను. ఈ రోజు స్వల్పంగా ఫలహారం తీసుకోవడం, కాఫీ లేదా టీ త్రాగడం సమాజంలో ఒక నిత్యావసరంగా మారిపోయింది. నేతిపలహారాలు, మసాలాదోశ, మసాల వడ, మైసూర్‌పాక్‌ల ధరలను మేం నిర్ణయించడం లేదు. కేవలం పేదలు తినే ఇడ్లీ, వడ, ఉప్మా, సాదాదోశ, కాఫీ, టీ, ఒక ప్లేటు భోజనానికి మాత్రమే ధరలు నిర్ణయించాం. విస్తరి నిండా కూడా భోజనం పెట్టడానికి నిర్ణయించలేదు. ఎవరు ఆకలితో, అన్నార్తితో వస్తారో వారికి కొంత ఆకలి తీర్చడానికి మీరు ఈ కాస్త సహకారం ఇవ్వండి. పేదవారి ఆకలిని గమనించి సహకరించి పుణ్యం కట్టుకోండి" అంటూ ఎన్‌టిఆర్ చేసిన అభ్యర్ధన పేదవాడి ఆకలి తీర్చడానికి పడిన ఆరాటానికి అద్దం పడుతుంది.

ఆనాడు అసెంబ్లీలో ఈ చర్చ జరిగినపుడు.. హొటళ్ల వాళ్లు న్యాయస్థానానికి వెడితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు వచ్చే అవకాశం ఉందని కొందరు సభ్యులు హెచ్చరించిన నేపథ్యంలో.. ప్రభుత్వమే పేదల ఆకలిని తీర్చడానికి క్యాంటీన్లు తెరవాలని నిర్ణయించి రాష్ట్రవ్యాప్తంగా 'అన్నపూర్ణ క్యాంటీన్లు' ప్రారంభిం చారు. జంటనగరాలతోపాటు రాష్ట్రంలోని అనేక పట్టణాలలో సబ్సిడీ ధరలపై పేదలకు ఉదయం వేళ ఉపాహారం, మధ్యాహ్నం ప్లేట్ భోజనం అందించే అన్నపూర్ణ క్యాంటీన్లు ఆనాడు పేద ప్రజల పాలిట అక్షయపాత్రగా ఉపయోగపడ్డాయి.

దేశంలో పేదల కోసం ప్రభుత్వమే క్యాంటీన్లు ప్రారంభించి సబ్సిడీ ధరలపై ఆహారాన్ని అందించడం అదే ప్రథమం. పేదల ఆకలిని గుర్తించి తీర్చడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న ఏకైక నాయకుడు దేశంలో ఎన్‌టిఆర్ ఒక్కరే.




- విక్రమ్ పూల

పేదల పెన్నిధి అయిన ఎన్‌టిఆర్ పేరుతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల ఆకలిని తీర్చడానికి ఐదు రూపాయల స్వల్పధరతో భోజనం అందించే 'అన్న క్యాంటీన్ల'ను ఐదేళ్ల తర్వాత పునఃప్రారంభించడం ఆహ్వానించదగినది. పేదలకు పట్టెడన్నం పెట్టడమే తన రాజకీయ విధానమని చాటిచెప్పిన ఎన్టీఆర్‌కు అందించే ఘనమైన నివాళి అన్న క్యాంటీన్ల ప్రారంభం.

(ఆగస్టు 15న 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభం సందర్భంగా)






స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని అమరావతిలో విద్యుత్తు కాంతులతో వెలిగిపోతున్న అసెంబ్లీ, సచివాలయం

- అమరావతి, మహానాడు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 15, ఆగస్టు 2024

## స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం..

- భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుదాం
- హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన బీసీ సంక్షేమ,చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ





**పెనుకొండ,మహానాడు:**
శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణ కేంద్రంలో గాంధీ విగ్రహం నుండి హర్ఘర్ తిరంగ సందర్భంగా జాతీయ జెండా ను ఊపి ర్యాలీని ప్రారంభించి అంబేద్కర్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకొని మానవహారం చేశారు.

అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య వేడుకలు సందర్భంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయని, దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది వీరులు త్యాగం చేసి 200 సంవత్సరాల బ్రిటీష్ పాలకులు పరిపాలన నుంచి దేశ విముక్తి చేశారన్నారు.

ప్రతి భారతీయునిలో దేశ భక్తి పెంపొందించేలా హర్ఘర్ తిరంగ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని మంత్రి సవితమ్మ తెలియచేసారు. స్వాతంత్ర సమరయోదుల నిస్వార్ధ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకొని సత్కరించుకోవాల్సి ఉందన్నారు.

ఆజాదీ అమృత్ మహెూత్సవ్ భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించి హర్ఘర్ తిరంగా కార్యక్రమాలను జిల్లాలో ప్రతి మండల కేంద్రాల్లో, గ్రామాల్లో వాడవాడలా జాతీయ సమగ్రతను స్మరించుకునే విధంగా జాతీయ జెండాను ఎగర వేయాలని తెలియచేసిన మంత్రి సవితమ్మ ఈ కార్యక్రమంలో అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవ్విపోదురుగాక!

- వైసీపీ టీమ్‌కు అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు బాలకోటయ్య చురక



**విజయవాడ,మహానాడు:**
అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనే తాటికాయంత అక్షరాల పేరును తొలగించిన సంఘటనపై వైకాపా నాయకుల బృందం ఢిల్లీలోని జాతీయ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్ళటం నవ్విపోదురుగాక! నాకేటి సిగ్గు .... అన్నట్లుగా ఉందని, ఇలాంటి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే చర్యల పట్ల దళిత సమాజం సిగ్గు పడుతున్నట్లు అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య వ్యాఖ్యానించారు.

ఇటీవల విజయవాడలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన జగన్ మోహన్ రెడ్డి పేరును కొందరు అంబేద్కరిస్టులు తొలగించిన సంగతి తెలిసిందే. ఈ చిన్న సంఘటనను పురస్కరించుకుని వైసీపీ ఎంపీ గురుమూర్తి, మాజీ మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, మాజీ ఎంపి నందిగామ సురేష్, ఎమ్మెల్సీ మొండి తోక అరుణ్, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారంటూ ఫిర్యాదు చేయటాన్ని తీవ్రంగా ఆక్షేపించారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్యకు జగనన్న పేరు పెట్టుకున్నప్పుడు, రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చెన్న, డ్రైవర్ సుబ్రహ్మణ్యంపై జరిగిన హత్యలు, దళిత మహిళలపై అత్యాచారాలపై ఏ ఒక్క రోజూ నోరు విప్పేందుకు మనసు రాని వైకాపా దళిత నాయకులు జగనన్న కోసం గుండెలు బాదు కోవటం అంబేద్కర్‌ను అవమానించటమే అన్నారు. పాలకులకు ఇలాంటి ఊడిగం చేయటం వల్లనే ఇతర సామాజిక కులాల ముందు ఎస్సీ, ఎస్టీలు నగుబాటు అవుతున్నారని చెప్పారు.

ఒకవైపు దళితుల్లో ఐక్యతను, దాష్టీకాలపై ఎదిరించే చైతన్యాన్ని తెచ్చేందుకు మాలాంటి వాళ్ళు కృషి చేస్తుంటే, పదవుల కోసం నాయకులకు భజన చేయటం, డూడూ బసవన్నల్లా తలలు ఊపటం నీచమైన పనిగా అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాళ్ళు పట్టుకునే పనికి స్వస్తి పలికి, చేతనైతే దళితులకు సేవ చేయాలని, లేకపోతే రాజకీయాల నుంచి తప్పు కోవాలని బాలకోటయ్య వైసీపీ నాయకులకు హితవు పలికారు.





### మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన
## డ్రోన్ కంపెనీ యజమానులు

- ప్రభుత్వశాఖల్లో డ్రోన్ టెక్నాలజీపై మంత్రికి వివరణ
- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని చెప్పిన మంత్రి

**అమరావతి, మహానాడు:**
ప్రభుత్వ రంగంలోని రోడ్లు, భవనాల శాఖ, పారిశుధ్య నిర్వహణ, తదితర విషయాల్లో డ్రోన్ టెక్నాలజీ వల్ల ఉన్న ఉపయోగాలను డ్రోన్ కంపెనీల యజమానులు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం కలిసి వివరించారు. హైదరాబాద్ కు చెందిన వింగ్స్ అండ్ ప్రాప్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్, సిడాక్ కంపెనీ సీఈఓ ప్రవీణ్ కుమార్ మంత్రి జనార్ధన్ రెడ్డి కి డ్రోన్ టెక్నాలజీతో పనిని ఏ విధంగా సులభతరం చేయవచ్చో వివరించారు. డ్రోన్ టెక్నాలజీపై ముఖ్యమంత్రి ఆలోచన మేరకు ప్రభుత్వరంగంలోని వివిధ శాఖలకు డ్రోన్ టెక్నాలజీ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు.

ఈ డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయం, రోడ్లు, భవనాలు, ఇరిగేషన్, అర్బన్ ఏరియా డెవలప్మెంట్, డిఫెన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, మైనింగ్, సర్వేలు, మ్యాపింగ్, సీడ్ బాల్స్ ప్లాంటేషన్ వంటి వివిధ రకాల పనులను సులభతరం చేసుకుని, మెరుగైన ఫలితాలు సాధించవచ్చని మంత్రికి వివరించారు. ఇప్పటి వరకు ఏయే రంగాల్లో తమ టెక్నాలజీని వినియోగించి మంచి ఫలితాలు సాధించారో మంత్రికి క్షుణ్ణంగా తెలిపారు.

రానున్న కాలంలో డ్రోన్ హబ్ ఏపీలో ఏర్పాటుకు ఏవిధమైన అవకాశాలు ఉన్నాయో, దీని వల్ల రాష్ట్రానికి ఏ విధంగా లాభం చేకూరుతుందో మంత్రికి వివరించారు. ఈ విషయాలన్నింటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి భవిష్యత్తులో ముందుకెళ్లే విషయంపై చర్చిస్తామని మంత్రి వారికి తెలిపారు.

## శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు రెడీ

- సునీల్ మిత్తల్




**న్యూఢిల్లీ, మహానాడు:**
ప్రభుత్వం ఆమోదిస్తే ఉపగ్రహాల ద్వారా ఇంటర్నెట్ అందించే వన్వెబ్ సేవల్ని ఆరంభిస్తామని భారతీ ఛైర్మన్ సునీల్ మిత్తల్ అన్నారు. హిమాలయాలు, ఎడారుల్లో నెట్వర్క్‌ను పరీక్షించి ఆర్మీ, నేవీ, ఇతర ప్రభుత్వ ఏజెన్సీలకు చూపించామని అన్నారు. 'దేశం చుట్టూ ఉపగ్రహాలు విస్తరించి ఉన్నాయి. ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు ప్రత్యేక SNPలు ఉన్నాయి. టెలికం శాఖ అనుమతి కోసం చూస్తున్నాం. రాగానే వాణిజ్య సేవలు ఆరంభిస్తాం' అని చెప్పారు.

## రిచ్ డాడ్.. పూర్ డాడ్



అమెరికాలో చదివించాడు రిచ్ డాడ్ జోగి రమేశ్ తన కొడుకు జోగి రాజేశ్ ను. వైకాపా జగన్ పాలనలో ఎసిబి, సిఐడి రెండూ తమ జేబు సంస్థల లెక్కన భావించేవారు. వైకాపా రెండింటినీ కక్ష సాధింపుకు అక్రమాకేసులకు వాడేది.

కానీ పూర్ డాడ్ జోగి రమేశ్ సిఐడి అధీనంలో ఉన్న భూముల మీద ధైర్యంగా కన్నేశాడు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునే ఆఫ్ట్రాల్ గా భావించి పాతిక మంది రౌడీలను వెంటేసుకొని దాడిచెయ్యడానికి వెళితే అప్పటి పోలీసు వ్యవస్థ ఈగ వాలనివ్వలేదు ఆయన మీద.

అగ్రిగోల్డ్ మీద కోర్టుల్లో కేసులు ఉన్నాయి. వేలాదిమంది బాధితులు ఎన్నో రాష్ట్రాలలో వున్నారు. సిఐడి స్వాధీనం చేసుకున్న ఆస్తులు అమ్మినా.. మోసపోయిన బాధితులకు పరిహారం సరిపోదు.

అయినా పూర్ డాడ్ జోగి రమేశ్ ఆ ఆస్తులను ఫలహారం లెక్కన నమలడానికి ఏకంగా వాటి సర్వే నంబర్లు మార్పించి, కొడుకు బాబాయి పేరున కొట్టేసి, మళ్లీ మోసం చేస్తూ వేరే ఒక 'రెడ్డి'కి అమ్మేసి దొంగ పిల్లి లెక్కన వుంటే.. అధికారంలో వైకాపా ఉంది కాబట్టి వ్యవస్థ గుంభనంగా వ్యవహరించింది.

ప్రభుత్వం మారింది. కోర్టుకు కూడా లెక్క చెప్పాలి కదా. అవే వ్యవస్థలు మోసాలను పూస గూర్చినట్లుగా వెలికితీసింది. అదే ఎసిబి అమెరికా నుండి చదువుకొని వచ్చిన కొడుకును బొక్కలో వేసింది.

అయ్యో మేము గౌడలు, బిసిలం, జగన్ రెడ్డి మీద చంద్రబాబు నాయుడి మాటలు వినలేక ఆయన ఇంటి మీదకు దాడికి వెళ్లినందువలన, ఇప్పుడు నా మీద కక్ష సాధింపులు చేస్తున్నారు అని పెడబొబ్బలు పెడుతున్నాడు జోగి.

కొడుకు బాబాయి పేరున కొట్టేసి అమ్మేసిన లాభం డబ్బులను గౌడ కులానికి గానీ, బీసీలకు గానీ ఖర్చుపెట్టాడా? పోనీ ఏనాడైనా వారి కోసం ఈ జోగి రమేశ్ పని చేశాడా? జగన్ రెడ్డి పాలనలో దారుణాలపై మాట్లాడితే గౌడ కులం తీర్మానించి పంపించిందా ఈయనను, చంద్రబాబు ఇంటిమీద దాడి చెయ్యమని.

వైన్ షాపులలో కూడా గౌడలకు రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రాధాన్యత ఇవ్వాలని ఆలోచించాడు చంద్రబాబు. ఎందుకంటే కల్లుగీత లేకుండా ఆ కులం నష్టపోతోంది అని. ఆయన మీద కులం కార్డు తో ఇప్పుడు జోగి జోరీగ లెక్కన మాట్లాడితే అయ్యోమనే వాడుంటాడా?

అధికారం వున్నప్పుడు అహంకారంతో రెచ్చిపోయి, కుర్చీ కైపు దిగంగానే కులం గుర్తుకొచ్చే ఘరానా భూదొంగల మాటలు ఆలకించేది ఎవరు?

అమెరికాలో ఉద్యోగానికి వెళ్ళనివ్వకుండా కేసు పెట్టారు అని ఇప్పుడు వాపోతున్న ఈ పూర్ డాడ్, ఆ అగ్రిగోల్డ్ భూములను కొడుకు పేరున కట్టబెట్టినప్పుడు, అవి కోర్టు కేసుల్లో పేర్కొన్నవి సిఐడి ఆధీనంలో ఉన్నవి అని తెలియకుండా ఇదే రిచ్ డాడ్ చేశారా అనేది ప్రశ్న?

**- తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు**

## బౌద్ధం.. ఎప్పటికీ వాడని వృక్షం



ప్రపంచ చరిత్రలో అశోకుడు నిర్మించినంత అఖండ భారత్ ని ఏ మానవుడు నిర్మించలేదు. క్రీ.పూ. 260సం. నాటికే బౌద్ధం జాతీయమతంగా మారింది.(మతం అంటే ఇక్కడ నాగరికతకు అనుకూలంగా ఆచరించడం)ప్రపంచ దేశాలలో ఉన్న విద్యార్థులు అందరూ ఈ అఖండ బుద్ధ భారత్ ని చూడాలని,ఇక్కడ విద్యను అభ్యసించాలని,జ్ఞానాన్ని, విజ్ఞాన్ని పొందాలని ఆరటపడేవారు.ధార్మిక ప్రాధాన్యత గల వివిధ కేంద్రాల నుండి బయల్దేరిని బౌద్ధ బిక్షువులు వారి సుత్త,వినయ జ్ఞానాన్ని తీసుకొని

బాల్క్ నుండి సిలోన్ వరకు సింధు నది తీరంలోని పట్టాలనుండి గంగానది ముఖద్వారంలోని తములుక్ వరకు గల విశాల భూభాగాన్ని బౌద్ధ బోధనలతో ఈ అఖండ దేశం మార్మోగింది.

అందుకే బౌద్ధం ప్రపంచం గుర్తింపుని పొందింది. సుమారుగా 60 దేశాలలో బౌద్ధం విస్తరించింది. మిగిలిన మతాలు బౌద్ధం కంటే కొన్ని వేల సంవత్సరాల తర్వాత వచ్చిన వారి వారి మతాల మాదిరిగా హింసను ప్రోత్సహిస్తే ప్రపంచమే బౌద్ధం అయ్యేది. కానీ ప్రకృతికి అనుగుణంగా శాంతిని,కరుణ, దయని కలిగి ఉండటం వల్ల బౌద్ధం ఎప్పటికి వాడని వృక్షంలాగా ఈనాటికి కొత్తగా తళతళ మెరిసిపోతూ ఉంటుంది.

**- వేలూరు అంకయ్య**

## టీడీపీ మాజీ సర్పంచ్ హత్య దారుణం!

- ఖండించిన మంత్రి నారా లోకేష్



**పత్తికొండ, మహానాడు:**
కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హెూసూరులో టీడీపీ మాజీ సర్పంచ్ వాకిటి శ్రీనివాసులును వైసీపీ మూకలు దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎన్నికల్లో టీడీపీ తరఫున కీలకంగా పనిచేశాడనే కక్షతో శ్రీనివాసుల కళ్ళల్లోకి కారం కొట్టి కిరాతకంగా హత మార్చారు.

ప్రజాక్షేత్రంలో తిరస్కారానికి గురైనప్పటికీ జగన్ అండ్ కో తమ పాత పంథా మార్చుకోకుండా ఇటువంటి దురాగతాలకు పాల్పడుతోంది. తెలుగుదేశం శ్రేణుల సహా నాన్ని చేతగానితనంగా భావిస్తూ, ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై ప్రజా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది... వైసీపీ మూకల చేతిలో బలైన శ్రీనివాసులు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

### దరఖాస్తుదారుల్ని ఇబ్బందులకు గురి చేయడం తగదు
## 19లోగా సమాచారం ఇవ్వాలి

**రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖకు ఆర్టీఐ కమిషన్ ఆదేశాలు**

**విజయవాడ, మహానాడు:**
రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ దరఖాస్తు దారునికి గడువులోగా పూర్తి సమాచారాన్ని ఇవ్వకుండా ఉద్దేశ పూర్వకంగా జాప్యం చేయడం పట్ల రాష్ట్ర సమాచార కమిషన్ (ఆర్టీఐ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దరఖాస్తుదారుల్ని ఇబ్బందులకు గురి చేయడం తగదంటూ రాష్ట్ర ప్రధాన




సమాచార కమిషనర్ ఆర్.మహబూబ్ బాష రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు... ఆర్టీఐ చట్టం ఉద్యమ కర్త కాంగ్రేగుల వెంకటరమణ 2019 ఏప్రిల్ 1 నుంచి సమాచారం ఇచ్చు తేదీ వరకు జారీ చేసిన ప్రకటనలు, ప్రసార మాధ్యమాల పేర్లు (ప్రింట్, ఎలక్ట్రానిక్ మొదలగునవి), ప్రకటనల విలువ, ఆర్‌వోలు, చెల్లింపులు, బకాయిల వివరాలు, ప్రసార మాధ్యమాల ఎంపానల్‌మెంట్ నియమావళి కోసం 2022 నవంబర్ 16న రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖకు దరఖాస్తు చేశారు. అయితే అధికారులు ఆర్టీఐ సెక్షన్ 6 (1), 19 (1) దరఖాస్తులకు పూర్తి స్థాయిలో స్పందించలేదు. దీంతో రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆయన ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం అప్పీలు (నెం.8924/ఎస్‌సీఐసీ-ఆర్ఎంబి/2023)ను రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ ఆర్.మహబూబ్ బాష వర్చువల్ విధానంలో విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారు కోరిన పూర్తి సమాచారాన్ని వచ్చే నెల 19లోగా అందజేయాలని, అంతవరకు అప్పీలును ముగించేది లేదని ఖరాఖండిగా స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల రీత్యా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా జాప్యం చేయడం తగదన్నారు.

రికార్డుల తనిఖీకి ఆహ్వానించి మళ్లీ వాయిదాలు వేస్తూ దరఖాస్తుదారున్ని ఇబ్బందికి గురిచేయడం సమంజసం కాదన్నారు. విచారణలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు, ఆర్టీఐ పునర్విచారణాధికారి పోతల కిరణ్‌కుమార్, ప్రజా సమాచార అధికారి బి.పూర్ణ చంద్రరావు, అప్పీలుదారు కాంగ్రేగుల వెంకటరమణ పాల్గొన్నారు.

6

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 15, ఆగస్టు 2024

# తక్కువ ధరలు... రైతు బజార్లకు జనం తాకిడి!

మచిలీపట్నం, మహానాడు: పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు కళ్లెం వేసి, పేద మధ్య తరగతి వారికి నిత్యావసర సరుకుల ధరలు అందుబాటులోకి తీసుకురావడానికి కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే కృష్ణ జిల్లాల్లోని తొమ్మిది రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. స్టీమ్ రైస్ (బి.పి.టి/సోనా మసూరి రకం) కేజీ రూ. 48/- కు, రా రైస్ (బి.పి.టి/సోనా మసూరి రకం) రూ. 47/- కు, దేశవాళీ కందిపప్పు ధర కేజీ ఒక్కింటికి రూ.150/- కు విక్రయాలు జరుపుతున్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగించు కుంటున్న ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాగా, అంతకుముందు డీఎస్ఓ వి. పార్వతి మంగళవారం స్థానిక రైతు బజార్లో ప్రత్యేక కౌంటర్ తనిఖీ చేశారు. ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తున్న కందిపప్పు, రా రైస్, స్టీమ్ రైస్ విక్రయాలు, విక్రయి స్తున్న సరుకుల నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని సూచించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



## వినియోగదారుల మనసులో మాట

### రైతు బజారు పెట్టిందే చంద్రబాబు



కూరగాయలు కొనడానికి రైతు బజార్‌కి వచ్చాను. ఇక్కడ చూస్తే కందిపప్పు 150 రూపా యలకే గవర్నమెంట్ ఇస్తోంది. అంతకుముందు 210, 225 రూపాయల వరకు బహిరంగ మార్కెట్లో ఉండేది. కందిపప్పు బయట కొనాలన్న ఇబ్బందులు పడేవాళ్ళం, ఇక్కడ 150 రూపా యలకే వచ్చింది. ఒక ప్యాకెట్ తీసుకున్నాను. ఇది చూసి డిమార్ట్, విశాల్ మార్ట్ వాళ్లు కూడా ధరలు తగ్గించారు. రైతు బజారు పెట్టిందే చంద్రబాబు నాయుడు గారు, రైతు బజార్లో కూరగాయల ధరలు మధ్యతరగతి వారు కొనేలానే ఉన్నాయి. కందిపప్పు అందరూ తీసుకోండి.

- కాగిత రేఖ, ఈడేపల్లి పోస్టల్ కాలనీ

### కంది పప్పు కేజీ రూ.30 తగ్గుతుంది...



మార్కెట్లో 180 రూపాయల ధర ఉన్న కందిపప్పు ఇక్కడ 150 రూపాయలకే వస్తోంది. కేజీకి 30 రూపాయలు తగ్గు తుంది. మాలాంటి మధ్య తర గతి వాళ్ళకి నిత్యవసర వస్తు వుల ధరలు అందుబాటులోకి తేవడం చాలా బాగుంది. మున్ముందు పేదలకు మరిన్ని పథకాలు తీసుకురావాలి. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చేయాలి. చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారు, నాదెండ్ల మనోహర్ గారు పేదల కోసం మంచి నిర్ణయాలు తీసుకోవాలి.

- దూదే దుర్గాప్రసాద్, పాత రామన్నపేట.

# వాడికి చుట్టాలు... పేదవానికి కష్టాలు!



కొత్త నేర చట్టాలను అనుసరించి మొత్తం 90 రోజులు నిందితులను కస్టడీలో పెట్టవచ్చు. పోలీసు కస్టడీ, కోర్టు కస్టడీల పేరుతో లాకప్లో లేదా జైళ్లలో బంధించేందుకు పోలీస్, న్యాయ వ్యవస్థలకు వీలు కల్పిస్తున్న ఈ చట్టాలు సాధారణ పౌరుల పాలిట శాపాలే అనడం అతిశయోక్తి కాదు. పోలీసులు తలుచుకుంటే ఎవరినైనా శంకరగిరి మాన్యాలు పట్టించడానికి, సకల అధికారాలనూ కట్టబెడుతున్న ఈ చట్టాల వల్ల ధనవంతులకు అంతగా ఇబ్బంది ఉండకపోవచ్చు.

వారు లంచాలు ఇవ్వగలుగుతారు. ఖరీదైన లాయర్లను నియమించుకొని బెయిల్ పొందగలుగుతారు. ఘ్యారిటీలు ఇవ్వగలుగుతారు. కొత్త చట్టాల పుణ్యమా అని రాజకీయ నాయకుల ప్రమేయం, డబ్బులు... పోలీస్ కేసుల వ్యవ హారంలో మునుపటి కన్నా ఎక్కువ ప్రాముఖ్యా న్ని సంతరించుకుంటాయి.

ఒక వ్యక్తి నేరం చేశాడనే అభియోగంతో అరెస్ట్ చేసి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు తీరికగా నేర ఆరోపణ చేసి కోర్టుకు పంపిస్తారు. ఆరోపణలపై విచారణకు ఎన్నేళ్లయినా పట్టవచ్చు. చివరికి ఆరోపించిన నేరం రుజువు కాకపోవచ్చు. అప్పటివరకూ జైల్లో ఉన్న ఆ పౌరుని స్వేచ్ఛ ఖరీదెంత అంటే ఎవరూ సమాధానం చెప్పలేరు. ఒక వేళ నేరస్థుడు అని కోర్టు తీర్పు ఇస్తే ఇక అప్పీళ్లలో గెలవడం డబ్బుతో కూడుకున్న వ్యవహారం అవుతుంది. వకీళ్లకు సంబంధించిన డబ్బు, లంచ గాళ్లను మేపడానికి చెల్లించడాలు ఉండనే ఉన్నాయి.

పాత క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌తో పోల్చితే కొత్త చట్టాలు (భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023) ప్రమాదకర మైనవి. పాత క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ – 1973 కింద 'అత్యధికంలో అధికం' 15 రోజులకు మించి ఎవరినీ అరెస్టు చేయడానికి వీల్లేదు.

ఇది పార్లమెంట్ చేసిన చట్టం కాదు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాయక సభ 1950లోనే నిర్ణయించిన విషయం. రాజ్యాంగం మూడో భాగంలో అతి కీలకమైన పౌరుని ప్రాథ మిక హక్కుల గురించిన వివరాలు ఉన్నాయి. ఇందులో 21వ ఆర్టికల్ జీవించే హక్కు, వ్యక్తి స్వేచ్ఛల ప్రాముఖ్యాన్ని చెబితే... 22వ ఆర్టికల్ అరెస్ట్, డిటెన్షన్లకు సంబంధించిన వివరాలను పేర్కొంటోంది.

అరెస్టయిన్ న వ్యక్తినిక్కి 24 గంటల లోపే కోర్టు ముందు కచ్చితంగా హాజరు పరచాలని ఈ ఆర్టికల్ చెబుతోంది.

ఈ రాజ్యాంగ నిబంధనలను అనుసరించి చేసిన చట్టాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. ఇలా 24 గంటలని ప్రత్యే కంగా పేర్కొనడానికి కారణం... పోలీసుల కస్టడీల్లో దర్యా ప్తు (ఇన్వెస్టి గేషన్)కు ఒక్క 24 గంటలు చాలనిభావించడమే! సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక తీర్పులను గమనిస్తే ఇదే సంగతి బోధపడుతుంది.

అయితే 24 గంటలకు మించి కస్టడీలో ఉంచుకోవడానికి పోలీసులు రకరకాల కారణాలు చెప్పడానికీ, ఏ కారణాలూ ఇవ్వకుండానే అరెస్టు చేసి కస్టడీ చేసేందుకూ పోలీసులకు ఈ నేర చట్టాలు విపరీతమైన అధికారాలను ఇస్తున్నాయి. సింపుల్‌గా 'తరువాత చూద్దాం లే, ముందు కస్టడీ లో పడేయండి' అనే అధికారం ఇస్తున్నాయి.

ఎంపీలు, డబ్బున్నవారు, ఎమ్మెల్యేలు, మంత్రుల పలుకు బడి ఉన్నవారు ఈ కస్టడీల నుంచి బయటపడిపోగలుగుతారు. కానీ కనీసం జరిమానా కూడా కట్టలేక, బెయిల్ కండిషన్ల కింద డబ్బు చెల్లించలేక ఎంతోమంది పేద, మధ్యతరగతి పౌరులు జైలుపాలు అయ్యేవారే అధికం అని ఈ చట్ట నిబంధనల వల్ల అర్థమవుతుంది.

భారతీయ సురక్ష సంహిత కింద 15 రోజుల నుంచి, విడి విడిగా 40 రోజులు, 60 రోజుల దాకాకే ఇంకా కొన్ని కేసుల్లో 90 రోజులూ జ్యుడిషియల్ కస్టడీ (అంటే కోర్టు సమీక్షించే కస్టడీ) పెంచడానికి చట్టాన్ని తయారు చేశారు.

పోలీసు కస్టడీ అయితే ఇంకా మరీ ఇబ్బందికరమైనది. పోలీసులు కస్టడీలో ఉంచేకాలం 15 రోజుల నుంచి 60 రోజుల దాకా పెరుగుతుంది. మొదట 15 రోజుల దాకా కస్టడీలో పడేస్తారు. దర్యా ప్తు చేయడానికి సమయం చాలలేదని... కస్టడీ సమయాన్ని పొడిగించమని కోరితే సురక్ష సంహిత నియమాల ప్రకారం మరో 15 రోజులు కస్టడీకి పంపుతారు. ఇలా 60 రోజుల దాకా కస్టడీలో ఉంచే అవకా శాన్ని కొత్త చట్టాలు ఇస్తున్నాయి. 10 ఏళ్ల జైలు శిక్ష విధించగలిగిన సెక్షన్ కింద అరెస్టైస్తే 40 రోజుల దాకా పోలీసులు కస్టడీస్తలో పెట్టుకునే అధికారం పోలీసులకు దఖలుపడుతోంది.

పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చి, పౌర హక్కు లకు భంగం కలిగే అవకాశాన్ని కొత్తచట్టాలు ఇస్తున్నాయనేది మొత్తంగా మనం అర్థం చేసుకోవలసిన అంశం.

- తులసీరావ్





యలమంచిలి నియోజకవర్గానికి చెందిన జడ్పీటీసీలు, ఎంపీటీసీలతో వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్ సమావేశం

# మరణించిన తర్వాత కూడా జీవిద్దాం

◆ అవయవ దానంతో ఆయువు

(డాక్టర్ ఎం.వి. రమణయ్య, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు)

మరణించిన తర్వాత కూడా జీవించగలిగే దానమే అవయవ దానం. 1954లో విజయవంతమైన మొదటి అవ యవ మార్పిడిని పురస్కరించుకుని అవయవ దాన ప్రాధా న్యతను గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ అవయవ దాన దినోత్సవం ప్రారంభించబడింది. అవయవ దానం, అవయవ మార్పిడి ఆవశ్యకతను ప్రజలందరికీ తెలియపరిచే విధంగా ఆగస్టు 13న ప్రపంచంలోని అనేక దేశాలు ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి.

మన దేశం మాత్రం ఆగస్టు 3న అవయవ దాన కార్య క్రమాన్ని జరుపుకుంటుంది. భారతదేశంలో 1994 ఆగస్టు 3న విజయవంతంగా జరిగిన మొట్టమొదటి గుండె మార్పిడి శస్త్ర చికిత్స గుర్తుగా ఆగస్ట్ 3వ తేదీని జాతీయ అవయవ దాన దినోత్సవంగా మన దేశంలో జరుపుకుంటున్నాం. ఈ సంచలనాత్మక శస్త్రచికిత్సలో బ్రెయిన్ డెడ్ వ్యక్తి కుటుంబం దానం చేసిన గుండె మరొక వ్యక్తి జీవితాన్ని కాపాడింది. ఈ తేదీ భారతదేశ అవయవ మార్పిడి ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుంది.

అవయవ దాన ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడం, అవయవ దానం చేయడంపై ప్రజల్లో ఉన్న సందేహాలను తొలగించి అవయవ దానాన్ని మరింత ప్రోత్సహించడం, అవయవ దాతలకు కృతజ్ఞతలు చెప్పడమన్నది ఈ సందర్భం ముఖ్య ఉద్దేశ్యం.


అవయవ దానం అనేది ప్రాణాలను రక్షించే ప్రక్రియ. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం భారత దేశంలో దాదాపుగా మూడు లక్షల మంది అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారు. అవయవాల అందుబాటు, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా లేదు. ఫలితంగా ప్రతి రోజూ 20 మంది రోగులు అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తూ మరణిస్తున్నారు.

మన దేశంలో 2013లో 4990 మందికి అవయవ మార్పిడి జరగ్గా, 2022లో ఈ సంఖ్య 15,561కి పెరిగింది. ఈ పదేళ్లలో అవయవ దానం రేటు నాలుగు రెట్లు పెరిగింది. అంచనాల ప్రకారం దేశంలో కోటి మందికి గాను 0.65 అవయవ దానాలు మాత్రమే జరుగుతున్నాయి. అత్యధిక జనాభా ఉన్న దేశాల జాబితాలో భారత్ రెండవ స్థానంలో ఉన్నప్పటికీ మన దేశంలో కేవలం 0.1 శాతం మంది మాత్రమే అవయవదానం చేయడానికి నమోదు చేసు కున్నారు.

అవయవ దాతల సంఖ్య కూడా అవసరాలకు తగినంత లేదు. అవయవ దాతల సంఖ్య మరింతగా పెరగాల్సి ఉంది. అవయవ దానంపై లేనిపోని అపోహలు, మతపరమైన నమ్మకాలు, ఆచారాల వంటి వాటి కారణంగా చాలా మంది అవయవ దానానికి ముందుకు రావడం లేదు.

ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 2019 లెక్కల ప్రకారం, సంవత్సరానికి 1.5 నుండి రెండు లక్షల మందికి కిడ్నీ మార్పిడి అవసరం అవుతుంది. కానీ దాదాపు 8,000 మంది మాత్రమే అందుకోగలుగుతున్నారు. అంటే నాలుగు శాతం మంది ప్రజలు మాత్రమే దీనిని పొందుతారు.

అదే విధంగా ప్రతి సంవత్సరం 80,000 మంది రోగులకు కాలేయ మార్పిడి అవసరమవుతుంది. కేవలం 1,800 మంది మాత్రమే పొందగలుగు తున్నారు.



సంవత్సరానికి సుమారు లక్ష మంది రోగులకు కంటి మార్పిడి అవసరమవుతుంది. అయితే సగం కంటే తక్కువ మంది మాత్రమే దీనిని పొందగలుగుతున్నారు. గుండె మార్పిడి చేయాల్సిన 10,000 మందిలో కేవలం 200 మంది మాత్రమే చేయించుకో గలుగుతున్నారు.

అవయవ దానం చేస్తున్న వారిలో మహిళల సంఖ్యే ఎక్కువగా ఉంటోంది. ఇచ్చేవారిలో 80 శాతం ఆడవారు ఉంటున్నారు. తీసుకునేవారిలో 80 శాతం మగవాళ్లు కాగా, 15 శాతం మాత్రమే మహిళలు ఉంటున్నారు. ఇంటి పెద్దకు ఏం కాకూడదని భార్య..కొడుకు బతకాలని తల్లి..అన్న బాగుండాలని చెల్లి ఇలా అయినవాళ్లను కాపాడుకునేందుకు మహిళలు ముందుకు వస్తున్నారు. మరోవైపు మగవారి నుంచి అవయవాలను తీసుకునేందుకు ఆడవాళ్లు ఒప్పుకోవడంలేదు. కుటుంబ భారం మోసేవాళ్లు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో మహిళలు ఉండడమే ఇందుకు కారణం.

మరణించిన ఒక అవయవ దాత కళ్ళు, మూత్రపిండాలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, పేగులు, చర్మాలను అంటే ఎనిమిది అవయవాలను దానం చేయవచ్చు. జీవించి ఉన్న వ్యక్తి మూత్రపిండం, కాలేయం నుంచి కొద్ది భాగాన్ని మాత్రమే దానం చేయవచ్చు. నేత్ర దానం చేయడం వల్ల ఇద్దరికి చూపు వస్తుంది. అలాగే మరణించిన వ్యక్తి చేసే అవయవ దానం ద్వారా 8 మందికి కొత్త జీవితాలను ప్రసాదించవచ్చు.

ప్రపంచ వ్యాప్తంగా మార్పిడి చేయబడిన అవయవాల స్థానంలో కిడ్నీ మొదటి స్థానంలో ఉండగా తరువాతి స్థానంలో కాలేయం ఆ తరువాత స్థానంలో గుండె ఉన్నాయి. అవయవ దాత శరీరం నుంచి గుండెను తీసిన తర్వాత దాన్ని 4 గంటల్లోగా అవసరమైన వారికి అమర్చాలి. ఊపిరితిత్తులు కూడా అంతే. అదే మూత్రపిండాలను శరీరం నుంచి వేరు చేసిన 30 గంటల్లోగా మార్పిడి చేయొచ్చు. కాలేయం, పాంక్రియాస్ 12 గంటల్లోగా మార్పిడి చేయాలి.

అవయవ దానం చేసిన వారి త్యాగాన్ని గౌరవిస్తూ వారి అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వ హించనున్నట్టు తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అవయవదానానికి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేశారు. ఇది చాలా మంచి ఆలోచన. అవయవ, దేహ దానాన్ని ప్రచారం చేయడంలో దీని పాత్ర చెప్పుకోదగ్గది. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు, అతని గుండె పని చేయడం మానేస్తుంది.





ఇతర భాగాలు పనికి రాకుండా పోతాయి. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి మాత్రమే అవయవాలు తొలగించవచ్చు. రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది తీవ్రంగా గాయపడుతూ ఉంటారు. కొందరు మెదడు బాగా దెబ్బ తిని, పూర్తిగా స్పృహ కోల్పోయి, తిరిగి కోలుకోలేని స్థితిలోకి వెళ్లిపోతుంటారు. ఇలాంటి వారిలో గుండె, కాలేయం, కిడ్నీల వంటి అవయ వాలు పని చేస్తుంటాయి కానీ వీటన్నింటినీ నడిపించే కీలక అవయవమైన మెదడు మాత్రం పనిచేయదు. దీనినే బ్రెయిన్ డెడ్ అంటారు. పక్షవాతం వంటి మెదడు సమస్యల బారినపడ్డ వారిలోనూ ఇలాంటి స్థితి తలెత్తవచ్చు. ఈ దశలో ఉన్నవారి అవయవాలను సేకరించి, అవసరమైనవారికి అమర్చవచ్చు.

భారతదేశంలో అవయవ దానం విషయంలో కుటుంబం పాత్ర చాలా ముఖ్యమైనది. అనేక పాశ్చాత్య దేశాలలో వయో జనుల అంగీకారాన్ని ప్రభుత్వం అమలు చేయగలదు. చని పోయిన తర్వాత కూడా ప్రభుత్వం అమలు చేసే వీలుంటుంది. భారతదేశంలో కుటుంబానికి ప్రాధాన్యత ఎక్కువ. దాత కార్డు ఉన్న వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయిన సందర్భంలో అవయవాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ఆమోదించాల్సి ఉంటుంది.

మానవ అవయవాల మార్పిడి చట్టం ప్రకారం బ్రెయిన్ డెడ్ అయిన కుటుంబ సభ్యుల అవయవాలను దానం చేసేందుకు తల్లిదండ్రులు, సోదరులు, జీవిత భాగస్వామి లాంటి వారి అనుమతి తప్పనిసరి. దేహం, అవయవ దానాన్ని నిర్ణయించుకున్న దాత తన కుటుంబ సభ్యులను ఒప్పించుకోవడం కూడా దాత బాధ్యతే. లేనిపక్షంలో దేహం, అవయవ దాన నిర్ణయం ఆచరణ ప్రశ్నార్థకమే.

చనిపోయిన తర్వాత అవయవ దానం చేస్తే శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కోసేస్తారని చాలామందిలో ఉన్న అభి ప్రాయం. ఇది వాస్తవం కాదు. అవయవదానం చేసినప్పటికీ, పనికి వచ్చే అవయవాలను తొలగించి, అవసరంలో ఉన్నవారికి అమర్చిన తర్వాత దాత శరీరాన్ని వైద్యులు గౌర వంగా చూస్తారు. తగిన రీతిలో అంత్యక్రియలను నిర్వహించ డానికి వీలుగా దానిని సిద్ధంచేసి, దాత బంధువులకు అప్పగిస్తారు.

అవయవ దానానికి వయసుతో నిమిత్తం లేదు. ఏ వయసులో ఉన్నవారైనా అవయవ దానం చేయవచ్చు. ఇప్పటి వరకు ఉన్న రికార్డుల ప్రకారం 93 ఏళ్ల అమెరికన్ పౌరుడు మరణానంతరం అవయవదానం చేశాడు. సజీవ అవయవ దానానికి 18 ఏళ్లు నిండి ఉండాలి. 18 సంవత్సరాల లోపు వారు అవయవ దానం చేయదలిస్తే తప్పక కుటుంబ సభ్యుల అనుమతి అవసరం.

అవయవ దానంతోపాటు శరీర దానం కూడా చాలా ముఖ్యమైనది. శరీర నిర్మాణ శాస్త్రం, శరీర నిర్మాణం, అది ఎలా పని చేస్తుందనే అధ్యయనం గురించి విద్యార్థులకు బోధించడానికి మృత దేహాలను ఉపయోగిస్తారు. ప్రాణాలను రక్షించే శస్త్ర చికిత్సా విధానాలను అభివృద్ధి చేయడంలో పరిశోధనా వైద్యులు కూడా శవాలను ఉపయోగిస్తారు. స్వచ్ఛంద దేహ దానాల ద్వారా, అలాగే క్లెయిమ్ చేయని మృత దేహాలను పోలీసుల నుండి స్వీకరిస్తారు. ఈ దేహ దానాలు వైద్య విద్యార్థులకు ఎంతో అవసరం.

జ్యురిస్ట్ లీలా సేథ్, సిపియం నాయకుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతి బసు మొదలుకొని ఇటీవల మరణించిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ లాంటి అనేకమంది ప్రముఖులు వైద్య పరిశోధనల కోసం తమ శరీరాన్ని దానం చేశారు.

శరీర దానం చేయదలచినప్పుడు మృతదేహాన్ని వీలైనంత త్వరగా డిపార్ట్‌మెంట్‌కు పంపాలి.

మరణం జరిగిన 6-8 గంటల లోపు శరీరం అనాటమీ డిపార్ట్‌మెంట్‌కు చేరుకోవాలి. ఎందుకంటే చనిపోయిన వెంటనే శరీరంలో కుళ్ళిపోయే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆలస్యమైతే మృతదేహాన్ని ఫ్రీజర్ బాక్స్‌లో భద్రపరచాలి. దేహ సమర్పణకు కొన్ని పరిమితులు ఉన్నాయి. కోవిడ్–19, ఎయిడ్స్, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, క్షయ వ్యాధి వున్నా, శరీరం బాగా కుళ్ళిపోయినా, మరణించిన వారి తరుపరి బంధువుల నుండి అభ్యంతరం లాంటివి ఉన్నా దేహ సమర్పణకు వీలుపడదు.

రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు. బ్రెయిన్ డెడ్ అయినప్పుడు 'అవయవదానం'తో అభాగ్యులను ఆదుకోవచ్చు. మరణించిన పిదప నేత్ర దానంతో అంధులకు చూపునివ్వ వచ్చు. దేహ దానంతో వైద్య విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు సహకరించవచ్చు.

7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 15, ఆగస్టు 2024

## వైద్యశాలలో ఘనంగా ఎమ్మెల్యే కన్నా జన్మదిన వేడుకలు

సత్తెనపల్లి, మహానాడు:

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఘనంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు జరిపారు. కేక్ కట్ చేసి రోగులకు బ్రెడ్, పండ్లు ఎమ్మెల్యే కన్నా పంపిణీ చేశారు. ఆసుపత్రి మొత్తం కలియతిరిగి రోగులను పరామర్శించారు. రానున్న రోజుల్లో ఆసుపత్రిని ఇంకా అభివృద్ధి దిశగా మారుస్తానని ఆసుపత్రి సిబ్బందికి హామీ ఇచ్చారు. కార్యక్రమం లో పాల్గొన్న ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బీబీ లక్ష్మణరావు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక అతిథులుగా లాఖ్‌పతి, డ్రోన్ దీదీలు!

న్యూఢిల్లీ, మహానాడు:

ఢిల్లీ ఎర్రకోటలో జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పంచాయతీ రాజ్ సంస్థల నుంచి 400 మంది మహిళలను కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించింది. ఇందులోభాగంగా 45 మంది లాఖ్‌పతి దీదీలు, 30 మంది డ్రోన్ దీదీలు హాజరు కానున్నారు. స్వయం సహాయక సంఘ్ కింద మహిళలకు వివిధ రకాల నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి.. వారు ఏడాదికి కనీసం రూ.లక్ష స్థిర ఆదాయం పొందడమే లాఖ్‌పతి దీదీ పథకం. అలాగే మహిళలకు డ్రోన్ల వినియోగంపై శిక్షణ ఇవ్వడమే డ్రోన్ దీదీ పథకం.

## ఉప్పు ...చెక్కరలో మైక్రోప్లాస్టిక్స్

భారతీయ ఉప్పు, చక్కెర బ్రాండ్లు అన్నీ మైక్రోప్లాస్టిక్స్‌ను కలిగి ఉన్నాయని మంగళవారం ప్రచురితమైన ఓ అధ్యయనం పేర్కొంది. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా, ప్యాకింగ్ చేసినవి, చేయనివి.. ఇలా అన్నింట్లోనూ ఇవి ప్రమాదకర




స్థాయిలో ఉన్నాయని స్పష్టం చేసింది. పర్యావరణ పరిశోధన సంస్థ టాక్సిక్స్ లింక్ 'మైక్రోప్లాస్టిక్స్ ఇన్‌సాల్ట్ అండ్ షుగర్' పేరిట ఈ అధ్యయనం నిర్వహించింది. దీనిలో భాగంగా టేబుల్ సాల్ట్, రాతి ఉప్పు, సముద్రపు ఉప్పు, స్థానిక ముడి ఉప్పు సహా 10 రకాల ఉప్పులతో పాటు ఆన్‌లైన్‌లో, స్థానిక మార్కెట్‌లో కొనుగోలు చేసిన ఐదు రకాల చక్కెర నమూనాలను పరీక్షించారు.

- జానకీదేవి, తణుకు

## ఏపిలో నేటి నుంచి ఆస్పత్రులలో ఆరోగ్య శ్రీ బంద్

అమరావతి,మహానాడు:

పెండింగ్ బకాయిలు చెల్లించనందున ఆగస్టు 15 నుంచి రోగులకు ఆరోగ్య శ్రీ సేవలు కొనసాగించలేమని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ వెల్లడించింది. '2023 సెప్టెంబర్ తర్వాత బిల్లుల చెల్లింపులు నిలిచి పోయాయి. రూ.2500 కోట్లు రావాల్సి ఉంది. కొత్తప్రభుత్వం రూ.160 కోట్లు ఇచ్చింది. ఆస్ప త్రుల రోజువారీ ఖర్చులకూ డబ్బులు లేవు. అందుకే సేవలు కొనసాగించలేం' అని ప్రభుత్వానికి లేఖ రాసింది.



తెలంగాణ ముఖ్యమంత్రి పదవిని అధిష్టించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అమెరికా పర్యటనలో కలిసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన కృష్ణ

## రైల్వే మంత్రికి దృష్టికి మచిలీపట్నం-రేపల్లె లైన్ సమస్య

- తీరనున్న బందరు వాసుల చిరకాల కోరిక
- వెల్లడించిన మంత్రి కొల్లు రవీంద్ర

న్యూఢిల్లీ,మహానాడు:

బందరు ప్రజల దశాబ్దాల కోరిక మచిలీపట్నం – రేపల్లె మధ్య 45 కిలోమీటర్ల రైల్వే లైన్‌ను పూర్తి చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రిని కలిసి రైల్వే లైన్ ఏర్పాటు విషయమై వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని, ప్రస్తుతం ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు... అందు లోనూ దశాబ్దాల ఈ ప్రాంత వాసుల కోరికైన రైల్వే లైను కోసం అధిక శ్రద్ధ పెట్టారు... మచిలీపట్నం దశాబ్దాల క్రితమే అంతర్జాతీయ వాణిజ్య వ్యాపార రంగాల్లో కీలకంగా వ్యవహరించిందని రైల్వే మంత్రికి వివరించారు.

ఈ మార్గం పూర్తైతే.. చెన్నై – కోల్‌కతా మార్గంలో చాలా వరకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని, దూరం కూడా 100 కిలోమీటర్లకు పైగా తగ్గుతుందన్నారు. ప్రత్యేకంగా సరుకు రవాణా రైళ్లను విజయవాడ వైపు కాకుండా మచిలీపట్నం వైపుగా మళ్లించడం ద్వారా విజయవాడ రైల్వే స్టేషన్ రద్దీ కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తైతే



పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ఒంగోలు జిల్లాల పరిధిలోని ప్రజలకు ప్రయాణం సులువుగా మారుతుంది. మచిలీపట్నంలో పోర్టు నిర్మాణ పనుల్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ రైలు మార్గం అందుబాటులోకి వస్తే ఎగుమతుల ద్వారా ఆదాయం కూడా ఆశించిన మేర లభిస్తుంది. ప్రత్యేకంగా మత్స్య ఎగుమతులు ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయి. మరోవైపు.. అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దబడుతున్న అమరావతి కూడా సమీపంలోనే ఉండడం వలన అంతర్జాతీయ ఎగుమతులు, దిగుమతులు ఎక్కువగా జరగనున్నాయి. ఇటు తెలంగాణ రాష్ట్రానికి సమీపంలో ఉండే పోర్టు కావడంతో ఈ రైల్వే లైనుకు ప్రాధాన్యం సంతరిస్తుంది. టూరిజం కూడా పెరిగే అవకాశాలున్నాయి. మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైన్ ఏర్పాటు ద్వారా ఉన్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరినట్టు మంత్రి రవీంద్ర తెలిపారు.

మచిలీపట్నం–రేపల్లె రైల్వే లైన్ ఏర్పాటుకు ఉన్న ప్రాముఖ్యత అర్థమైందని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. తీర ప్రాంతంలో రైల్వే లైన్ ఏర్పాటు ద్వారా ఉన్న ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని, తొలి దశలో మచిలీపట్నం – రేపల్లె లైన్ పూర్తి చేసి, మలి దశలో నర్సాపురానికి అనుసంధానించే ప్రణాళిక కూడా ఉందని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. ఈ మార్గం పూర్తి చేయడం ద్వారా తీర ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ఎక్కువగా అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రికి వివరించినట్టు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## ప్రజా భాగస్వామ్యంతోనే సమ్మిళత భారత్

- డొక్కా మాణిక్య వరప్రసాద్

గుంటూరు, మహానాడు:

భారతదేశంలో కుల, మత, వర్గ ప్రాంతాలకతీతంగా ప్రజా సమూహాలన్నింటిని భాగస్వామ్యులను చేసి నిర్మాణాత్మక కృషి చేస్తేనే సమ్మిళత భారత్ వికసిస్తుందని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో బుధవారం స్వతంత్ర భారత్ ప్రగతి – అవరోధాలు అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడారు.

స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ నిర్దిష్ట కార్యాచరణతో సామాజిక సమూహాలన్నింటిని ఐక్యపరిచి భారత జాతి నిర్మాణానికి కృషి చేస్తూ స్వాతంత్రాన్ని సాధించగలిగేనన్నారు. జవహల్ లాల్ నెహ్రూ మొదటి ప్రధానిగా మిశ్రమ ఆర్థిక వ్యవస్థను రూపొందించి, ప్రభుత్వ సంస్థల బలోపేతానికి కృషిచేసి, ఆర్థిక పునాదులు వేసారన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత జాతి ఆత్మగా రాజ్యాంగాన్ని రూపొందించి దేశ సమగ్రతను, సాధికారతను సాధించారన్నారు.

దేశ పురోగమనానికి హేతుబద్ధ ఆలోచనలు, బావ ప్రకటన స్వేచ్ఛ అవసరమన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి పునాదులపైనే దేశ ప్రగతి, పారిశ్రామిక ప్రగతి ఉంటుందన్నారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ స్వతంత్ర అనంతరం భారత్ అనేక రంగాలలో అభివృద్ధి చెందినా ప్రపంచంలో ప్రతి ముగ్గురి నిరక్షరాస్యులలో, పేదలలో, నిరుద్యోగులలో ఒకరు భారతీయుడుగా ఉండటం దురదృష్టకరమన్నారు.

ప్రపంచ ఆకలి సూచికలో 94వ స్థానంలో, ఆరోగ్య వ్యయంలో 141 వ స్థానంలో, పత్రికా స్వేచ్ఛ లో 159 వ స్థానంలో, తలసరి ఆదాయంలో 125వ స్థానంలో, అవినీతిలో 93వ స్థానంలో, ప్రజాస్వామ్య స్వేచ్ఛలో



125వ స్థానంలో ఇండియా ఉందన్నారు. 1990లో చైనా, ఇండియా ఒకే విధంగా ఉన్నా నేడు చైనా 18 ట్రిలియన్ డాలర్ల స్థూల జాతీయ ఉత్పత్తికి చేరితే ఇండియా నాలుగు ట్రిలియన్ డాలర్లకే పరిమితమైందన్నారు.

అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ ఆధునిక కాలంలో అభివృద్ధి చెందిన దేశాలన్నీ శాస్త్రీయ దృక్పథంతో ముందుకు పయనిస్తుంటే మన పాలకులు మధ్య యుగాల ఆలోచనలతో సమాజాన్ని తిరోగమన దిశగా పయనింప చేస్తున్నారన్నారు. ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్ ప్రసంగిస్తూ విద్య పై స్థూల జాతీయ ఉత్పత్తిలో ఆరు శాతం ఉండాలని ఐక్యరాజ్యసమితి పేర్కొన్నా మన పాలకులు మూడు శాతం లోపే కేటాయించడం వలన విద్యరంగం అట్టడుగున ఉందన్నారు. విద్య శాస్త్రీయ పరిశోధనలను పెంపొందించేదిగా ఉంటేనే విప్లవాత్మక మార్పులు సాధ్యమౌతాయన్నారు.

ప్రముఖ ఆర్థికవేత్త హిందూ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్బరాజు రాజశేఖర్ ప్రసంగిస్తూ ఇండియాలో 1951 నుండి పంచవర్ష ప్రణాళికలను అమలు చేస్తూ వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాలలో అభివృద్ధిని సాధించిందన్నారు. ప్రముఖ న్యాయవాది నర్రా శ్రీనివాసరావు ప్రసంగిస్తూ న్యాయస్థానాలలో 30 శాతం జడ్జీల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

సుప్రీం, హైకోర్టులలో న్యాయమూర్తులు కు పదవీ విరమణ తర్వాత రాజకీయ పోస్టులు ఇవ్వడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పి. శేషుబాబు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ కుమార్, మాజీ ఎమ్మెల్యే లింగం శెట్టి ఈశ్వరరావు, జాతీయ పంచాయతీ పరిషత్ ఉపాధ్యక్షుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, మానవత నేతలు సాయిరాం, శివాజీ, సాంబ శివరావు, తదితరులు ప్రసంగించారు.

## హత్యలతో అల్లకల్లోలం సృష్టించేందుకు జగన్ కుట్ర!

- 11 సీట్లకు పరిమితమైనా తత్వం బోధ పడలేదు
- మళ్లీ అధికారం కోసం కుతంత్రాలు
- ఆ కుట్రలో భాగమే.. పత్తికొండలో టీడీపీ నేత దారుణ హత్య
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపణ

మంగళగిరి, మహానాడు:

జనాలను చంపి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని గోల పెట్టాలని జగన్ రెడ్డి కుట్ర పన్నుతున్నట్టు జనం కోడై కూస్తోన్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్య అన్నారు. బుధవారం మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి పెద్ద గోబెల్స్ రెడ్డి అని.. 11 సీట్లకు పరిమితమైనా జగన్ కు ఇంకా ప్రజాభిప్రాయం బోధ పడలేదన్నారు. ఎస్కోబార్ కు జగన్ రెడ్డికి పెద్ద తేడాలేదన్నారు.. అధికారం కోసం జగన్ రెడ్డి కుతంత్రాలు దుర్మార్గపు దుష్ట ఆలోచనలు చేస్తున్నాడన్నారు. ఇంకా.. ఆయన మాట్లాడుతూ.. పోయిన అధికారాన్ని ఎలాగైనా తిరిగి పొందాలని తపన పడుతున్నారు.

ప్రజలు జగన్ ను ఛీ కొట్టి.. చంద్రబాబును జై కొట్టారని ఇంకా అతనికి తెలియక పోగా.. కొత్త కుట్రకు తెరలేపారు... ఆ కుట్రను అమలు చేయడానికి కోట్ల రూపాయాలు ఖర్చుచేయానికి సిద్ధంగా ఉన్నారు. ఆ కుట్రలో భాగమే.. పత్తికొండలో శ్రీనివాసులు అనే టీడీపీ నాయకున్ని దారుణంగా హత్య చేయించడం.



రాష్ట్రంలో కొన్ని హత్యలు చేయించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని చెప్పాలనదే జగన్ ప్రణాళిక అని జగనం చర్చించుకొంటున్నారు. జగన్ కు తెలిసే బహిర్భూమికి వెళ్లిన శ్రీనివాసులను కారం కొట్టి దారుణంగా కత్తులతో చంపారు.

కుట్రలతో జనాలను చంపి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని చెప్పడానికి జగన్ యత్నిస్తున్నాడు. ఢిల్లీ వెళ్లి గగ్గోలు పెట్టిన జగన్ అక్కడ చనిపోయిన 33 మంది పేర్లు చెప్పమని అడిగితే దొంగకు తేలు కుట్టినట్టు కిమ్మనకుండా ఉన్నాడు. జగన్ రెడ్డికి ధైర్యం ఉంటే 33 మంది పేర్లను ఇప్పుడే చెప్పాలని సవాల్ విసురుతున్న. రాయదుర్గంలో ఆదెప్పను చంపింది వైసీపీ నేతలే కదా..? ఆళ్లగడ్డలో శ్రీదేవి, తాడిపత్రిలో లాల్ బాషా, పత్తికొండలో గోపినాథ్ చౌదరి, దుగ్గిరాలలో కాశీం నేడు మళ్ళీ పత్తికొండలో శ్రీనివాస్ ఏడుగురు టీడీపీ కార్యకర్తలను వైసీపీ నేతలు పక్కా ప్రణాళికతో హతమర్చింది నిజం కాదా జగన్? జగన్ రెడ్డి 174 నియోజకవర్గాలకు డబ్బులు పంపి అరాచకం సృష్టించి అమాయకులను చంపాలని ఆదేశాలు ఇచ్చని రాష్ట్ర ప్రజలంతా కోడై కూస్తోన్నారు.

ఇంటిలిజెన్స్ అలెర్ట్ అవ్వాలి... జగన్ రెడ్డి కుట్రను బహిర్గతం చేయాలి. ఇకపై రాష్ట్రంలో ఒక్క మర్డర్ కూడా జరగకుండా చూడాలి. లా అండ్ ఆర్డర్ ను ఎలా మెయిన్ టెయిన్ చేయాలో ... రాష్ట్రంలో శాంతి భద్రతలను ఎలా కాపాడాలో తెలిసిన సీనియర్ నాయకుడు చంద్రబాబు నాయుడు నేడు సీఎంగా ఉన్నారు. లోకల్ పోలీసులు కూడా అలర్ట్ గా ఉండి ఇటువంటి దుర్మార్గాలను అరికట్టాలి.

ఎస్కోబార్ కు జగన్ రెడ్డికి పెద్ద తేడాలేదు.. ఎస్కోబార్ కు జగన్ రెడ్డికి దగ్గర సంబంధాలు ఉన్నాయి. జగన్ ఇంటిపై నిఘా పెట్టాలి... జగన్ ఏం చేయబోతున్నాడో ఎవరెవర్ని కలవబోతున్నాడో అతని దుర్మార్గపు ఆలోచనలను ఎప్పటికప్పుడు కనిపెట్టాలి. దుర్మార్గపు సొమ్ము, దుర్మార్గపు ఆలోచనలతో ఉన్న నేతలపై నిఘా పెట్టి రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలి... పోలీసులు అలెర్ట్ గా ఉండాలి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 15, ఆగస్టు 2024

## కృషి, పట్టుదల, చిత్తశుద్ధి ఉంటే విజయం వరిస్తుంది

**- రాజేంద్రప్రసాద్**

**ముంబయి,మహానాడు:**
కృషి, పట్టుదల, చేసే పనిలో చిత్తశుద్ధి ఉంటే ఎవరికైనా విజయం వరిస్తుందని పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు వై.వి.బి రాజేంద్రప్రసాద్ అన్నారు. ముంబయి అంబ నేరనాథ్ ప్రాంతంలో బి.ఎం.ఎక్స్ సినీ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్‌ను ఆయన బుధ వారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడారు. చిత్తూరు జిల్లా శ్రీ బొమ్మరాజపురం గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర




నేత మణిరాజు ఇతర రాష్ట్రాల్లో అది కూడా ముంబయి మహా నగరంలో వ్యాపారాన్ని విస్తరింప చేయడం అభినందనీ యమని అన్నారు.
శ్రమ, చిత్తశుద్ధి, క్రమశిక్షణలతోనే ఎటువంటి ఎదుగుదలైన సాధ్యమ వుతుందని, అందుకు ఉదాహరణ సర్పంచ్ మణి రాజు అని పేర్కొ న్నారు. భవిష్యత్తులో సర్పంచ్ మణి రాజు మరింత ఉన్నత స్థితికి ఎద గాలని రాజేంద్రప్రసాద్ ఆకాంక్షించారు.



## జెండా ఎగరవేసి దేశ సమగ్రతను చాటాలి

**పల్నాడు జిల్లా,మహానాడు:**
హర్ ఘర్ తరంగా 3.0లో భాగంగా ప్రతీ పౌరుడు తమ ఇంటి వద్ద జాతీయ జెండా ఎగరవేసి దేశ సమగ్రతను చాటాలని పల్నాడు జిల్లా, పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్ అధికారులు భాష్యం ప్రవీణ్ కి జాతీయ జెండాని బహూకరించారు.

## ఐపీఎస్ ఆకే రవికృష్ణకు పోస్టింగ్

**- అనంతపురం జేసీగా డి.హరితకు ఇచ్చిన పోస్టింగ్ వెనక్కి**

**అమరావతి, మహానాడు:**
సీనియర్ ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. కేంద్ర డిప్యుటేషన్ నుంచి ఏపీకి తిరిగొచ్చిన ఆయనకు నూతన బాధ్యతలు అప్పగించింది. పోలీస్ ఆర్గనైజేషన్ ఐజీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ బాధ్యతలు చేపట్టాల్సిందిగా ఆదేశాలిచ్చింది. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు వీలుగా ఏపీలో యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ పనిచేస్తోంది.
అనంతపురం జేసీగా డి.హరితకు ఇచ్చిన పోస్టింగ్‌ను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆమెను ఆదేశించింది. ఆమెకు పోస్టింగ్ ఇస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది.

## ఇళ్ళల్లో జాతీయ జెండాను ప్రదర్శించాలి

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**జగ్గయ్యపేట, మహానాడు:**
పౌరులు తమ ఇళ్ళల్లో జాతీయ జెండాను ప్రదర్శించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కోరారు. జగ్గయ్యపేటలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. దేశభక్తి భావాన్ని పెంపొందించడం, జాతీయ జెండా ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా




ఎమ్మెల్యే జాతీయ జెండాను చేత పట్టుకుని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నుండి ర్యాలీగా వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కీసర రాంబాబు, అన్నెపాగ ప్రపుల్ల శ్రీకాంత్, కల్లూరి శ్రీవాణి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరావు, ఎమ్మార్వో నాగరాజు, ఆర్ఐ ఆనంద్, అధికారులు వివిధ పాఠశాలల సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మళ్లీ చంద్రన్న కానుకలు?

**అమరావతి, మహానాడు:**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు తిరిగి చంద్రన్న కానుకలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫాలను లబ్ధిదారులందరికీ ఉచితంగా




ఇస్తారు. ఇందుకు ఏటా రూ.538 కోట్లు ఖర్చు కానుంది. ఐదేళ్లకు ప్రభుత్వంపై రూ.2,690 కోట్ల అదనపు భారం పడనుంది. చంద్రన్న సంక్రాంతి కానుక కింద గోధుమపిండి, శనగపప్పు, బెల్లం, కందిపప్పు, పామాయిల్, నెయ్యి అందజేస్తారు.

## ఎన్టీపీసీతో ఏపీ కీలక ఒప్పందం

**- ప్రభుత్వ కార్యాలయాలపై 300మెగావాట్ల సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు**

**అమరావతి,మహానాడు:**
ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలపై 300మెగావాట్ల సౌర విద్యుత్



ఫలకాల ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఒప్పందం కుదుర్చుకుంది.
ఈ మేరకు ఎన్టీపీసీ- ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(ఏపీ నెడ్ క్యాప్) మధ్య ఒప్పందం జరిగినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్(ట్విటర్) వేదికగా ప్రకటించారు.
ఒప్పందంలో భాగంగా 2025నాటికి ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలపై సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం ఫలకాలను అమర్చనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి చేయటంతోపాటు, 25ఏళ్లపాటు కర్బన ఉద్గారాలు తగ్గించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ప్రతి యేటా 3.41లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున 25ఏళ్లలో 85.25లక్షల మెట్రిక్ టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గించవచ్చని సీఎం తెలిపారు.
అలాగే 300 మెగావాట్ల విద్యుత్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు ద్వారా ఏటా రూ.118.27కోట్లు, 25 ఏళ్లపాటు సుమారు రూ.2,957కోట్ల మేర ఆదా అవుతుందని ఆయన వెల్లడించారు. దీని ద్వారా ఏపీ ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.




## ఈడీ చీఫ్‌గా రాహుల్ నవీన్

**(శివ శంకర్ చలువాది)**

**అమరావతి, మహానాడు:**
ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) డైరెక్టర్‌గా రాహుల్ నవీన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆయన 1993 బ్యాచ్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారి. 2023 సెప్టెంబర్ 15 నుంచి ఈడీలోనే తాత్కాలిక డైరెక్టర్‌గా ఆయన సేవలందిస్తున్నారు. రాహుల్ నవీన్‌కు ఈడీలో మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. ఆయన ఆధ్వర్యంలో పెద్ద కేసులు విచారణ జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయనకు ఈడీ చీఫ్‌గా ప్రధాని మోడీ నేతృత్వంలోని కమిటీ ప్రమోషన్ ఇచ్చింది.

## బాబాయ్‌ను లేపేసింది ఎవరో చెప్పే దమ్ముందా జగన్?

**- మంత్రి లోకేష్**

**అమరావతి, మహానాడు:**
ఫేకు జగన్.. నాది రెడ్ బుక్ మాత్రమే కాదు ఓపెన్ బుక్ కూడా! నీలా నాకు క్విడ్ ప్రో కో, మనీ లాండరింగ్ వ్యవహారాలు, సీబీఐ కేసులు లేవు. విదేశాలకు వెళ్లాలంటే నీలా కోర్టు అనుమతులు తీసుకోవాల్సిన అవసరం నాకు లేదు. బాధ్యత గల రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతితోనే విదేశాలు వెళ్ళాను. జనాలు కొట్టిన స్లిప్పర్ షాట్ నుండి కోలుకోవడానికి కొంత టైం పడుతుంది చిల్ బ్రో! సరే కానీ బాబాయ్ ను లేపేసింది ఎవరో చెప్పే దమ్ముందా జగన్?





## దేశ వ్యాప్తంగా 1037 మందికి గ్యాలంట్రీ అవార్డులు

**న్యూఢిల్లీ,మహానాడు:**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాలను కేంద్ర హోంశాఖ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1037 మందికి గ్యాలంట్రీ/సర్వీసు పతకాలను అందజేయనుంది. ఈ మేరకు అవార్డుల జాబితాను విడుదల చేసింది. ఇక గ్యాలంట్రీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు మెడల్స్, తెలంగాణకు 7 మెడల్స్ దక్కాయి. ఎంఎస్ఎం విభాగంలో ఏపీకి 19, తెలంగాణకు 11 మెడల్స్ వచ్చాయి.



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఐడిపిఎల్ చౌరస్తాలో బిజెవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీని జండా ఊపి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్న ఈటల రాజేందర్.



భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకత్వం హర్ ఘర్ తిరంగా పిలుపు మేరకు విజయవాడలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి స్వగృహంలో జాతీయ జెండాను కడుతున్న దృశ్యం



## ఫైబర్ నెట్‌లో అవినీతి తవ్వి తీయండి

ఫైబర్నెట్‌లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ని కోరుతూ జరిగిన అక్రమాలకు సంబంధించిన పలు ఆధారాలు అందజేసిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 15, ఆగస్టు 2024



# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

- రూ. 36 వేల కోట్ల రికార్డు
- అమెరికాలో రూ.31502 కోట్లు
- దక్షిణ కొరియాలో రూ.4500 కోట్లు
- 25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు
- విజయవంతమైన సీఎం విదేశీ పర్యటన
- ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా ప్రణాళికలు

**హైదరాబాద్, మహానాడు:**
ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటన విజయవంతమైంది. పెట్టుబడుల లక్ష్య సాధనలో సరికొత్త రికార్డు నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణకు భారీగా పెట్టుబడులు వెల్లువెత్తాయి. అమెరికా పర్యటనలో రూ.31502 కోట్ల పెట్టుబడులు రాగా.. చివరి రెండు రోజుల దక్షిణ కొరియా పర్యటనలోనూ అదే స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచస్థాయి కంపెనీలు ముందుకు వచ్చాయి. రూ.4500 కోట్ల పెట్టుబడులకు అక్కడి కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. దీంతో అమెరికా, దక్షిణ కొరియా పర్యటనతో మొత్తం రూ.36 వేల కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. మొత్తం 25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఆయా రంగాల్లో కొత్త సంస్థలు, కొత్త పరిశ్రమలతో వేలాది కొత్త ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

ముఖ్యమంత్రి జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఆ సందర్భంగా చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులకు లైన్ కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. తాజాగా అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో మరో రూ.36 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. దీంతో ఎనిమిది నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ.76,232 కోట్ల మేర పెట్టుబడుల లక్ష్యాన్ని చేరుకోవటం సరికొత్త రికార్డు నమోదు చేసింది. దేశంలోనే పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

దక్షిణ కొరియాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం ప్రధానంగా ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఇంధన స్టోరేజీ, టెక్స్ టైల్ రంగాలపై దృష్టి సారించింది. వీటిలో ప్రపంచంలో దక్షిణ కొరియాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా పలు కంపెనీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు, సంప్రదింపులు జరిపారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించి, రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకోచ్చే కంపెనీలకు ప్రభుత్వం తగినంత సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. దీంతో అమెరికన్ కంపెనీల తరహాలోనే కొరియన్ కంపెనీల నుంచి భారీ స్పందన లభించింది.

హ్యుందాయ్ మోటార్స్ తెలంగాణలో మెగా ఆటోమోటివ్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. తమ కంపెనీ రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ను హైదరాబాద్లో ఏర్పాటు చేసి గ్లోబల్ హబ్‌గా ఎంచుకుంటామని ప్రకటించింది. కంపెనీ కొత్త టెస్టింగ్ వాహనాలను తయారు చేసే సదుపాయం తెలంగాణలో అందుబాటులో ఉంటుందని అన్నారు.

వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో వస్త్ర తయారీ పరిశ్రమలు నెలకొల్పుతున్న యంగ్‌వన్ కంపెనీ హైదరాబాద్‌లో ఫ్యాషన్ సిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అందుకు అవసరమయ్యే 10 ఎకరాల స్థలాన్ని ఎయిర్పోర్ట్ కు సమీపంలో కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున సమ్మతించే లేఖను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి యంగ్‌వన్ చైర్మన్‌కు అందించారు..

కాస్మెటిక్ ఇండస్ట్రీలో దక్షిణ కొరియా ప్రత్యేక స్థానముంది. ఆ రంగంలో పేరొందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో



ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాస్మెటిక్స్ తయారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు పరస్పర సహకారం కోరారు. తెలంగాణలో వీటి తయారీకి ఉన్న అవకాశాలు, సాధ్యాసాధ్యాలు అన్వేషించాలని కొరియన్ బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్ (కోబిటా)తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది.

ఇదే సందర్భంగా మరో మూడు కొరియన్ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ప్రణాళికలను ప్రకటించాయి. డాంగ్‌బాంగ్ ఫార్మా కంపెనీ రూ. 200 కోట్ల పెట్టుబడితో ఏపీఐ తయారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. జేఐ టెక్ కంపెనీ ఎల్ఈడీ మెటీరియల్ తయారీ ప్లాంట్ తో పాటు రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ కేంద్రం ఏర్పాటుకు ముందు కొచ్చింది. రూ. 100 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. చావి కంపెనీ హైదరాబాద్‌లో ఈవీ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాని తయారు చేయనున్నట్టు ప్రకటించింది.

ఎల్ ఎస్ గ్రూప్, పోస్కో, ఎల్జీ, శామ్సంగ్ సీ అండ్ టీ, శామ్సంగ్ హెల్త్ కేర్, క్రాఫ్టన్, యూయూ ఫార్మా, జీఎస్ కాల్టెక్స్ కంపెనీల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణలో తమ పెట్టుబడులకు అనువైన గమ్య స్థానంగా ఎంచుకోవాలని ఆహ్వానించారు. పర్యటనలో భాగంగా కొరియాలోని చెంగియాచియోన్ స్ట్రీమ్ రీడెవలప్‌మెంట్, హాన్ రివర్‌ఫ్రంట్ బ్యూటిఫికేషన్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి బృందం సందర్శించింది. అక్కడ అనుసరించిన కొన్ని అద్భుతమైన నమూనాలను ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ ప్రాజెక్టుకు వాటిని పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆ ప్రాజెక్టుల అభివృద్ధికి అనుసరించిన విధానాలు, వాటిని నిర్వహిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీని ముఖ్యమంత్రి సందర్శించారు.

ఇటీవలి ఒలింపిక్స్ విజేతలెందరినో ఈ యూనివర్సిటీ తీర్చిదిద్దింది. మన రాష్ట్రంలోనూ అదే తరహాలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారు.

# "పాలకులపై మంచి పెర్సెప్షన్"కే ఓట్లు! ప్రచారాలకు కాదు!!



**భోగాది వేంకట రాయుడు**

ఎన్నికలు వచ్చాయంటే చాలు... నాయకులు ఎక్కడలేని వినయం ఒలకబోస్తుంటారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవ డానికి చిరునవ్వులు చిందిస్తూ, వాళ్ళ గుడిసెల్లోకి సైతం దూరుతుంటారు. వాళ్లిళ్ళల్లో చంటి పిల్లలుంటే, స్నానాలు చేయిస్తారు . వంటింట్లో చేరి దోసెలు వేస్తుంటారు. 'అక్కా.... బావా...' అంటూ అంతులేని ప్రేమానురాగాలు కురిపిస్తుంటారు. ఈ నడమంత్రపు నటనల వల్ల ఓటర్లు కరుణిస్తారా? ఓట్లు వేస్తారా? తటస్థులు అని భావించేవారు ఎవరికి ఓటు వేస్తారు? సంక్షేమ పథకాలు భారీగా అమలు చేసిన వారికా..? లేక, భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన వారికా? లేక, తాము బ్రహ్మాండంగా పనిచేస్తున్నా మంటూ, ప్రొజెక్ట్ చేసుకునేందుకు అదే పనిగా తాపత్రయ పడుతూ... ప్రచారాలలో మునిగి తేలేవారికా?

ఈ టక్కు టమార విద్యలేవీ ఓటర్ల ముందు పనిచేయవని చెప్పడానికి...,మనముందు రెండు సజీవ తార్కాణాలు ఉన్నాయి.

ఒకటి - 2014 ఎన్నికల ఫలితం . రెండవది - 2019 ఎన్నికల ఫలితం.

ఇప్పటి 2024 ఎన్నికల ఫలితాన్ని కూడా మరో ఉదాహరణ గా తీసుకోవచ్చు.

2014 లో ఏపీ ని విడగొట్టి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలుగు వారిని బయటకు పొమ్మన్నారు. ఇంత అన్యాయానికి లోనైన తెలుగు రాష్ట్రాన్ని పునర్నిర్మించ డానికి పాలనలో అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే బాగుంటుందనే భావం పెద్దఎత్తున వ్యక్తమైంది.

ఈ అభిప్రాయం పేరే...' పెర్సెప్షన్ '.

దీనికి అదనం గా, టీడీపీ కి అనుకూలంగా పవన్ కళ్యాణ్ చేసిన సుడిగాలి పర్యటనలు, బీజేపీ ఇచ్చిన మద్దతు కూడా ఈ 'పబ్లిక్ పెర్సెప్షన్ 'ను మరింత బలోపేతం చేశాయి. ఇలా నాలుగు పక్కలా ఎత్తి పట్టుకుంటేనే... చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో గెలిచి, రాష్ట్రంలో ప్రభుత్వ పాలక పగ్గాలు చేపట్టారు.

మరి, 2014లో అంతటి ప్రజాభిమానంతో అధికారం లోకి వచ్చిన చంద్రబాబునాయుడు, 2019లో ఓడిపోవడానికి ప్రధాన కారణం - 'పబ్లిక్ పెర్సెప్షన్'.

ఆయన వ్యవహార శైలి పట్ల అది వ్యతిరేకంగా ఉండడమే కారణం. అది ఎందుకు అంత వ్యతిరేకంగా ఉన్నదో.... ఆయనకూ తెలియకుండా ఉండదు.

అంతే తప్ప, సంక్షేమ పథకాలు అమలు చేయలేదనో, అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టలేదనో కాదు.

అలాగే, 2019 లో 151 సీట్ల తో అధికారం చేపట్టిన వై ఎస్ జగన్మోహనరెడ్డిబీ తనకు అనుకూలమైన 'పబ్లిక్ పెర్సెప్షన్' లేని కారణంగానే మొన్నటి 2024 ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమై పోయారు. ఏదో ఒక పథకం వంకతో ఓటర్లకు నాలుగు చిల్లర డబ్బులు విదిలిస్తే, వారంతా ఆటోమాటిక్ గా తనకు ఓట్లు వేసేస్తారని జగన్ భావించారు. కానీ, " మీ పాలన పై సదభిప్రాయం కూడా మాకు ముఖ్యమే " అని ఓటర్లు ఆయనకు తేల్చి చెప్పారు. ఫలితంగా, సుజనా చౌదరి చెప్పినట్టు, జగన్... " వన్ టైమ్ వండర్"గా మిగిలిపోయారు.

ఆయన్ను దింపి, చంద్రబాబుకు ఓటర్లు మళ్ళీ పాలనా పగ్గాలు అప్పగించారు.

సంక్షేమ పథకాలు అమలు చేయడానికి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి, 'పబ్లిక్ పెర్సెప్షన్' కు సంబంధం లేదనే విషయం పాలక స్థాయి లో ఉన్న నేతలు గమనించాలి.

నిజానికి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టక పోయినప్పటికీ, లేదా - అభివృద్ధి కార్యక్రమాల సమాచారం తో రాష్ట్రాన్ని ఊర్రూతలూగించక పోయినప్పటికీ "పబ్లిక్ పెర్సెప్షన్ " కు వచ్చిన నష్టం ఏమీ లేదు.

కానీ, పాలకుల " ఇంటెలెక్చ్యువల్ ఆనెస్టీ", వ్యవహార శైలి లో నిజాయతీ మాత్రం ప్రజల భావన ను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. వారి మాటలు, చేతలు, వ్యవహార శైలి, నడక, చూపు..... ఇలా, పాలకులకు సంబంధించిన ప్రతి ఒక్క చిన్న, పెద్ద విషయమూ ప్రజల మనోభావాలను, అభిప్రాయాలను.... అనుకూలంగానో, వ్యతిరేకంగానో తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అయితే, దానిని వారు రోజువారీ చెప్పరు. అందుకని, పాలకులూ గమనించరు. గుంభనంగా ఉంటూనే ప్రతి ఒక్క విషయాన్ని ఓటర్లు మనసుకు ఎక్కించుకుంటారు. తమ అభిప్రాయాన్ని నోటితో చెప్పరు. పోలింగ్ బూత్‌లో.... చేతితో చెబుతారు.








అందుకే, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వ్యవహార శైలిపై 2019 లో ఓటర్లు తమ అభిప్రాయం ఆవిధంగా చెబితే, 2024 ఎన్నికల్లో జగన్ వ్యవహార శైలిపై ఓటర్లు తమ అభిప్రాయాన్ని ఈ విధంగా తేల్చి మరీ చెప్పారు.

ఇక, ఇప్పుడు చంద్రబాబు పాలన నాలుగో విడత ప్రారంభమైంది.

జగన్ పై తీవ్రాతి తీవ్రమైన వ్యతిరేకత తో ప్రజలు తనకు ఇచ్చిన అవకాశంగా దీనిని చంద్రబాబు నాయుడు పరిగణిస్తున్నారో, లేక.... తన గత పాలన నచ్చి, మెచ్చిన ప్రజలు ఇచ్చిన అవకాశంగా పరిగణిస్తున్నారో తెలియదు. అలాగే, మూడు పార్టీల భాగస్వామ్యం తో ఏర్పాటైన "కూటమి"కి తాను నాయకత్వం వహిస్తున్నాను తప్ప, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మిగిలిన రెండు పార్టీలు - జనసేన, బీజేపీ కూడా చేరాయి... అవి నిమిత్త మాత్రమే అని చంద్రబాబు భావిస్తున్నారేమో కూడా తెలియదు.

ఎందుకంటె - 2014 నుంచి 2019 మధ్యలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం నేతృత్వంలో " జన్మ భూమి " అనే కార్యక్రమాన్ని అమలు చేశారు. ఇదొక రాజ్యాంగేతర ఏర్పాటు. దీనివల్ల, తెలుగుదేశం ప్రభుత్వానికి ఎంత అపకీర్తి వచ్చిందో చెప్పలేము. ఈ కమిటీలు.... గ్రామాలలో "రాజ్యాంగేతరశక్తులు "గా తయారయ్యాయనే విమర్శలను ఎదుర్కొన్నాయి.

ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులు నిర్వహించాల్సిన విధులను, జన్మభూమి కమిటీల లోని ఒకరిద్దరు సభ్యులే నిర్వహించేవారన్న విమర్శలు కూడా వెల్లువెత్తాయి. ఫలితం గా 2019 లో టీడీపీ ఘోర పరాజయం లో ఈ జన్మభూమి కమిటీలు గణనీయమైన పాత్రనే పోషించాయి. టీడీపీ ప్రభుత్వం పై ప్రజలలో ఆగ్రహావేశాలు పెల్లుబుకడానికి ఈ జన్మభూమి కమిటీలు ఒక ముఖ్య కారణం.

ఇప్పుడు మళ్ళీ "జన్మ భూమి "కి పునఃప్రాణ ప్రతిష్ట పోశారు. దీనిని మళ్ళీ ఉనికి లోకి తీసుకు రావడం అంటే, " పబ్లిక్ పెర్సెప్షన్ " ను పరిగణలోకి తీసుకోకపోవడమే. వీటి ఏర్పాటు వల్ల,ప్రభుత్వం పై ప్రజలలో వ్యతిరేకత ఏర్పడడానికి ఎంతో కాలం పట్టకపోవచ్చు.

ఇది టీడీపీ ఆలోచనో, కూటమి ఆలోచనో చెప్పలేదు. తెలుగుదేశం కార్యకర్తలను దొడ్డిదారిన ప్రభుత్వ నిర్వహణ లోనికి జొప్పించే ఈ జన్మభూమి కమిటీ సభ్యులలో నోరున్న వారు.... ప్రతి ప్రభుత్వ శాఖ పనిలోనూ వేలు పెడతారు. అందినంత "సేవ" చేస్తారు. గతం లో చేశారు. ఈ "సేవ "లో జనసేన, బీజేపీ వారికీ " వాటా " పెడితే పెట్టవచ్చు.

జగన్ నేతృత్వంలోని ప్రభుత్వంలో జరిగిన నేరాలు, ఘోరాలు చూసి విసుగెత్తిన ప్రజలు, అప్పటి సకల నేరస్తులపై చంద్రబాబు మెరుపు వేగం తో చర్యలు తీసుకుని, వారిని జైళ్లకు పంపిస్తారని ఆశించారు. కానీ, జరుగుతున్నది చూస్తూ జనం తీవ్ర అసహనికి లోనవుతున్నారు. జగన్ పాలనలో సర్వ అక్రమాలకు పాల్పడిన వారు ఇప్పటికీ దర్జాగా సమాజంలో తిరగడాన్ని జనం జీర్ణించుకోలేక పోతున్నారు. చట్టంప్రకారం వెడదామని చంద్రబాబు అంటున్నారు. అయితే, ఆ చట్టం అనేది మెరుపు వేగంతో స్పందించాలనే ప్రజలు కోరుకుంటున్నారు.

జగన్‌గానీ, ఆయన మీడియాగానీ రేయింబవళ్ళు అసత్యాలు, ఆరోపణలతో ప్రభుత్వంపై, వ్యక్తిగత స్థాయిలో చంద్రబాబు వ్యక్తిత్వంపై చెలరేగిపోతుంటే తెలుగుదేశం వైపు నుంచి తగిన స్పందన లేకపోవడం పట్ల జనం ఆశ్చర్య పోతున్నారు.

గత పాలకుల చేతుల్లో అవమానాలు ఎదుర్కొంటూ.... తమ జీవితపు విలువైన కాలాన్ని కూడా కోల్పోయిన వారిని సైతం, తగిన రీతిలో గుర్తించడం పట్ల చంద్రబాబు నాయుడు ఆసక్తి చూపడం లేదన్న భావం పౌర సమాజం లో విస్తృతం గా వ్యాపించింది. ఈ భావన ఆయన ఇమేజ్ ను తీవ్రం గా దెబ్బ తీస్తున్నది. 18-20 ఏళ్ళవయస్సు లో పెళ్లి చేయాల్సిన అమ్మాయికి - 45...50 ఏళ్ళు వచ్చాక చేద్దాము లో అని అనుకుంటే ఎలా ఉంటుందో నామినేటెడ్ పదవులు నియామకం లో చేసే జాప్యం అలా ఉంటుంది.

గత పాలనలో జగన్ పై ఢిల్లీ నుంచి వీరోచిత పోరాటం చేసిన రఘురామ కృష్ణంరాజును తగిన విధం గా గుర్తించక పోవడం అన్యాయమన్న భావన జనంలోకి వెళ్ళిపోయింది. రఘురామ కృష్ణంరాజు, ఐపీయస్‌లో చివరి అయిదు సంవత్సరాలు జగనార్పణం అయిపోతున్నదని తెలుస్తున్నప్పటికీ జగన్ పై అనితర పోరాటం చేసిన ఏ బీ వెంకటేశ్వర రావు, నిమ్మగడ్డ రమేష్, రిటైర్డ్ ఐఏఎస్ అయిన పీ వీ రమేష్ వంటి వారు చేసిన త్యాగాలు .... జగన్ పై " పబ్లిక్ పెర్సెప్షన్" అనేది వ్యతిరేకంగా ఏర్పడడంలో కీలకంగా వ్యవహరించాయి. చంద్రబాబు కృషికి వీరిపోరాటాలు అదనపు బలాన్ని సమకూర్చాయి.

ఆ విషయాన్ని చంద్రబాబు నాయుడు గమనం లోకి తీసుకోదలుచుకున్నారో ... లేదో తెలియదు. జగన్ పోకడలకు వ్యతిరేకంగా వందమంది పోరాడితే, వారి పోరాట ఫలితమే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడానికి తోడ్పడ్డాయి.

నామినేటెడ్ పదవుల భర్తీ పట్ల ఎక్కడా కదలిక కనపడడం లేదు. ఈ పదవుల నియామకం పట్ల ఆయనకు అంత ఆసక్తి లేదన్న ప్రచారం మెల్లగా ఊపందుకుంటున్న విషయం చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లిందో... లేదో తెలియదు.

జగన్ హయాం లో చక్రం తిప్పిన అధికారులలో కొందరికి ఇప్పుడూ మంచి మంచి పోస్టింగ్‌లు దొరుకుతున్నాయనే వార్తలు మీడియాలో చూస్తున్న జనం షాక్‌లకు గురవుతున్నారు. ఇవన్నీ, ఇప్పటి ప్రభుత్వ పాలకులపై ప్రతికూల పెర్సెప్షన్ ఏర్పడడానికి దోహదం చేస్తాయి.

చంద్రబాబు.... పాత చంద్రబాబే అన్న ప్రచారం జనం లోకి వెడితే తన ప్రతిష్టకు భంగం కలుగుతుందనే అభిప్రాయాన్ని ఆయన పరిగణన లోకి తీసుకోవాలి. ఆయన మాటలో, చేతలో, చూపులో, నడకలో, వ్యవహార శైలిలో, నిర్ణయంలో, ఆలోచనా రీతుల్లో .... జనానికి నిజాయతీ కనిపించాలి.

లేకపోతే, నష్టపోయేది ఆయన మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా. ఏక మొత్తంగా అధః పాతాళానికి దిగజారిపోతుంది. "ప్రస్తుత" పరిస్థితుల్లో ఆయన నాయకత్వానికి ప్రత్యామ్నాయం లేదు. అందుకే, ప్రజల పట్ల ఆయన కనికరం చూపించాలి.

పాలనలో....మానసికమైన నిజాయతీ అణువణువునా ప్రజలకు కనిపించాలి. అప్పుడు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాల కంటే," పబ్లిక్ పెర్సెప్షన్"దే పైచేయి అవుతుంది.

ప్రజల్లో ఎప్పటికప్పుడు వ్యక్తమయ్యే ఈ పెర్సెప్షన్ ను ఒడిసి పట్టుకుని, ప్రభుత్వ పెద్దలకు నివేదించడానికి ప్రతేకంగా ఒక విభాగం ఉండాల్సిన అవసరం ఉంది.

ఇంటలిజెన్స్ విభాగం లో విడిగా ఉన్న "మీడియా ట్యాంక్ "నువినియోగించుకోవచ్చు. ఏ.బీ.వెంకటేశ్వరరావు ఇంటలిజెన్స్ విభాగాధిపతిగా ఉన్న సమయంలో దీనిని ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తం గా జరిగే వివిధ పరిణామాలను ఒక డీఎస్పీ పర్యవేక్షణలో ఈ విభాగం నిశితంగా గమని స్తుంటుంది. దీనిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

తమ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు నాయుడు పనిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అయితే.. తన ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలను మానసికంగా సన్నద్ధం చేసే పనిలో చంద్రబాబు ఉన్నారా అనే సందేహాలు మొదలయ్యాయి.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 15, ఆగస్టు 2024

# ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండా

- వాడవాడలా హర్ ఘర్ తిరంగా ర్యాలీలు
- స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం
- జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి
- పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మహానాడు:**
దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ పతాకను ఎగురవేయాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపు నిచ్చారు. హర్ ఘర్ తిరంగ' కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం వివిధ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, జాతీయ జెండా ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. ప్రజలలో చైతన్యాన్ని కలిగించేందుకు ఊరూ వాడా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహించుటలో వివిధ శాఖల అధికారులు కీలక భూమిక పోషించాలని కలెక్టర్ ఆదేశించారు.

గురువారం నాస్తి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించు కోవాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజల్లో దేశభక్తి పొందించే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జాతీయ జెండాతో ఉన్న సెల్ఫీ పొటోలను,వీడియోలను గ్రామ,వార్డు సచివాలయాల



సిబ్బంది ద్వారా https://hargartiranga.comలో అప్‌లోడ్ చేయాలని చదలవాడ నాగరాణి తెలిపారు.

## అదానీ విషయంలో రాహుల్ కరెక్టా..

# రేవంత్ కరెక్టా.. కాంగ్రెస్ చెప్పాలి

- అదానీతో పోరాటానికి రాహుల్ ఓవైపు పిలుపు నిస్తాడు.. రేవంత్ అదానీ తో దోస్తీ చేస్తాడు
- సీఎంఓ వెల్లడించిన వివరాల్లో 31 వేల 500 కోట్ల రూపాయల లెక్క తేలడం లేదు
- పదిరోజుల ముందు ఆయన తమ్ముడు కంపెనీ ప్రారంభిస్తే దాంతో కూడా ఒప్పందం కుదుర్చుకుంటారా ?
- రేవంత్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్న వారిలో చంద్రబాబు దోస్తులు
- గోడీ ఫ్రాడ్ సంస్థగా తేలింది
- రేవంత్ కూడా రాజభోగాల కోసమే యూఎస్ వెళ్ళారా?
- కార్నింగ్, కీన్స్ సంస్థలు ఇప్పటికే తరలిపోయాయి.
- అమర రాజా బ్యాటరీ కూడా తరలిపోతోంది
- రేవంత్ టూర్ పై శ్వేత పత్రం ప్రకటించాలి
- బీఆర్ఎస్ నేత పుట్ట విష్ణువర్ధన్ రెడ్డి , బీ ఆర్ ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్, మహానాడు:**
సీఎం రేవంత్ రెడ్డి అమెరికా,దక్షిణ కొరియా పర్యటన ముగిసింది.

రేవంత్ రెడ్డి పర్యటనలో ఏదో సాధించినట్టు కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. కే టీ ఆర్ పర్యటనల సందర్భంగా రాష్ట్రానికి నాలుగు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులుగా వచ్చాయి ..లక్షల ఉద్యోగాలు వచ్చాయి. కే టీ ఆర్ పర్యటనలను మేమెప్పుడూ పబ్లిసిటీ కోసం వాడుకోలేదు.

రేవంత్ పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు ఉత్సవ విగ్రహంగా మారారు. రేవంత్ విదేశీ పర్యటనలో ఆయన పది సెకండ్లు కూడా మాట్లాడిన వీడియో లేదు. దావోస్ లో కూడా 34 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని రేవంత్ ప్రచారం చేసుకున్నారు. అందులో 12 వేల కోట్లు అదానీ కి సంబంధించినవే. అదానీ తో పోరాటానికి రాహుల్ ఓ వైపు పిలుపు నిస్తాడు. రేవంత్ అదానీ తో దోస్తీ చేస్తాడు. ఓల్డ్ సిటీ లో కరెంటు బిల్లుల వసూలు కోసం అదానీ సంస్థను వాడుకోవాలని రేవంత్ ఆలోచిస్తున్నాడు. అదానీ విషయంలో రాహుల్ కరెక్టా రేవంత్ కరెక్టా కాంగ్రెస్ చెప్పాలి.

గోడీ సంస్థ ఎనిమిది వేల కోట్లు పెట్టుబడులు పెడుతుందని దావోస్‌లో ప్రకటించారు. అది ఫ్రాడ్ సంస్థగా తేలింది. jsw, వెబ్ వర్క్స్ అనే కంపెనీలతో కేసీఆర్ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంటే, వాటినే మళ్ళీ రేవంత్ దావోస్‌లో మళ్ళీ కుదుర్చుకున్నాడు. సీఎం రేవంత్ దావోస్‌లో కుదుర్చుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చిందే లేదు. రేవంత్ యూఎస్, కొరియా పర్యటన కూడా దావోస్ తరహాలోనే అయ్యింది

సీఎం తాజా టూర్‌తో 31 వేల 500 కోట్ల రూపాయల




పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నారు. ఆ లెక్క మతలబు ఏమిటో చెప్పాలి. సీఎంఓ వెల్లడించిన వివరాల్లో కూడా 31 వేల 500 కోట్ల రూపాయల లెక్క తేలడం లేదు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామన్న సంస్థలతో కేసీఆర్ హయాంలోనే ఒప్పందాలు కుదిరాయి .రేవంత్ కొత్తగా తెచ్చిందేమి లేదు

వాల్ష్ కర్రా, స్వచ్ బయో సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వాటి బండారాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా బయట పెట్టింది. రేవంత్ అమెరికా వెళ్లే పది రోజుల ముందు ఆయన తమ్ముడు కంపెనీ ప్రారంభిస్తే దాంతో కూడా ఒప్పందం కుదుర్చుకుంటారా ? రేవంత్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్న వారిలో చంద్రబాబు దోస్తులు ఉన్నారు. మాకు అభ్యంతరం లేదు. అయితే వారి కంపెనీ ల విశ్వసనీయత పై సమాధానం చెప్పాలి. రేవంత్ విదేశీ పర్యటన ద్వారా ఏ ఏ రూపాల్లో ఎన్ని పెట్టుబడులు సమకూరాయో శ్వేత పత్రం ప్రకటించాలి

కాగ్నిజెంట్ సంస్థ రెండేళ్ల క్రితమే తమ క్యాంపస్ విస్తరణకు ప్లాన్ చేసింది. ఆ విషయాన్ని ఆ సంస్థే ట్వీట్ చేసింది. సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకూ కాగ్నిజెంట్‌లో ఆయన కార్యక్రమానికి సంబంధం లేదు. కాగ్నిజెంట్‌లో కార్యక్రమం పెట్టుకుని, యూ ఎస్ పర్యటన తోనే ఆ క్యాంపస్ విస్తరణ సాధ్యమైందని రేవంత్ బిల్డప్ ఇస్తున్నారు. గతంలో కేటీఆర్ విదేశీ పర్యటనలు చేస్తే రేవంత్ రాజభోగాలు అనుభవించేందుకే అని విమర్శించారు. దోచుకున్నది దాచుకోవడానికే అన్నారు.

**రేవంత్ కూడా రాజభోగాల కోసమే యూ ఎస్ వెళ్ళారా ?**

పాత గోడకు కొత్త సున్నం కొట్టినట్టు ఉంది గుంపు మేస్త్రీ తీరు. ప్రచారాన్ని తగ్గించి ప్రజా సమస్యల పై సీఎం దృష్టి పెడితే మంచిది. రేవంత్ సీఎం అయ్యాక పేరున్న బహుళ జాతి సంస్థలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయి. కార్నింగ్,కీన్స్ సంస్థలు ఇప్పటికే తరలిపోయాయి. అమర రాజా బ్యాటరీ కూడా తరలిపోతోంది.

రాష్ట్ర ప్రభుత్వ లోపాలను బయట పెడుతున్న బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలను కాంగ్రెస్ నేతలు, పోలీసులు బెదిరిస్తున్నారు. మాకు కేసులు కొత్త కాదు. కేసులకు భయపడం. తెలంగాణకు బీ ఆర్ ఎస్ యే శ్రీరామ రక్ష. రేవంత్ టూర్‌పై శ్వేత పత్రం ప్రకటించాలి.

# ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి

(మొదటిపేజీ తరువాయి..)

నిర్వహించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదే విధంగా ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, జాతీయ జెండా ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేసి వారిలో చైతన్యాన్ని కలిగించేందుకు ఊరూ వాడా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహించడంలో కలెక్టర్లు కీలక భూమిక పోషించాలని సిఎస్ ఆదేశించారు.

15వ తేదీన జరిగే స్వాతంత్ర్య దిన వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించాలని సిఎస్ కలక్టర్లను ఆదేశించారు. అలాగే వేడుకల్లోను,ఎట్ హోం కార్యక్రమంలోను ప్రజల్లో దేశభక్తి భావాలను పొందించే రీతిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అదే విధంగా జాతీయ జెండాతో ఉన్న సెల్ఫీ ఫొటోలను, వీడియోలను గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా https://hargartiranga.comలో అప్ లోడ్ చేయాలని చెప్పారు.

అనంతరం హర్ ఘర్ తిరంగా కాన్వాస్ పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంతకం చేశారు. ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి వినయ్ చంద్, వివిధ జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా గేటు పునరుద్ధరణ పనులు

**- మంత్రి పయ్యావుల కేశవ్**

**అనంతపురం, మహానాడు:**
తుంగభద్ర డ్యాం గేటు పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని బుధవారం ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం19 గేటు కొట్టుకొని పోయిన తర్వాత మంగళవారం నుండి పనులు వేగవంతం అయ్యాయన్నారు. ఈ గేటు ప్రత్యామ్నాయ పనులలో భాగంగా చిన్న చిన్న గేట్లను తయారు చేస్తున్నారని, ఇందుకు మూడు గేట్లను తయారు చేసేందుకు మూడు కంపెనీలను కోరడమైనదని, పనులను శరవేగంగా మూడు కంపెనీలు పూర్తి చేశాయని తెలిపారు. ఈరోజు సాయంత్రానికి లేదా రేపు ఉదయం కల్లా మొదటి గేటు డెలివరీ చేస్తారని, అయితే అంత లోపల చేయాల్సినటువంటి పనులన్నీ చేపడుతున్నారన్నారు. డ్యాం వద్ద దిగి పని చేసుకోవడానికి వీలుగా అక్కడ పారే నీటిలో కింద ఎటువంటి ఆధారం లేకుండా పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నందన్నారు.

ఈ పనులు చేయటానికి జిందాల్ కంపెనీ వారిని



ఆశ్రయించగా, వారి వద్ద నుంచి రెండు క్రేన్లను పంపుటకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఈ క్రేన్ల ద్వారా కిందకు దిగి, వెల్డింగ్ పనులు పూర్తి చేసేవిధంగా చూస్తున్నామని, భారతదేశంలోని మన ఇంజనీర్లు సాంకేతమైన చర్యని చేపడుతున్నారని, ఇది తుంగభద్ర బోర్డు, అధికారులు నిర్ణయమన్నారు. ఒకవైపు 30 వేల క్యూసెక్కుల నీరు పారుతున్న తరుణంలో ఎటువంటి ఆధారం లేకుండా నీటిపై పనులు పూర్తి చేస్తారన్నారు. ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్నటువంటి డెవలప్మెంట్ మీతో పంచుకోనున్నట్టు తెలిపారు.

# అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌కి లేదు

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం**

**అమరావతి, మహానాడు:**
వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలపై విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా ఆ పార్టీ నేతల తీరు మారలేదని అన్నారు. దళిత బిడ్డలకు న్యాయం చేయలేని జగన్ మోహన్ రెడ్డి అంబేద్కర్ పేరుతో కుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పేరుకు అంబేద్కర్ విగ్రహం పెట్టి... పెద్ద పెద్ద అక్షరాలతో తన పేరు రాయించుకుని తన ప్రచార పిచ్చిని చాటుకున్నట్టు తెలిపారు. అంబేద్కర్ పేరు కన్నా జగన్ పేరు పెద్దదిగా ఉండడం గమనించిన అంబేద్కర్ అభిమానులు జగన్ పేరు తొలగించి ఉండవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు. దాన్ని నేడు ఫేక్ జగన్ రెడ్డి ఫేక్ వార్తలు సృష్టించి టీడీపీ, ప్రభుత్వంపై బురద చల్లేందుకు యత్నిస్తున్నారని అన్నారు.

గతంలో చంద్రబాబు నాయుడు అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుకు హామీ ఇచ్చినా%ొ% జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత హడావిడిగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినట్టు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. మహనీయుడు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో కూడా జగన్ బ్యాచ్ అండ్ కో చేతి వాటం ప్రదర్శించినట్టు చెప్పారు. రూ. 177 కోట్ల బడ్జెట్ ను రూ. 404 కోట్లకు పెంచి రూ. 250 కోట్లకు పైగా కొట్టేసిన మాట నిజం కాదా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. జగన్ కు ఉన్న ప్రచార పిచ్చి కారణంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని రద్దు చేసి తన పేరు పెట్టి అంబేద్కర్ ను అవమానించిన వ్యక్తి జగన్ రెడ్డి.

జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా రాష్ట్రంలో సుమారు 6,035 మంది దళితులపై దాడులు జరిగాయి, 33



మంది దళితులు హత్యకు గురయ్యారు. ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం జగన్ హయంలో దళితులపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ 7 వ స్థానంలో నిలిచింది అంటే దళితులకు జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి ప్రాధాన్యత ఇచ్చారో అర్థం చేసుకోవచ్చు.

కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు దళిత బిడ్డ డాక్టర్ సుధాకర్ పై పిచ్చివాడనే ముద్రవేసి చంపించింది జగన్ ప్రభుత్వం. సాక్షాత్తు వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు, దళితుడు అయిన తన డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేస్తే ఎలాంటి చర్యలు చేపట్టలేదు జగన్ రెడ్డి. మద్యం రేట్ల పెంపు పై ప్రశ్నించినందుకు చిత్తూరు జిల్లా యువకుడు ప్రకాశ్ ను చంపేశారు. ఇలాంటి ఘోరాలు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి.. తెలుగుదేశం పార్టీ పై విష ప్రచారం చేయడం హాస్యాస్పదమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇంత మంది దళితులను పొట్టన పెట్టుకున్న జగన్ కు అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని పేర్కొన్నారు.

# సిగ్గులేని వైసీపీ నేతలు

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మండిపాటు**

**అమరావతి, మహానాడు:**
వైసీపీ నేతలు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ని ఎందుకు కలిశారు? చెప్పిన అబద్ధాలే పదేపదే చెప్పడానికి సిగ్గనిపించడం లేదా? అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ పేరు కంటే జగన్ పేరు పెద్దగా ఉండడంతో అంబేద్కర్ వాదులు దాన్ని జీర్ణించుకోలేక జగన్ పేరు తొలగించారు. అంబేద్కర్ విగ్రహంపై చిన్న గీత కూడా పడలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ నేతలు మాత్రం అంబేద్కర్ విగ్రహంపై దాడి జరిగినట్టుగా ఫేక్ ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ఫేక్ ప్రచారంతో ఢిల్లీ స్థాయిలో మరోసారి పరువు దిగజార్చుకున్నారు. విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి జగన్ తన పేరు పెట్టుకున్నప్పుడు, వైసీపీ ఎమ్మెల్సీ దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంని దారుణంగా హత్య చేసినపుడు వైసీపీ నేతలు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ని కలిసి ఉంటే దళిత జాతి హర్షించేది. వైసీపీ నీచ రాజకీయాలను దళిత సమాజం అసహ్యించుకుంటోంది.

వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులకు జరిగిన అన్యాయం



ద్రోహం గతంలో ఎన్నడూ జరగలేదు, ఎస్సీ కార్పొరేషన్ ని నిర్వీర్యం చేశారు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. దళితుల అసైన్డ్ భూములు లాక్కున్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలను నిర్వీర్యం చేశారు. చంద్రబాబు పాలనలోనే దళితుల అభివృద్ధి అని దళిత సమాజం గుర్తించే కూటమికి గొప్ప విజయం అందించారు. వైసిపి ఫేక్ ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. వైసిపి నేతలు ఇకనైనా నీచ రాజకీయాలు మానుకోవాలని మంత్రి హితవు పలికారు.

# 'వెలుగు'కు వెలుగునీయాలి

**సమీక్ష సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**విజయవాడ, మహానాడు:**
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ - వెలుగు కార్యకలాపాలను మెరుగుపరిచి అభివృద్ధి పథంలో పయనింపజేయాలని, అందుకు అవసరమైన తక్షణ చర్యలు చేపట్టాలని చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కేంద్ర కార్యాలయంలో అధికారులతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు.



స్వయం సహాయక సంఘాలను ప్రగతిశీలంగా పని చేసేందుకు తక్షణ చర్యలను చేపట్టి వినూత్నంగా ముందుకు సాగాలని, ప్రస్తుతం ఉన్న 51 వెలుగు మహిళా మార్టులు అత్యంత ప్రగతిశీలంగా వ్యాపారాభివృద్ధి కొనసాగించేందుకు అవసరమైన మేరకు పునరుత్తేజం చేయాలని, స్వయం సహాయక సంఘాలను చిన్న, సూక్ష్మ వ్యాపార సంస్థలు గాను, రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఉన్న మండల సమాఖ్యలను చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలుగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఈ సమావేశంలో సెర్ప్ సిఇఓ వీరపాండ్యన్, డైరెక్టర్లు, అదనపు డైరెక్టర్లు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 15, ఆగస్టు 2024

## అగ్రిగోల్డ్ భూములు అమ్మాడు కనుకే

# జోగి రమేష్ కుమారుడు అరెస్టు!

### - గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**మంగళగిరి, మహానాడు:**

వైసీపీలో అడుగడుగునా అవినీతిపరులే ఉన్నారని, తప్పు చేసి అడ్డంగా దొరికినా ప్రభుత్వంపై కావాలనే బురదజల్లే ప్రయత్నం జోగి రమేష్ చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మండిపడ్డారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గడిచిన 2 నెలల నుంచి ప్రజాక్షేమమే లక్ష్యంగా టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కూటమి నాయకులు పని చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో కక్ష్య సాధింపు చర్యలు ఉండవు, తప్పు చేసినట్టు రుజువు అయితే అరెస్టు తప్పదు.

గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో చట్టానికి అతీతంగా అందరూ ఇబ్బందులుకు గురయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్తు మాత్రమే కూటమి ప్రభుత్వానికి ముఖ్యం. అయితే వైసీపీ ప్రతి విషయాన్ని రాజకీయ రంగు పూలిమి లబ్ధిపొందాలనుకోవడం సిగ్గుచేటు. ఆధారాలు లేని వాటిని కూడా రాజకీయ ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రయత్నాలు చేయడం శోచనీయం. ఇందులో భాగంగా మంగళవారం మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్ అరెస్టు అయ్యారు. అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో జరిగిన అవకతవకలపై మాట్లాడకుండా రాజకీయ కక్ష్యలతోనే అరెస్టు చేశారని చెప్పడం వారి అవివేకానికి నిదర్శనం.

గతంలో సీఎం చంద్రబాబు ఇంటిపై దాడికి యత్నించేందుకే తన కుమారుడిని అరెస్టు చేశారని ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం హేయం. ఒక వేళ ప్రభుత్వం రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడితే వారు ఇలా బయటకు వచ్చి మాట్లాడే పరిస్థితి కూడా ఉండేది కాదు. జోగి రాజీవ్ అగ్రిగోల్డ్ భూములకు సంబంధించిన విషయంలోనే అరెస్టు అయ్యారు.

అగ్రిగోల్డ్ సంస్థ తమ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి, తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో అక్రమాలకు పాలవుతుందని ఫిర్యాదు వచ్చిన కారణంగా ఈ అరెస్టులు జరిగియి తప్ప ఇందులో ఎటువంటి రాజకీయ కక్షలు లేవు. విజయవాడలోని అంబాపురంలో ఈడీ అటాచ్ మెంట్ లో ఉన్న భూములను జోగి రమేష్ కుటుంబ సభ్యులు చట్ట వ్యతిరేకంగా కొనుగోలు చేసి విక్రయించారు.

ఈ కారణంగా కొనుగోలు చేసిన మాజీ మంత్రి జోగి రమేష్ ఎంతవరకు సబబు అని ఆలోచన చేయాలి. అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ బాధితులకు సమస్య పరిష్కరిస్తానని చెప్పి జగన్ రెడ్డి గాలికి వదిలేశారు. ఇదే సమస్యపై జగన్ రెడ్డి దృష్టి సారించి ఉంటే ఈ రోజు ఇంత వరకు వచ్చేది కాదు. ఉద్దేశపూర్వకంగానే అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించకుండా అగ్రిగోల్డ్ భూములను అక్రమించుకోవాలనే కుట్రను గత ప్రభుత్వం పన్నింది. అనవసరంగా ఈ కేసుకు కులం రంగు, రాజకీయ రంగు పులిమవద్దు అని సూచించారు.

పేదవాడి ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ ప్రథమ లక్ష్యం...

ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 183 అన్న క్యాంటీన్లు ఉన్నాయి. తొలి విడతలో 100 క్యాంటీన్లు ప్రారంభమవుతాయి. మిగిలిన వాటిని దశలవారీగా ప్రారంభం అవుతాయి. టీడీపీ హయాంలో 4.5 కోట్ల మంది ఆకలిని అన్న క్యాంటీన్లు తీర్చింది. ఇంత గొప్ప కార్యక్రమాన్ని కేవలం కక్ష్య పూరిత ఆలోచనలతో గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి పేదవాడి కడుపుకోతకు కారణమైయింది. జగన్ ప్రభుత్వంలో కక్ష్య పూరిత చర్యలు చేపట్టిందని చెప్పటానికి ఇదే నిదర్శనం.

నూజివీడు నియోజకవర్గంలో ఒక రోజు నా సొంత నిధులతో అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం పెడతాను. వివిధ కారణాలతో వేరే చోటుకు వచ్చే వారికి అన్న క్యాంటీన్లు ఉపయోగపడతాయి. అతి తక్కువ ధరకే రుచికర, నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా అన్న క్యాంటీన్ లను నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమానికి మీ వంతు సహాయ సహకారాలు అందించండి అని కోరారు.



## ప్రజాదర్బార్‌లో విన్నపం...

# సీఎం చేతులమీదుగా ప్రోత్సాహకం

### రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం, ల్యాప్ ట్యాప్‌ల అందజేత

**అమరావతి, మహానాడు:**

ప్రతిభకు పేదరికం అడ్డుకారాదన్నది రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధాంతం. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజాదర్బార్ ద్వారా తమవద్దకు వచ్చే ఎంతోమంది పేద విద్యార్థులకు మంత్రి లోకేష్ ఆపన్న హస్తం అందిస్తున్నారు. తాజాగా అగ్రదేశం అమెరికాలో యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ కు ఎంపికైన ఇద్దరు ప్రతిభావంతులైన బాలికలకు లోకేష్ ఆర్థిక చేయూతనిచ్చి అండగా నిలిచారు. ఆ బాలికలిద్దరికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా రూ.లక్ష



ఆర్థిక సాయంతోపాటు ల్యాప్ ట్యాప్ లను అందజేశారు.

ఈద్పుగల్లులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల ఐఐటి, మెడికల్ అకాడమీలో జంగారెడ్డిగూడెంకు చెందిన బందిల సూర్య తేజశ్రీ, రాజమండ్రికి చెందిన నత్తా ప్రదీప్తి ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సంస్కృతి, సాంప్రదాయాలపై అమెరికాలో ఏడాదిపాటు నిర్వహించే స్టడీ టూర్ కోసం యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ కోసం వేలాదిమంది పోటీపడగా, దేశవ్యాప్తంగా కేవలం 30మంది మాత్రమే ఎంపికయ్యారు. అందులో రాష్ట్రం తరపున తేజశ్రీ, ప్రదీప్తి ఎంపికయ్యారు.

తేజశ్రీ మిచిగాన్ స్టేట్ హొప్కిన్స్‌కు, ప్రదీప్తి కాలిఫోర్నియాలోని మెరిడియన్ లో యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ కు ఎంపికయ్యారు. పేద కుటుంబానికి చెందిన తమ కుమార్తెకు ఆర్థిక సాయం అందించాలని నిన్న ప్రజా దర్బార్ లో తేజశ్రీ తల్లి వినతి పత్రం సమర్పించింది. విషయం తెలుసుకున్న మంత్రి లోకేష్ వారిద్దరినీ బుధవారం సెక్రటేరియట్ కు పిలిపించి అభినందనలు తెలిపారు. ప్రోత్సాహకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా చెరో లక్షరూపాయల ఆర్థిక సాయం, ల్యాప్ ట్యాప్ లను అందించారు.

యూత్ ఎక్స్చేంజి కార్యక్రమం ద్వారా భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలని చంద్రబాబునాయుడు వారికి విజ్ఞప్తిచేశారు. ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులు ఎక్కడున్నా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా సూర్య తేజశ్రీ, ప్రదీప్తి మాట్లాడుతూ... ఐఎఎస్ చదివి దేశానికి సేవలందించాలన్నది తమ లక్ష్యమని అన్నారు. విజనరీ లీడర్లు చంద్రబాబు, లోకేష్ ల ను స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యసాధన కోసం తాము ముందుకు సాగుతామని చెప్పారు. తమ ఆర్థిక పరిస్థితి గమనించి చేయూతనిచ్చిన మంత్రి లోకేష్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి జమానాలో భ్రష్టుపట్టిన విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేసే దిశగా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోంది. సెప్టెంబర్ 5వతేదీన గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపికచేసేందుకు రాజకీయాలకు అతీతంగా విద్యాశాఖ ఉన్నతాధికారులు, విద్యారంగ నిపుణులతో ఎంపిక కమిటీని ఏర్పాటుచేస్తూ జిఓ నెం.343ని విడుదల చేశాం. ప్రముఖ విద్యావేత్త, శాసనమండలి మాజీ సభ్యుడు రాము సూర్యారావుని ఎంపిక కమిటీ సభ్యుడిగా నియమించాం. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో విద్యారంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న మా సంకల్పానికి ప్రజలంతా తమ వంతు సహకారాన్ని అంధించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని మంత్రి లోకేష్ అన్నారు.

# "గిల్గిత్ బాల్టిస్తాన్" మనదే రోయ్..

## ఖాళీ చేయమని పాకిస్తాన్‌కు మోదీ నోటీస్

"గిల్గిత్ బాల్టిస్తాన్"ను ఖాళీ చేయమని పాకిస్తాన్‌కు మోదీ నోటీస్ ఇచ్చే వరకు మనలో చాలా మందికి అది మన (భారత) భూభాగం అనే తెలియదు. శివాలయాలు, రామాలయాలే కాదు రోయ్.. భూమి కూడా ఇవ్వాల్సిందే.


బాల్టిస్తాన్ - మన దేశంలో ఉన్న ఈ ప్రాంతం పేరు ఎప్పుడైనా విన్నామా అసలు? ఇప్పుడు మన ప్రధాని మోదీ వల్ల ఈ ప్రాంతం మన స్వంతం కాబోతుంది. దీనికి ప్రతి భారతీయుడు మద్దతు తెలపాలి.

పాక్ ఆక్రమించిన లక్ష చదరపు కి.మీ. కాశ్మీర్ ఏమైంది?

(1.07 లక్షల చ.కి.మీ. = 2 కోట్ల 65 లక్షల ఎకరాలు)

POK విస్తీర్ణం 13 వేల చ.కి.మీ. మాత్రమే. మిగతాది ఏమైంది!? తెలుసుకుందాం.

జమ్మూ కాశ్మీర్ మొత్తం విస్తీర్ణం: 2.22 లక్షల చ.కి.మీ.



భారత్ చేతిలో మిగిలింది: కేవలం 1.01 లక్షల చ.కి.మీ.

పాక్ ఆక్రమించింది: 1.07 లక్షల చ.కి.మీ.

చైనా ఆక్రమించింది: 0.33 లక్షల చ.కి.మీ.

(అత్త సొమ్ము అల్లుడు దానం లాగా, పాక్ చైనాకు గిఫ్ట్ గా ఇచ్చిన 14 వేల చ.కి.మీ. కలిపి)

మీడియా గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. సగం చానళ్లకు "బాల్టిస్తాన్", "బెలూచిస్తాన్" వేరు వేరు అని కూడా తెలీదు. వార్త తెలిసిన వారికి కూడా దాని ప్రాముఖ్యత తెలియదు.

పాకిస్తాన్ 1948 లో జమ్మూ కాశ్మీర్ పై దాడికి దిగి జమ్మూ కాశ్మీర్ లో సగం ఆక్రమించింది. భారత పాలకుల లాగా బుద్ధి హీనులు కాదు కదా...పాకిస్తాన్ వెంటనే ఆ ఆక్రమించిన భూమిలో- 10%ని "ఆజాద్ కాశ్మీర్"గా ప్రకటించింది.

- మరో 10% భూమిని చైనా కు బహుమతిగా ఇచ్చింది
- 80% భూమిని "నార్తర్న్ ప్రావిన్స్' గా పేరు మార్చి పాకిస్తాన్ లో కలుపుకుంది. ఇదే "గిల్గిత్ & బాల్టిస్తాన్".

ఎప్పుడైనా భారత్ ఈ భూమి గురించి అడిగితే చైనాకు కూడా వాటా ఇచ్చింది కనుక అది త్రైపాక్షిక వివాదం అవుతుంది.

చైనా పేరు రాగానే భారత్ భయపడుతుంది.

అవసరం ఉన్నా లేక పోయినా "కాశ్మీర్" "కాశ్మీర్" అని లొల్లి చేస్తూ...

వివాదం కేవలం "కాశ్మీర్" పైనే ఉన్నట్టు..

"జమ్మూ భారత్ ది, అక్సాయ్ చిన్ చైనాది, గిల్గిత్ & బాల్టిస్తాన్ పాకిస్తాన్ ది"..

వీటి పై వివాదం లేనట్టు..

సీన్ సెట్ చేసి పెట్టింది.

భారత రాజకీయ నాయకత్వానికి వివరాలు తెలుసుకునే ఓపిక ఎక్కడిది? ప్రతి ఏడూ ఎలక్షన్ ల మీదే దృష్టి!

1962 చైనా యుద్ధం లో చైనా 0.33 లక్షల చ.కి.మీ భూమిని ఆక్రమించు కుంది. (పాక్ బహుమతి గా ఇచ్చిన 0.14 లక్షల చ.కి.మీ తో కలిపి)

"చైనా తో ఏం కయ్యం పెట్టుకుంటాం లే. మనకు అంత సీన్ లేదు" అన్నట్టు భారత ప్రభుత్వాలూ వదిలేశాయి.

ఈ ప్రాంతం ప్రాముఖ్యత ఏమిటంటే...


- 5 దేశాలను కలిపే "వూఖాన్ కారిడార్"..

(ఆసియా దేశాల మధ్య ఎప్పటికైనా రాబోయే రోడ్ / రైల్ / ఆయిల్ / గ్యాస్ కనిక్టివిటీ ఈ కారిడార్ లేకుండా సాధ్య పడదు).

ఇది ఎవరి చేతిలో ఉంటే వారిని కాదని ముందుకు పోవటం ఇతరుల వల్ల కాదు.

- "భారత్ - ఆఫ్ఘాన్ రోడ్డు మార్గం"..,
- చైనా నిర్మించ తలపెట్టిన CPEC ఈ ప్రాంతం లోకే వస్తాయి.

కట్ చేస్తే, వాజ్ పేయి ప్రభుత్వ హయాంలో భారత్ ఈ ప్రాంతం లో ఎలాంటి ప్రాజెక్ట్ లకూ లోన్లు ఇవ్వటానికి లేదని, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ కు నోటీస్ ఇచ్చింది. అప్పటి



లోన్ లు కొన్ని ఆపి ఆ ప్రాంతాన్ని తిరిగి వివాదాస్పదం చేయగలిగింది.

ఇప్పుడు ప్రస్తుత మోడీ ప్రభుత్వం పాకిస్తాన్ కు ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయమని నోటీస్ ఇవ్వటం వెనుకా వ్యూహాత్మక ప్రయోజనాలు చాలా ఉన్నాయి.

- కీలక నదులపై ఆధిపత్యం..
- CPECను పూర్తిగా ఆప లేక పోయినా, దానిపై ఏదో ఒక విధమైన జాప్యం, వివాదం మొదలు పెట్టటం..
- అదృష్టం బాగుంటే ఆ ప్రాంతాన్ని మళ్లీ మన ఆధీనం లోకి తీసుకోవటం..
- అక్కడి ఖనిజ సంపద పై ఆధిపత్యం..
- రానున్న రోడ్ / రైల్ / ఆయిల్ / గ్యాస్ కనెక్టివిటీ పై ఆధిపత్యం

అందులో కొన్ని మన భారత ప్రజలకు మన ఆస్తిపై కాస్తైనా అవగాహన కల్పించటం మన కర్తవ్యం.

మోడీ ఏం చేస్తున్నాడు అనేవాళ్ళ కోసం...

అభివృద్ధి, ఆద్యాత్మికం, సాంస్కృతిక సాంప్రదాయలతో పాటు ధర్మం కోసం, దేశం కోసం పని చేస్తున్నాడు.

ఉల్లిగడ్డలు, ఆలుగడ్డలు, ఉచితాల కోసం కాకుండా, దేశ సరిహద్దుల రక్షణ కోసం పాటుపడుతున్నాడు.

దేశం సురక్షితంగా ఉంటేనే నీ సంపాదన, నీ బంగ్లా, నీ కుటుంబం క్షేమంగా ఉంటుంది. లేకుంటే ఎవడో పరాయి వాడి పాలవుతుంది. అన్న వస్త్రాలు కు ఆశపడితే ఉన్న వస్త్రాలు పోయినట్టు.

**సేకరణ: చావా రాధాకృష్ణ**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 15, ఆగస్టు 2024




## ‘సరిపోదా శనివారం’తో ఈ మంత్ ఎండ్ అదిరిపోతుంది: నాని

నేచురల్ స్టార్ నాని, వివేక్ ఆత్రేయ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ ‘సరిపోదా శనివారం’. ఈ అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్-అడ్వెంచర్ ఇప్పటికే ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సుదర్శన్ 35 ఎమ్.ఎమ్. థియేటర్‌లో భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

టీజర్ సినిమాలోని రెండు ఇంపార్టెంట్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేయగా, ట్రైలర్ కాన్ఫ్లిక్ట్ ని ప్రజెంట్ చేసింది. సిఐ దయానంద్ చిన్న చిన్న కారణాలతో ఇతరులపై దాడి చేసే క్రూరమైన వ్యక్తి. సాధారణ మధ్యతరగతి కుర్రాడైన సూర్య తన చుట్టూ ఉన్నవారికి అన్యాయం జరిగితే సహించలేడు. ఈ ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే ఇంటెన్స్ వార్ ని ట్రైలర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. వివేక్ ఆత్రేయ 2.0 లోడ్ అయ్యింది. గ్రిప్పింగ్ ట్రైలర్ ఇంపాక్ట్ ఫుల్ స్టోరీ మెయిన్ పార్ట్ ని రివిల్ చేస్తోంది. మొదటి నుండి చివరి వరకు ఆడియన్స్ ని కట్టిపడేసింది. నెరేటివ్ అదిరిపోయింది, పెర్ఫార్మెన్స్,టెక్నికల్ వాల్యూస్ ఎక్స్ ట్రార్డినరీగా వున్నాయి. నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో ఆదరగొట్టారు. అతని స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతం అనిపించింది. ఎస్‌జె సూర్య డైనమిక్ పాత్రలో కనిపించారు. ప్రియాంక మోహన్ నాని క్యారెక్టర్ ప్రేమలో ఉన్న కానిస్టేబుల్‌గా ఆకట్టుకుంది. మురళి జి సినిమాటోగ్రఫీ అత్యద్భుతంగా ఉంది, జేక్స్ బిజోయ్ తన అద్భుతమైన స్కోర్‌తో నెరేటివ్‌ని ఎలివేట్ చేశారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటింగ్ షార్ప్‌గా ఉంది. డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి చాలా గ్రాండ్‌గా సినిమాని నిర్మించారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి.ఆగస్ట్ 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ సినిమాపై ఈ విజిల్-వర్తీ ట్రైలర్ భారీ అంచనాలను పెంచింది.

## ‘జీరో’ గ్లింప్స్ చాలా అద్భుతంగా వుంది : తనికెళ్ళ భరణి

వెర్సటైల్ యాక్టర్ శివాజీ రాజా తనయుడు విజయ్ రాజా హీరోగా లక్ష్మీనారాయణ.సి దర్శకత్వంలో ఓ స్పోర్ట్స్ డ్రామా రూపొందుతోంది. పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమాని సాయి విలా సినిమాస్ బ్యానర్ పై ఆర్.లక్ష్మణ్ రావు,



ఆర్.శ్రీను గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ‘జీరో’అనే ఇంట్రస్టింగ్ టైటిల్ ఖరారు చేసిన మేకర్స్ గ్లింప్స్ ని రిలీజ్ చేశారు. ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ళ భరణి ఈ గ్లింప్స్ ని లాంచ్ చేశారు. గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ లో యాక్టర్ తనికెళ్ళ భరణి మాట్లాడుతూ.. సినిమా పరిశ్రమలో శివాజీ రాజా ఆత్మబంధువు లాంటి వ్యక్తి. తనతో ఎన్నోఏళ్ల అనుబంధం వుంది. ‘జీరో’ గ్లింప్స్ చూశాను. చాలా బావుంది. సినిమా హీరోకి కావాల్సిన కసి విజయ్ రాజాలో కనిపించింది. మంచి కంటెంట్ వున్న సినిమా ఇది. డైరెక్టర్ చాలా ఎమోషనల్ గా తీశారు. నిర్మాతలు చాలా పాషన్ తో ఈ సినిమా నిర్మించారు. వారికి తప్పకుండా అందరి ఆశీస్సులు వుంటాయి. శివాజీ రాజాని ఎలా ఆదరించారో, నన్ను ఎలా గౌరవించారో.. విజయ్ రాజాని కూడా అలానే ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. తండ్రిలానే మంచి పేరు సంపాదించుకోవాలని ఆశిస్తున్నాను.

ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను’ అన్నారు. యాక్టర్ శివాజీ రాజా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. భరణి అన్నయతో నాకు ఎంతో అనుబంధం వుంది. ఆయనకి డాక్టరేట్ రావడం చాలా ఆనందంగా వుంది.

ఈ సందర్భంగా వారికి అభినందనలు. ‘జీరో’ గ్లింప్స్ నాకు చాలా నచ్చింది. ఈ సినిమా నిర్మాతలకు సినిమా అంటే చాలా పాషన్. డైరెక్టర్ గా అద్భుతంగా సినిమాని తీశారు.

సాయి కార్తిక్ చాలా మంచి పాటలు ఇచ్చారు. సినిమా చాలా బావొచ్చింది. ప్రేక్షకులందరూ మా అబ్బాయిని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. థాంక్ యూ’ అన్నారు.

## బండి సరోజ్ కుమార్ ‘పరాక్రమం’ ట్రైలర్

బి ఎస్ కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం “పరాక్రమం”. శృతి సమన్వి, నాగ లక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా సెన్సార్ నుంచి యు/ఎ సర్టిఫికేషన్ పొందింది. ఈ నెల 22న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు “పరాక్రమం” సినిమా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో సందీప్ కిషన్, నిర్మాత ఎస్ కేఎన్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సరోజ్ కుమార్ మాట్లాడుతూ - ‘పరాక్రమం’ ట్రైలర్ లాంఛ్ కు వచ్చిన నా మిత్రుడు ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్, హీరో సందీప్ కిషన్ కు థ్యాంక్స్ చెబుతున్నా. ప్రతి కామన్ మ్యాన్ కు కనెక్ట్ అయ్యే సినిమా. ఈ పోస్టర్ లో మీకు సత్తి బాబు, లోవరాజు అనే రెండు క్యారెక్టర్స్ కనిపిస్తున్నాయి. లోవరాజు తండ్రి సత్తిబాబు. ప్రతి ఒక్కరిలో సత్తి బాబు ఉంటాడు లోవరాజు ఉంటాడు. సత్తిబాబు నుంచి లోవరాజుకు జరిగే ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమా. కామన్ మ్యాన్ లా బతకడం కష్టం. మీ లైఫ్ లో హీరోలు ఉంటారు విలన్స్ ఉంటారు. ఎన్నో భావోద్వేగాలు ఉంటాయి. అవన్నీ




మిమ్మల్ని మీరు తెరపై చూసుకున్నట్లు పరాక్రమం సినిమా ఉంటుంది. నేను అభిమానించే చిరంజీవి పుట్టినరోజున ‘పరాక్రమం’ రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. చిరంజీవిని చిరంజీవి అనే పిలుస్తా. ఆయనకు భారతరత్న కూడా చిన్నదే అనేది నా అభిప్రాయం. చిరంజీవి అంటే శిఖరం. ఆయన హీరోగా నాలాంటి ఎంతోమందిని ఇన్స్ పైర్ చేశారు అన్నారు.



## దర్శకుల సంఘానికి సుకుమార్ విరాళం

సుప్రసిద్ధ తెలుగు సినిమా దర్శకులు బి.సుకుమార్ తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం సభ్యులకు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని మరింత పకడ్బందీగా కొనసాగించేందుకు 5 లక్షల రూపాయలు విరాళంగా అందించారని ఆ సంఘ అధ్యక్షులు బి.వీర శంకర్, కార్యదర్శి సి.హెచ్.సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘానికి ఎప్పుడు అవసరమైనా తాను అందుబాటులో ఉంటానని ఈ ఏడాది గ్రూప్ ఇన్సూరెన్స్ పథకానికి తానిప్పుడు ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందిస్తున్నానని ఆయన చెప్పడం తమకెంతో ఆనందాన్ని కలిగించింది అని ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## “తంగలాన్” మిమ్మల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది - చియాన్ విక్రమ్

వెర్సటైల్ నటనకు చిరునామా చియాన్ విక్రమ్. ఆయన నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ వంటి చిత్రాలెన్నో నటుడిగా, స్టార్ హీరోగా ఆయన ప్రత్యేకతను చూపించాయి. ఎప్పటికప్పుడు సరికొత్తగా ప్రేక్షకుల్ని అలరించే చియాన్ విక్రమ్ “తంగలాన్” తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించారు. నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. “తంగలాన్” సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. “తంగలాన్” సినిమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్రంలోని హైలైట్స్ ను తాజా ఇంటర్వ్యూలో తెలిపారు చియాన్ విక్రమ్.



- నేను నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ వంటి మూవీస్ లాగే తంగలాన్ ఒక డిఫరెంట్ మూవీ. ఇదొక ఎమోషనల్ మూవీ, రా కంటెంట్ తో ఉంటుంది. ఈ స్క్రిప్ట్ చేసిన తర్వాత రంజిత్ ఒక ట్రాన్స్ లోకి వెళ్లిపోయాడు. సినిమా గ్రామర్ పాటించని సినిమా ఇది. పాటలు, ఫైట్స్, ఇంటర్వెల్ బ్లాక్, క్లైమాక్స్ ఇలా పా.రంజిత్ డిజైన్ చేయలేదు. తంగలాన్ లో ఒక లైఫ్ ఉంటుంది. తంగలాన్ ఒక డిఫరెంట్ మూవీ. కొన్నిసార్లు ఒక సీన్ ఒకే షాట్ లో చేశాము. లైవ్ సౌండింగ్ లో చేసేవాళ్లం. ఈ సినిమా నాకొక బ్యూటిఫుల్ ఎక్స్‌పిరియన్స్. ఎందుకంటే ఇప్పటిదాకా నేను లైవ్ సౌండింగ్ లో సినిమా చేయలేదు. నా ప్రతి సినిమాలో కొంత గొంతు మార్చి మాట్లాడుతుంటా.

ఈ సినిమాలోనూ అలాగే డైలాగ్స్ చెప్పాను. రోజంతా రెస్ట్ లేకుండా పనిచేసేవాళ్లం. ఆ ప్రాంతం వాళ్లు ఎలాంటి లైఫ్ లీడ్ చేశారో..మేమూ అలాంటి పరిస్థితులను ఫేస్ చేస్తూ షూటింగ్ చేశాం. నేను ఇప్పటిదాకా ఇలాంటి మూవీ చేయలేదు. ఇంత కష్టపడి చేయలేదు. దానికి కారణం..మా డైరెక్టర్ పా.రంజిత్. ఆయన నా దగ్గరకు ఒక కమర్షియల్ కథ తీసుకురాలేదు. పా.రంజిత్ కెరీర్ లో కమర్షియల్ మూవీస్ తో పాటు ఆర్టిస్టిక్ మూవీస్ చేస్తూ బ్యాలెన్స్ గా కెరీర్ సాగిస్తున్నారు. తన సినిమాలతోనే దర్శకుడిగా ఆయన ఐడియాలజీ, స్పెషాలిటీ చూపించారు. పా.రంజిత్ చేసిన గొప్ప సినిమాల్లో తంగలాన్ ఒకటి అవుతుంది.

- ప్రేక్షకుల్ని తంగలాన్ తన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. జ్ఞానవేల్ నాకు ఇలాంటి మంచి సినిమా ఇచ్చినందుకు థ్యాంక్స్. ఇది మా కాంబినేషన్ లో ఫస్ట్ మూవీ ..ఇకపైనా మేము సినిమాలు చేస్తాం. గతంలో బాలీవుడ్ సినిమా గురించే దేశమంతా మాట్లాడుకునేది. ఇప్పుడు తెలుగు, తమిళ, కన్నడ వంటి సౌత్ మూవీస్ పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ పొందుతున్నాయి. కేజీఎఫ్, బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి సినిమాలు దీన్ని ప్రూవ్ చేశాయి. ఆర్ఆర్ఆర్ తో మనం కూడా ఆస్కార్ గెల్చుకోవచ్చు అని నిరూపించారు దర్శకుడు రాజమౌళి గారు. ఈ వేదిక నుంచి ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నా. తంగలాన్ లో రెండు క్యారెక్టర్స్ చేశాను.

## ‘డియర్ ఉమ’.. ఇండిపెండెన్స్ డే స్పెషల్ స్టిల్

తెలుగమ్మాయి హీరోయిన్‌గా, నిర్మాతగా ఒకే సారి ఒక సినిమాకు పని చేయడం అంటే మామూలు విషయం కాదు. అనంతపురం నుంచి వచ్చిన అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగమ్మాయి సుమయా రెడ్డి ప్రస్తుతం ఇండస్ట్రీలో తన సత్తాను నిరూపించుకునేందుకు రెడీగా ఉన్నారు. నిర్మాతగా, హీరోయిన్‌గా, కథా రచయితగా ‘డియర్ ఉమ’ చిత్రంతో సుమయా రెడ్డి టాలీవుడ్‌కు పరిచయం కానుంది. ఈ చిత్రానికి సాయి రాజేష్ మహదేవ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్, టీజర్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేసింది. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీని చూడబోతున్నామని అందరిరకీ అర్థమైంది. ఈ మూవీతో కథా రచయితగా సుమయా రెడ్డి తన అభిరుచిని చాటుకునేలా ఉన్నారు. తాజాగా సుమయా రెడ్డి ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఇలా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ సినిమా టీం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. త్వరలోనే చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నామని ప్రకటించారు. నిర్మాతగా సుమయా రెడ్డికి ఇది మొదటి చిత్రమే అయినా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో రిచ్‌గా నిర్మించారు. ఈ సినిమాలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి రథన్ సంగీతమందించారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144